

ఆంధ్రసచిత్రవార
పత్రిక



కష్టజీవులు

ఫొటో ఎస్. ప్రహ్లాదరావు (హైదరాబాదు)

నికో
క్రిమిసంహార సబ్బు
పార్క్-డేవిస్ ఉత్పత్తి

మీ చర్మాన్ని మొటిమలు, గాయాలు, చీముపట్టడంనుండి కాపాడి పరిశుభ్రంగా ఆరోగ్యంగా వుంచుతుంది. దీనితో నిత్యం తలరుద్దుకొంటే, దీని క్రిమిసంహారగుణం, చుండ్రు రాకుండా కాపాడుతుంది. నిరుపమానమైన నికో క్రిమిసంహార సబ్బు మీకు మూడు విధాల లాభం చేకూర్చుతుంది; అది పరిశుభ్రంచేయడం, క్రిములను నాశనంచేయడం, సంరక్షించడం. మీ చర్మానికి కావలసిన సంరక్షణ నిత్యంచేయండి.



NATIONAL PD 9148

—మొట్టమొదటి క్రిమిసంహార సబ్బు, నిత్య ఉపయోగానికి.

తెలుగు పత్రికలన్నింటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక సర్క్యులేషన్ అత్యధికమైనది!

ఉత్తరాలు

హామేషా తమాషా

16—3—62 వ తేదీ ఆంధ్రపత్రిక 'హామేషా తమాషా' శీర్షిక సంసారంలో 19 సంవత్సరాలకే కొడుకు, కోడలు, మనుమలతో ఉన్న 'నిత్య కళ్యాణం పచ్చతోరణం'గా వుందని వ్రాశారు. 'అంతా మనవాళ్ళే' అయితే మాత్రం "పిల్లి పుల్లయ్య'లాగ ఉంటుఉంటే అసందర్భాలు వ్రాస్తే "ప్రపంచం" ఎలా ఉండుకొంటుంది ?

యస్వీ గోపాలకృష్ణ, ఆర్ శశాంకమౌళి (కొవ్వూరు)

*　　　*　　　*

చదువు ప్రాప్తు

మన చదువు ప్రాప్తు రోజు రోజుకు రోజా పెంపెరిగినా పెరుగుతోంది! అయినా మరి అంత పరధ్యానమేమిటో. క్లాసులో కూర్చున్నప్పుడయినా ఆ "స్టంట్ హీరో" మార్కు కళ్ళజోడు తీసెయ్యాలని అతనికి తోచదులాగుంది ఎప్పుడూ అమ్మాయిల ధోరణే అయితే ఒక్కొక్క క్లాసూ, ఎన్నేళ్ళకు పాసవుతాడు? కాస్త కుదురు నేర్చుకోమని అతనికి మీరైనా చెప్పండి.

పి. వి. రావ్ (తెనాలి)

*　　　*　　　*

సత్యమూర్తిగారు వేస్తున్న కార్టూనులు, కథా చిత్రాలు అన్నింటిలోనూ చదువు ప్రాప్తు ముఖమేనా? త్వరలో వెంకట ముఖాలనుమార్చి చిత్రిస్తారను కుంటా.

బాబు (బొంబాయి)

*　　　*　　　*

కార్టూన్

శ్రీ ఎస్. వి. రంగారావుమగార్ని బాపుగారు వేసిన కార్టూన్ చాలా బావుంది విభిన్న పాత్రలను నిర్వహించటంలో ఆయన కాయనే సాటి 'ఆయన శైలి, శీవి అన్యులకు సులభంగా రావు' ఈ మాటలు అక్షరాల నిజం. అందుకే తెలుగు చిత్ర జగతిలో రంగారావు ఉజ్వలమైన తారగా ప్రకాశిస్తున్నారు.

పి. ఎస్. మూర్తి (మద్రాసు)

*　　　*　　　*

కార్టూనులు ఒక్కొక్కప్పుడు మరీ విచిత్రంగా ఉంటున్నాయి. "చతురంగారావు, క్రూరంగారావు, భయంకరంగారావు" ఏమిటిబాబు ఈ ప్రయోగాలు! ఇలాంటి వేటలు వినోదంకోసం 'తయారు' చేసినా వెగటు కలిగిస్తున్నాయి

కె జనార్దనరావు (కావలి)

*　　　*　　　*

చిత్ర సమీక్ష

ఈవారం పత్రికలో ముఖ్యంగా చెప్పుకోదగ్గది యాడేళ్ళ క్రిందటినుండి మాయమైన సినీ సమీక్ష యున్న "పెళ్ళి తాంబూలం" సమీక్ష—చిత్రం మాటె పున్నా—చాల బావుంది మునుపటి రచయిత శ్లో వచ్చినట్లున్నారు అవునా?

పి. రామశాస్త్రి (విశాఖపట్నం)

కాదు.

*　　　*　　　*

విమర్శలతీరు

ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురిస్తున్న "ఉత్తరాలు" శీర్షికలో కొన్ని ఉత్తరాళ్ళు కన్పిస్తున్నవి "ఫలానా రచన ఇంపు సొంపులు విరిసింది" అని ఒకరురాస్తే, అదే కథ కంపు కొట్టిందని వేరొకరు రాస్తున్నారు. 'శ్రీకృష్ణ' విమర్శ పదబోరణాలు బావుందని ఒకరు రాస్తే, మూరు పయాస్లైనలు బాగులేదని మరియొకరు రాస్తున్నారు 'లోకోభిన్నరుచిః' అని మీరంటూరేమో?!! కావచ్చును సదరు ఉత్తరాల శీర్షికలోని 'ఉత్తరాళ్ళ'ను తొలగించి, వెలగల శిలలను ప్రదర్శించండి 'కవితా కింకిణి'వంటి మనోజ్ఞ రచనలను ఆ స్థలంలో ఖర్చు చేయండి పోతే, కథా రచయితల పేర్లను పదే పదే చూసిన వాటినే చూస్తున్నాము, క్రొత్తవారికి కొత్తగా స్థానం యిచ్చినట్లు కన్పడదు అయితే ఉత్తరాల శీర్షికవలన అనేకమంది పాఠకులను ఉప్పొంగిస్తున్నామని మీరు తలంచవచ్చును ఆ 'ఉత్తరాళ్ళ'తో మమ్ము బాధించక, చక్కని సాహిత్యాన్ని అందించండి నాపేరు అచ్చుపడితే ముచ్చట పడాలని నే నీ లేఖను లిఖించుటకు కారణంకాదు

"తూణీరం" (పొచిపెంట)

కాదా ?

*　　　*　　　*

ఆంధ్ర వారపత్రిక రెగ్యులర్‌గా చదివే అదృష్టం కలిగిన రోజునుండి మమ్మల్ని రెగ్యులర్‌గా బాధిస్తున్న విషయాన్ని మీతో చెప్పుకొని, ఆ బాధ నివారణోపాయాన్ని అర్థిస్తూ, ఈ లేఖ వ్రాస్తున్నా పత్రికలో వనితలకై ప్రత్యేకించబడిన రెండు నిండు పేజీలు విలువునా, నిర్దయగా నిర్జీవంగా (ఖాళీ) చేయబడుతున్నాయనేబాధ చాలమందికి కలుగుతోంది. "పారిస్ వెళ్ళివచ్చిన పెద్ద మనిషి గర్వం" "పొరుగింటావిడపోరు" "దొడ్డమ్మగారు అద్దెకున్న వాళ్ళని కైట్లు అర్పమనటం" "చదువుకున్న అమ్మాయిలకి అమ్మలక్కల పెడద" ఇత్యాది మాటలే ఈ పెల పోటులై, ఈ రెండు నిండు పేజీలను (మైనస్ ఎప్పుడూ యింతే) చిత్రవధ చేస్తున్నట్లు ఫీలవుతున్నాము పక్కింటి పిన్నిగారు పది చెంచాలు పంచదార అప్పు తీసికొని, మర్చిపోతే, అది వనితలకి ఒక పెద్ద సమస్య! దానిమీద వ్యాసం! ఆ వ్యాసానికి కుచేల సంతానంలా పందలాది ఉత్తరాలు! వీరు వ్రాసే వ్యాసాలలో స్వసానుభూతి (సెల్ఫపిటీ) ఎక్కువగా కనబడుతుంది అదేమంత ఆరోగ్యదాయకం కాదు. విశాల దృక్పథంకల భావిపౌరులను తయారు చేసే మన స్త్రీలు యిలా పంచదార, పేకలాటలమీద పక్కవాటా, తిక్క మనుషులమీద వ్యాసాలు, ఉత్తరాలు వ్రాసి తమ విలువైన కాలాన్ని, అంతకన్నా విలువైన పత్రిక 'కాలం'లను వేస్టు చేస్తున్నారంటే విచారించవలసిన విషయమే! ఇంతకీ, మన స్త్రీలు కూడ 'నిర్మాణాత్మక' మైన విషయాలమీద వ్యాసాల్ను ఉత్తరాలు వ్రాసి, సహృదయులైన సంపాదకులు వారికై ప్రత్యేకించిన పేజీలను సద్వినియోగం చేసుకోగలరని ఆశించవచ్చునా?

'బ్రహ్మచారి' (బందరు)

ఏడు కొండలు

నవల చాలా రసవత్తరంగా ఉన్నది అప్రస్తుతమైన విషయాలుచెప్పి, పాఠకులను విసిగించకుండా రచయిత సాఫీగా కథ నడిపారు పాత్రపోషణ ఉత్తమంగా ఉన్నది కొన్ని సందర్భాలలో దైవభక్తి మోతాదు మించిందేమోననిపించినా, శాస్త్ర వికలతకు విరుద్ధమైన సంఘటనలు ప్రవేశపెట్టనందువల్ల శ్రీ రంగధామ్ అభినందనీయులు

జి. శ్రీహరి (రాజమండ్రి)

*　　　*　　　*

రంగధామ్‌గారి ఏడుకొండలు చాలా ఉత్కంఠ కలిగిస్తూ, సాగుతోంది కాని, గత సంచికలో వెలువడిన కథాగమనం చూస్తే శ్యామబాబే ప్రతాప్ గారా అనే సందేహం కలుగుతోంది మొత్తమ్మీద ఏడుకొండలు అనేది ఏదో వ్యక్తుల బలహీనతల్నే నిరూపిస్తున్నారనుకుంటా ఇంత మంచి నవల రచిస్తున్నందుకు రచయితకు నా అభినందనలు.

'రవి' (రాజమండ్రి)

కథలు

"చక్రాలు" చాలా బాగున్నది దీని రచయిత జి సూర్యప్రకాశరావుగారు కాలచక్రానికి బలిఅయిపోవుట చాలా బాధాకరమైన విషయం

జి సూర్యప్రసాద్ (బరంపురం)

*　　　*　　　*

వి. సాయిగారు వ్రాసిన 'భగ్నప్రేమికుడు' అనే కథ వాస్తవ జగత్తునకు బహుదూరములో ఉందంటే ఆశ్చర్యములేదు! రచయిత కేవలం వూహా ప్రపంచములో విహరిస్తూ, వ్రాసిన కథ అనుకుంటాను. మొదట ఈ కథను చూడగానే చాలా బాగుంటుందని ప్రేమించేశాను చదివిన తరువాత నేను భగ్నప్రేమికుడనై పోయానంటే నమ్మండి!

నండూరి సాయిబాబు (గుంటూరు)

*　　　*　　　*

సుగుణ హృదయఅన్న కథ మా హృదయాల్ని కదిలించివేసింది తల్లి, తండ్రిలేని లోటు, తల్లి, తండ్రిలేని వారికే తెలుస్తుందన్న సత్యాన్ని నిరూపించి వ్రాసిన, సూజిపీటి బాగయ్యగారికి మా అభినందనలు తెలియచేయకోరుచున్నాము

కుమారి శకుంతల అండ్ మోహన్‌లాల్ (బలిజపేట)

*　　　*　　　*

'ధనిష్ఠ'గారు వ్రాసిన 'అంతరం' అనేకథ చాలా బాగుంది పూర్వకాలపువాళ్ళయిన కమలా శంకరుల దాంపత్యం, కమలమ్మ యింటి చాకిరీ, పని హడావుడిలో భార్య సుఖమును, శంకరంగారు మరచుట, ముసలి దంపతుల కొడుకు కోడలైన ప్రియంవదా కృష్ణుల అన్యోన్యదాంపత్య సుఖము, తలి దండ్రుల యెడ, అత్త మామలయెడ గల ప్రేమాభిమానములు, బాధ్యత బాగుగ పాఠక లోకానికి వ్యక్తపరచి సంఘ లోపములు వెల్లడించి రోజులు మారాయన్న విషయమును జ్ఞప్తికి దెచ్చిన 'ధనిష్ఠ' గారు మిక్కిలి ప్రశంసనీయులు

ఎ. ఎస్. పప్పు (రాజమండ్రి) ★

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

విషయానుక్రమణిక

శుక్రవారం : *30-3-62*

ప్లవనం॥ ఫాల్గున మా॥ ఐ॥ నవమి

సంపుటము : 54 సంచిక : 30

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

విడిప్రతి : 25 న. పై

సంవత్సర చందా : 13-0-0 రు.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

★




ముఖచిత్రం :
"ఇద్దరు మిత్రులు"లో శారద.

లోకంపోకడ




"పెద్ద మెంబర్" మీరు తొలి ఉపన్యాసం ఇచ్చేముందు ఎందుకైనా మంచిది రెండు పెగ్గులు బ్రాండీ వేసుకువెళ్ళండి. మీ ప్రసంగం ధాటిగా నడుస్తుంది."


ఎన్నికల పోటీలలో గెలుపొందిన వారు; రన్నర్ అప్








సి.బి.గుప్త తోటిమంత్రులకు అధికారం పంచిన తీరు



ఆంధ్రలో కమ్యూనిస్టులతో ఇండిపెండెంట్ సభ్యుల పొత్తు



శ్రీమతి కెన్నెడీకి రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ స్వాగత సత్కారాలు.

పత్రికా విలేఖరులపై అమెరికన్ల చిన్న చూపు: ఢిల్లీరాష్ట్రానికి త్వరలో పట్టనున్న మహర్దశ

శ్రీకృష్ణ

ఢిల్లీలో శ్రీమతి 'జాకీ' కెన్నెడీ స్వాగతవారోత్సవాలు జరిగాయి స్థయిర్యం, పరిసరాలను ముంచెత్తే అందం ఆమె సొత్తు. సివమైన ఆమె సౌందర్యం స్త్రీల అభిమానాన్ని చూరగొంటుంది గాని, వారిలో అసూయను రేకెత్తించదు ఆమె తండ్రి శ్రీ శ్రీ జాన్ వి. బొవియర్ వాల్‌స్ట్రీట్ బ్రోకరు వారి కుటుంబానికి మెన్‌హాటన్ తూర్పుప్రాంతంలో శీతాకాలపు భవనం, లాంగ్ ఐలెండ్ దక్షిణతీరంలో వేసవి భవనం ఉండేవి జాకీ, ఆమె చెల్లెలు లీ (ఇప్పుడు రాడ్జివిల్ రాణి) ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లేవారు జాకీ రెండుఏళ్ళు వాసర్‌లోఉండి సోర్‌బోర్న్ విశ్వవిద్యాలయంలో చదువుకున్నది అక్కడ ఉన్నప్పుడే ఫ్రెంచిభాషలో తన పరిజ్ఞానాన్ని ఆమె అభివృద్ధిపరచుకున్నది. స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత ఆమె జార్జి వాషింగ్టన్ విశ్వవిద్యాలయంలో చేరింది

కేవలం కళాశాలకు వెళ్ళిరావటంలో సంతృప్తి పడక, ఏదైనా వృత్తిని నేర్చుకోవాలన్న కోరికతోనే ఆమె వాసర్‌కు తిరిగి వెళ్లక, జార్జి వాషింగ్టన్‌లో విదేశీవ్యవహారాలశాఖలో ఉద్యోగానికి పనికి వచ్చే చదువు చదివింది ఆ సమయంలోనే పత్రికా రచనలోకూడా శిక్షణ పొందింది

పట్టభద్రురాలైన తరువాత ఆమెకు వాషింగ్టన్ టైమ్స్—హెరాల్డ్ పత్రికలో ఫొటోగ్రాఫర్ విలేఖరి ఉద్యోగం దొరికింది

1951 జూన్‌మాసంలో జాక్ కెన్నెడీ కలుసుకున్న యువతి ఈమే!

శ్రీమతి కెన్నెడీ ఇక్కడకు వచ్చినప్పుడు బూడిద రంగు దుస్తులు, పెద్ద టోపి ధరించి ఉన్నారు.

అమెరికన్లు, అపాదమస్తకం ప్రచారంలో మునిగి తేలినా ప్రజలతో ఎలాంటి సంబంధాలు పెట్టుకోవాలో వారికి బొత్తిగా తెలియదు దీనికో ఉదాహరణ చెబుతావినండి

దర్పాన్ని నిల్పుకోవటంలో బ్రిటిష్‌వారిని మించేవారు ఉండరు బ్రిటిష్ రాజవంశం, ప్రపంచంలో ఇప్పుడు మిగిలిఉన్న రాజవంశాలన్నిటిలోనూ ప్రాచీనమైనది. బ్రిటిష్ 150 సంవత్సరాలు భారతదేశాన్ని పరిపాలించింది అయినప్పటికీ, ఎలిజబెత్‌రాణి ఇక్కడకు వచ్చిరావడంలో చేసిన పనులలో పత్రికా విలేఖరులను, ముఖ్యంగా భారతీయ పత్రికావిలేఖరులను కలుసుకోవటం ఒకటి శ్రీమతి కెన్నెడీ పర్యటన అధికారపూర్వకమైనది కాని మాట వాస్తవమే కావచ్చు కాని ప్రభుత్వ లాంఛనాలతో ఊరేగింపు, పౌరసన్మానం మినహా, విదేశీ అధికారులకు జరిగే మర్యాదలన్నీ ఎటూ జరుగుతూనే ఉన్నాయి. ఒకప్పుడు ఆమెకూడా పత్రికా విలేఖరేకనుక, ఢిల్లీలోఉన్న భారతీయ, విదేశీ పత్రికల విలేఖరులను కలుసుకునే సదుపాయం కల్పించి ఉన్నట్లయితే, ఆమె సంతోషించేది

ఆమెకు సిగ్గు ఎక్కువ అనీ, అధికంగా మాట్లాడే అలవాటు లేదనీ వాదిస్తే వాదించవచ్చు కాని మూడేళ్లక్రితం అమెరికన్‌లు తమ అధ్యక్షుణ్ణి కూడా పత్రికావిలేఖరులతో మాట్లాడనివ్వ లేదు!

* * *

ఢిల్లీ రాష్ట్రంలో కొత్తగా కలపదలచిన ప్రాంతాన్ని వివరిస్తూ, దేశీయాంగశాఖమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ఇటీవల ఒక ప్రకటన చేశారు ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌వరకూ, పంజాబ్‌లోని గుడ్‌గావ్, ఫరీదాబాద్‌లవరకూ ఉన్న ప్రాంతాన్ని ఈ రాష్ట్రంలో విలీనంచేస్తారట. శ్రీ లాల్‌బహదూర్‌జీకి అందిన సమాచారం తప్పు, లేక ఢిల్లీని మరొక "ఏ"తరగతి రాష్ట్రంగా మార్చాలని కుంటున్నారో బోధపడటంలేదు కాంగ్రెస్‌వాదులకు ఆస్కార్‌వైల్డ్ సిద్ధాంతంలో నమ్మకం ఉన్నట్లు కనిపిస్తోంది "పెద్దమనిషికి తెలిసిందేదో చాలు" అని అతని వాదం దీని అర్థం పెద్దమనిషైనవాడు తనకు తెలిసినదానికిమించి మరేమీ తెలుసుకోవలసిన అవసరంలేదని కాంగ్రెసువాదులు అసలు తమకు తెలియనిదేమీ లేదంటున్నారు ఉదజని బాంబునుంచి, గోమయుంపరకుగల సమస్త విషయాలనుగురించీ వారికి తెలుసు!

బ్రిటిష్‌వారు 1911 లో భారత రాజధానిని కలకత్తానుంచి ఢిల్లీకి ఎందుకు మార్చారు? ఇది మొదటి ప్రశ్న ఒకే చోటనుంచి రెండు ప్రభుత్వాలు పనిచేయరాదన్న ప్రాతిపదికసూత్రాన్ని దృష్టిలో ఉంచుకునే వారాపని చేశారు రాష్ట్రం పునర్వ్యవస్థీకరణసంఘంకూడా ఈ వాదాన్ని అంగీకరించి, పార్ట్ "సి" రాష్ట్రాలను రద్దుచేయాలనీ, ముఖ్యంగా ఢిల్లీకి కాబినెట్‌ప్రభుత్వం తగదనీ, సిఫార్సు చేసింది సువిశాలమైన ప్రాంతాలను, లక్షలాది ప్రజలను బదిలీచేసిన తరువాతనైనా ఢిల్లీరాష్ట్రంలో మళ్లీ నామమాత్రావశిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పడకుండా శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిరోధించగలరా?

కేంద్ర సచివాలయ సిబ్బందిని ఎన్నుకొనడంలో రాష్ట్రప్రభుత్వాల పెత్తనం కొంత ఉండాలి ఏ ఒక్క వర్గంవారూ కేంద్రప్రభుత్వ యంత్రాంగాన్ని వశపరుచుకోకుండా తగు చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత కూడా వీరికి (రాష్ట్ర ప్రభుత్వాలకు) ఉన్నది.

62—వ పేజీ చూడండి

అంతా అలాగే ఉంది ఏమంత మారగలదు గనుక ఎత్తయినరోడ్డు. దానిమొదట ఒక ద్వారం. దానికో గేటు దాన్నెత్తిన బోర్డు, "ప్రవేశం" అని అక్షరాలు అటుకొసని జర్రున జారే బాట, దాని కొసని మరో గేటు ఇంకో బోర్డు దాన్నెత్తిన నిష్క్రమణం అని అక్షరాలు. అవి విశ్వ విద్యాలయం లోకి వెళ్ళేందికీ, వచ్చేందికీ మార్గాలు.

ఈ రెండు అవధులను అధిగమించితే గల మార్పు యేమిటి?

గ్రామఫోను రికార్డు యెన్నిమార్లు వేస్తే మాత్రం కొత్తపాట పాడుతుంది? ...విశ్వవిద్యాలయం ప్రాంగణంలో అడుగుపెడుతూవున్న మంజుల మెదడుమీద

మామూలు ప్రకారం బంగాళాఖాతంలో ఉదయించి బారెడు పొద్దెక్కిన లేత సూర్యుని కిరణాలు వెచ్చగా హాయిగా తాకుతున్నాయి.

ఆపిల్ల కదేమో గర్వంగావుంది. ఎదనంతా అదోకరకం పులకింతా. అదో అనుభూతి.

రెండో ప్రక్కని ఎవరో ఏదో తీసుకున్నట్లు వెలితి కూడావుంది. ఇప్పుడు యూనివర్సిటీకి తనకీ అదివరకటి ఆత్మీయత లేదు. వెనుకటి సమ్బంధం విశ్వవిద్యాలయంతో ఆపిల్ల కిప్పుడు లేదు

అందుకనా? ఏమోగాని ఆపిల్ల అడుగులు బరువుగా పడుతున్నాయి

ఒకప్పుడు ఆనర్సు చదువుకుని వెళ్ళిన మంజుల యిప్పు డావరణలో ప్రవేశిస్తున్నది శైలేంద్ర కోసరం

శైలేంద్ర తలంపు రాగానే ఆపిల్ల ఎదనేదో తొట్రుపాటు కలిగింది "ఉహూఁ కాదు! ఆయన ఒక్కడేనా అక్కడ వుంట? నా స్నేహితులు మా పార్వతి; మా భారతి .గిరిజ జలజ . ఎందరో వున్నారు ఇప్పుడు గిరిజ రెండు జెళ్ళు మానేసి వుంటుంది మాష్టారమ్మ అయిందికదూ .... బహుశా మాలతి లాపుతీసిందో లేదో...." ఈ తలంపులతో పాటే తను అనుకున్న మిత్రబృందం అంటే తనతో చదువుకున్న తతిమ్మా ఆడజనం అంతా అక్కడే విశ్వవిద్యాలయంలో వుండిపోయారేనన్నది కూడా ఆపిల్ల మనసులో కదిలింది

"బహుశా . బిక్కుబిక్కున యీ ప్రాంగణంలో అడుగుపెడుతూవున్న రోజునే కొందర్ని యూనివర్సిటీ తన వాలుగుగోడల మధ్యను బంధించుకొనే నిర్ణయం చేసుకుంటుందేమో" ననుకున్నది మంజుల

పార్వతికి ఇంటర్ మీడియట్‌లో యూనివర్సిటీ ఫస్టు వచ్చింది అందుకనే బోటనీ ఆనర్సులో ప్రథమ తాంబూలం లభించింది కూడా. కాని అదే కాలేజీనుంచి వచ్చిన, గిరిజా, సులోచనా యిద్దరూ యీ పార్వతి అంటేనే మూతి విరిచేవారు

"దీని మొహం ." అంటూ సులోచన పార్వతిని ఈసడించటం మంజులకు ఇప్పటికీ జ్ఞాపకం వుంది "యిదంతా భట్టీయం దానకు మా కమల వుండేది అదీ తెలివితేటలు కల పిల్ల అంటే.. జీనియస్సు. కాని కర్మ దానికి అదృష్టం లేదు... వుంటే యీ పార్వతిలాంటివాళ్ళ...." అలా సాగిపోయేది గిరిజ ధోరణి

తమాషా ఏమిటే అంటే సదరు కమలకు క్లాసు రాలేదుట. కాంచన చూడనేలేదు ఆపిల్లను. ఎక్కడో సీటురాక. .పెళ్లిచేసేసుకుని అత్తారింటికి వెళిపోయిందట

అదృష్టవంతురాలు అనుకుంది ఏమిటో అదృష్టం ? ఆవిషయం తర్కించుకోడం మానేసింది మళ్లీ పచ్చని ఆవరణ, ఎత్తయిన భవనాలు మనోహరమైన ప్రకృతిని చూస్తే మంజుల కేమోగా వుంది....నిజానికి తను మాత్రం ఎన్నికలలు గనలేదు నువ్వు రికార్డులు బద్దలు కొడతావ్....." అని ఎంద రనలేదు. కాని ఆఖరికి ఒక్క మార్కుతో బయటపడి ఫస్టుక్లాసు అనిపించుకుంది కదా?

అప్పటి కప్పుడే మంజుల ఫాకల్టీ క్లబ్ దాటేసింది. అమ్మాయిల విశ్రాంతిభవనం; షష్ఠ్యబ్దపూర్తి భవనం వచ్చింది. లోపలికి వెళ్ళనా అనిపించింది. తన చేతిలో పుస్తకాలు లేవు. మూడు సంవత్సరాలు నిత్యమూ పుస్తకాలు ఎదనదుముకుని అందులోకి వెళ్లేది. నవ్వొచ్చింది.

గిరిజ ఆరోజుల్లో పుస్తకాలు ఐదోక్లాసు కుర్రాడిలా చంకనో; చేతో ప్రక్కని పెట్టుకు కావో తెచ్చుకునేది తతిమ్మా అందరూ గుండెల నదుము పసిపాపాయి నెత్తుకున్నట్లు వచ్చేవారు. "ఏమే" అని గిరిజ నడిగితే

"నా కెందుకోయ్? అప్రాక్టీసు.... నాకు పిల్ల అంటే పడదు " అనేది అందుకే యివాళ మంజులకి నవ్వొచ్చింది

మరో అందుకుకూడా మంజుల నవ్వుకుంది. నిన్నటి తను ? యివాళ అప్పుడే లెక్చరర్....వుద్యోగం చేస్తున్నది!! ..

మంజులకూడా యూనివర్సిటీలో వుండే రిసెర్చి చెయ్యాలనుకుంది కాని ..అదృష్టం....?

"ఛీ! యిదేంటమ్మా! పరీక్షల్లో యింత ఎత్తైన విజయం దక్కించుకుంటే అదృష్టం అనడం " తన అంతరాత్మను తనే వారించుకోబోయింది ఇదేం విపరీతం? తెలివి అనాలి? జ్ఞానం అనాలి. ఫస్టైనకి అదృష్టం ఎందుకూ?

"లోకం ఒకరకంగా తెలివైనవాళ్ళా అంటే విశ్వవిద్యాలయం మరోరకంగా మరో కొలతబద్దతో కొలవడ మేమిటి?

శైలేంద్ర సంగతి కనులముందు తిరిగింది మంజులకి ఓహో! చాలా చురుకైనవాడని చెప్పుకునేవారు మాంచి తెలివైనవాడని అంతా అనేవారు కాని ఆనర్సులో బతికి బయటపడడానికి చచ్చినంత పనయ్యిందిట అమాట శైలేంద్ర ఒప్పుకుని . విచారిస్తాడు కూడాను. సెకండుక్లాసు బ్రహ్మాండమైనం దతనికి!

మరైతే ఈ పరీక్ష లెందుకో ? ఎందుకేమిటి? ప్యాసవడానికి.....ప్యాసవ్వాలి. అనక అది చాలదు...రికమండేషను ండాలి అదీ అయితే యిక అదృష్టం. ..యిదేదో విపరీతమే . .. కథ అన్ని వేపులా తిరిగి అదృష్టం దగ్గర ఆగుతున్నదే? దారి తప్పిపోయిన పాపాయికి యిల్లు దొరకదు... తనకీ తన అనుమానాలకీ జవాబులు సులువుగా దొరకవ్... అనుకుంది మంజుల

ఏది ఏమైనా రైలుపట్టాల్లాగ చదువూ తెలివీ సమాంతరంగానేనా పోయి వాటిమీద సాఫీగా సాగే రైలుబళ్లలాగేనా బ్రతుకులు తెల్లారుతున్నాయా అంటే తెల్లారితే చాలు అందుకు భిన్నంగా కావల్సినన్ని ఉదాహరణలు .. మంజుల ఆలోచనా తరంగాలకు వారధి కడుతూ ఫిజిక్సు లాబొరేటరీ అడ్డం వొచ్చేసింది

"సరే! పై కెడతాను శైలేంద్ర దగ్గరికేగా వస్తున్నది" తనకు సిగ్గు వచ్చినందుకు కొంచెం ఆశ్చర్యపడింది మంజుల.

మెట్లెక్కుతున్నది ఒక్కటొక్కటే ఏదో సంకోచంతో ... ఉదయం తాను వస్తున్నప్పుడు మహారాణీపేటలో కలెక్టరాఫీసు బురుజుమీద నిశ్చలంగా ఉన్న త్రివర్ణపతాకం గుర్తుకొచ్చింది.

తన చిన్నప్పుడు ... ఒకప్పుడు ... మెడిసిన్ చదువుకున్న రోజుల్లో తనకు కబుర్లు చెప్పి ఆడించేది. ఆమె అదే కలెక్టరాఫీసు బురుజు మీద యూనియన్ జాక్ రెపరెపలాడగా చూసిందిట. ఆమె విదేశాలు వెళ్ళొచ్చిందికూడాను.

ఐతే ఆ స్థానే ఈ నాడు జాతీయపతాకం ఎగురుతున్నది. పయూర్ఫైకలు వచ్చేయి. దాటి మీద సింహం బొమ్మలు ఒకటే కాదు, మూడు ఉన్నాయి రాజు లేడు. మంత్రులు ఉన్నారు .... విధానాలు ... విధాలు కొత్తవి వస్తూనే ఉన్నాయి. మరి యీ విద్యావిధానం ఎందుకు మారదు. దీనికేనా మార్పు అక్కర్లేనిది ?

స్వాతంత్ర్యం .... జాతీయతా యీ రెండూ అంటరానిదా యీ సరస్వతీ పీఠం ?

బలవంతంగా ఆలోచనలను ఆపుకుంది ఎందుకొచ్చిన గొడవ పోనిద్దూ అనుకుంది—శైలేంద్ర (సెక్షికల్స్) హాలులో ఉంటాడు దానే వచ్చింది ప్రయోగశాల .... ఆ పిల్లకు మనసు ఉద్వేలమైంది.

ఏమిటో కొత్తగా ఉన్నట్లు ఉంది.

లోపల శైలేంద్ర కుర్చీలో కూచున్నాడు. ఎనక నుంచి కూడా తను శైలేంద్రను గుర్తుపట్టగలదు. అచ్చం డిమాన్‌స్ట్రేటర్ లాగే ఉన్నాడు. కుర్చీలో కూర్చొని ఆ లెండెన్సు పుస్తకం ముందేసుకుని ....

డిమాన్‌స్ట్రేటరేగా మరి !

అతని చుట్టూ విద్యార్థులు; నలుగురైదుగురు విద్యార్థినులు మూగి ఉన్నారు.

ఒకప్పుడు .... ఒకప్పు డేమిటే ? ఇంకా నిరుడేకదూ .... అంటే ఏడాది తిరగలేదు. శైలేంద్రకూడా అదే బల్లదగ్గర దొంగ భయం .... వినయం నటిస్తూ నిలుచున్నాడు తనూ అంతే. ఆశ్చర్యంపోయింది మంజుల. అంతా సాగాలు చెప్పేవాడికీ వినేవాళ్లకీ తేడా?

అక్కడే నిలబడిపోయింది. క్షణంసేపే అయినా ఆ పిల్లకి వెనుకటి సంఘటన ఒకటి మనోఫలకం మీద మెరిసింది.

ఒకసారి శైలేంద్ర రికార్డు పుస్తకం మనిషి వాళ్ల డిమాన్‌స్ట్రేటర్ తప్పు పట్టుకుని, గొడవ దిని అడిగాడు. శైలేంద్ర కాలరు సులువుకుంటూ, నసగడం .... తను చూసింది. చూసి ఊరుకుందా ? కొంగుచాటున నవ్వుకుంది. ఏదో సామెత చెప్పినట్లు .... తను నవ్వినందుకు అంగీ శైలేంద్ర మూడ్రోజులు మాటలు మానేశాడు కూడాను.

బహుశా ఇప్పుడు కూడా మరో శైలేంద్ర అలాగే నీళ్లు నములుతూ నిలబడిపోతే మరో మంజుల నవ్వేసి ఉంటుంది ?

విద్యార్థినులకేసి వెళ్లి గప్‌చిప్‌గా నుంచుంది మంజుల. వాళ్లల్లో ఒక్కర్తిగానే కలిసిపోయింది కూడా. "కాదు" తను 'విద్యార్థిని' అన్న మాట తనకు తప్ప వాళ్ళెవరికీ తెలియదేమోకూడా. ఆపిల్ల కెందుకనో ఉచ్ఛ్వాస నిశ్వాసాల వడి ఎక్కువై, యిదివరకైతే ఎద నదుముకుందికి పుస్తకం ఉండేది. ఇప్పు డది లేదు '

—వచ్చే సంచిక చూడండి

కథ కాని కథ

అష్టగ్రహకూటమి
(మొదటి బహుమతి)

మా కాలేజీలో రెండునెలల క్రితం జరిగిన సంగతి. ఆరోజున మా ఆడిటోరియంలో అష్టావధానము జోరుగా సాగుతోంది. అష్టావధానముచేయు పండితునిచుట్టూ ఎనమండుగురు వ్యక్తులు కూర్చుని ఆయనమీద ప్రశ్నలవర్షం కురిపిస్తున్నారు. ఇంతలో ఒకవిద్యార్థి రాబోయే అష్టగ్రహ కూటమివల్ల కలుగు ఫలితములను అడుగుతూ ఒక చీటీ పంపాడు. అప్పుడాయన 'ఆ అష్టగ్రహ కూటమి యొక్క ఫలితములు ఎట్లాఉన్నా ఈ అష్టగ్రహకూటమి (తనచుట్టూ ఉన్న ఎనమండుగురిని చూపుతూ) చాల బాధాకరంగా ఉన్నది' అన్నారు. వెంటనే హాలంతా నవ్వులతో మ్రోగిపోయింది.

కె. వి. సుబ్బారావు (భీమవరం)

* * *

'మైకం' రావటంలేదు
(రెండవ బహుమతి)

అవి మా ఊరికి క్రొత్తగా "మైక్ సెట్" తెచ్చిన రోజులు. అంతకు ముందు అటువంటిది చూడటంగాని, పాటలు దానిద్వారా వినటంగానీ జరగలేదు గనుక, జనం ఆశ్చర్యచకితులై చూస్తున్నారు. ఎవరి యింటిముందు 'మైక్' మ్రోగుతుంటే ఆ ఇంటివారికి అదొక ఘనతగా భావించేవారు. సుభాసుభ కార్యములన్నిటికీ 'మైక్' పెట్టుట ఒక ఆచారమైనది. ఇటువంటి పరిస్థితులలో ఒకపల్లి యువని పెండ్లి నిర్ణయించబడినది. వెంటనే ఆ పెండ్లికుమారుడు 'మైక్' కొరకు బజారువచ్చాడు. కాని దురదృష్ట వశాత్తు అంతకుముందే దానిని మరియొకరు మాట్లాడుకొని తీసుకొని పోవుటకు సిద్ధముగాఉండిరి. ఈ పెండ్లికుమారుడు వారిని బ్రతిమాలాడు. కాని అదికూడ మరియొకరి పెండ్లికి నిశ్చయించుకొనుటచే వీలు కలుగలేదు.

పాపమా 'వరుని' పరిస్థితి వర్ణనాతీతం. ఉసూరంటూ, దిగాలు పడి, ఇంటికి చేరాడు. ఇంటివద్ద పెండ్లికి కావలసిన ఏర్పాట్లు పెద్దలు చేస్తూన్నారు. ఈ వరుడు ఒకటే మాటన్నాడు. "నాకీరోజు పెండ్లి వద్దు" అని. అది విన్నవారంతా ఆశ్చర్యపోయారు. అంతకుముందు దాకా బాగానేవున్నాడు. కారణం ఏమిటి? అసలు ఏమిజరిగింది? ఒంట్లో బాగుండలేదా? ఏమిటి? అని ప్రశ్నలు కురిపించారు. దానికి సమాధానం ఒకటే "నాకు ఈరోజు "మైకం" రావటంలేదు. 'మైకం' రాని పెండ్లి నాకొద్దు." ఎవరెంత బ్రతిమాలినా వినలేదుమరి. చివరకు ఆరోజుకు "మైకం" రాకపోవుటచేత పెండ్లి ఆపివేయక తప్పలేదుమరి!

కుసుమహరనాథ్, (నిజాంపట్నం)

* * *

ఎన్నికల ప్రచారం
(రెండవ బహుమతి)

ఎలక్షను రోజులు; ప్రచారాలు ముమ్మరంగా సాగుచున్నవి. మేము నలుగురం కారులో కాంగ్రెసుపార్టీ తరఫున ప్రచారానికి బయులు దేరాం. ప్రతివాడు మైకులో గంటసేపు అరిచాడు. మళ్ళీ ఎవరు మొదలు పెట్టాలనుకుంటుండగా డ్రైవరు "నాకు కూడా ఛాన్సివ్వండి" అని అడిగాడు. వెంటనే ఒకడు మైకును డ్రైవరు నోటిదగ్గర పెట్టాడు. కారుపోనిస్తూ "బోలో స్వతంత్ర భారత్ కు" "కాంగ్రెస్ పార్టీకి" అని కాసేపు బాగానే చెప్పాడు. ఇంతలో "కాంగ్రెస్ పార్టీకి" అని, తర్వాత "సైడ్ సైడ్" అని అరిచాడు. మేము చిత్తరపోయి మైకుందనికూడా మరచి గట్టిగా నవ్వేశాం. తీరా చూస్తే ముందులారీ నెమ్మదిగా పోతున్నది.

ఎమ్. సత్యనారాయణశర్మ (గుంటూరు)

★

నదీజలాల వివాదంలో ఆంధ్ర నాయకుల గంభీర ముద్ర: పొరుగు రాష్ట్రాల దుస్తంత్రాలకు కేంద్రం వత్తాసు

కౌండిన్య

ఎన్నికలు పూర్తి అయి రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడుటచేత, పాత సమస్యలకు కొత్త పరిష్కారాలేమైన కుదురుతాయేమోనని ఆశించటం సహజం. అయితే ఇంతవరకు ముఖ్యమంత్రి, తదితర మంత్రుల ప్రకటనలలో అటువంటి సూచనలేమీ లేవు. ఆఖరికి మొన్న ఉభయ శాసన సభల సమిష్టి సమావేశం ప్రారంభిస్తూ, గవర్నర్ చేసిన ప్రసంగంలో కూడా అందుకు ఆస్కారం కన్పించలేదు. బహుశః కొత్త ప్రభుత్వం ఏర్పడి పట్టుమని పక్షం రోజులైనా కాకపోవడంచేత, అదిగాక వెనుకటి ముఖ్యమంత్రితోపాటు, తతిమ్మా మంత్రులు చాలామంది మారిపోవడంచేత, సమస్యలన్నీ కొత్త ప్రభుత్వానికి పూర్తి ఆకళింపు కాలేదని, ఇంకా కొంత వ్యవధి పట్టవచ్చుని, గవర్నర్ ప్రసంగం చప్పగా, నిస్సారంగాఉన్న కారణం అదేనని అనుకోవడంలో తప్పులేదు.

ఇప్పటికి సంవత్సరంపైగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, ప్రజలను వేధిస్తున్న జటిలసమస్యలలో కృష్ణా గోదావరి నదిజలాల వివాదం ఒకటి. పార్టీ నాయకుడుగా ఎన్నికవగానే శ్రీ సంజీవరెడ్డి పార్టీ సమావేశంలో మాట్లాడుతూ "పాపం వెనుకటి ప్రభుత్వం ఈసమస్యపై గట్టిగా కృషిచేసినందని మెచ్చుకున్నారు. ముఖ్యమంత్రి పదవి స్వీకరించిన తర్వాత, "మనహక్కులకు భంగంలేకుండా ఈ వివాదం సమరసంగా" పరిష్కారం కాగలదని హామీ ఇచ్చారు. మొన్న గవర్నర్ ప్రసంగంలో కూడా తగాదా సంతృప్తికరంగా తేలగలదన్న భరోసా ఉంది. అయితే ఈతగాదాకు సంబంధించిన అవతలి రాష్ట్రాలు మైసూరు, మహారాష్ట్ర—కొత్తగా చేరిన మద్రాసు రాష్ట్రాల ధోరణి గమనిస్తే, మనముఖ్యమంత్రి, గవర్నర్ ప్రభృతుల హామీలు అక్షరాలా నిజంకాగలవని విశ్వసించడానికి తగిన ఆస్కారం కన్పించడం లేదు. మహారాష్ట్రంలో వెనుకటి నాయకులే ప్రభుత్వం చేపట్టారు; మైసూరులో నాయకత్వం మారినా ఈసమస్యకు సంబంధించినంతమటుకు ప్రభుత్వ విధానంలో మార్పేమీ ఉండదని ప్రకటించారు. తమ వాదాన్ని కేంద్రప్రభుత్వం అంగీకరించేట్లుగా బాగా చెబుతున్నామని మహారాష్ట్ర గవర్నర్ అనగా, వివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించాలని మైసూరు గవర్నర్ కేంద్రాన్ని కోరారు. మద్రాసు రాష్ట్రం కూడా ఆంధ్రనదీ జలాలపై తనకులేని హక్కు ప్రతిపాదించి సాధించుకోవాలనే పట్టుదలగా ఉంటున్నది. అయినా సంతృప్తికరంగా పరిష్కారం కుదరగలదని మన ప్రభుత్వం హామీ ఇస్తున్నది అంటే అందుకేదైన కొత్త వ్యూహం ఆలోచనలో ఉందేమో ఇంకా వెల్లడి కాలేదు. మనమటుకు మనం నదీ జలాల సమస్యను సమరసంగా, సంతృప్తికరంగా పరిష్కరించుకోవాలనే మొదట్నుంచి ప్రయత్నిస్తున్నాం. పదికేళ్లపాటు అమలులో ఉండాల్సిన 1951 ఒప్పందాన్ని ఇప్పుడే పూర్తిగా విరగతోడాలని అనకుండా ఉండేట్లయితే రాష్ట్రాల పునర్విభజన దృష్ట్యా నదీజలాల పంపకంలో కొన్ని సర్దుబాట్లకు సిద్ధమని చెప్పాం. కాని మన ఔదార్యాన్ని బలహీనతగా గ్రహించి మొదటికే మోసం తేవాలని అవతలి రాష్ట్రాలు కూర్చున్నాయి. న్యాయాన్ని గమనించి, ఖచ్చితంగా తేల్చి చెప్పలేని కేంద్రం అశక్తత కూడా ఆ రాష్ట్రాల మొండివాదానికి బలం చేకూర్చింది. సామరస్యంకోసం మన మెట్టు మెట్టు దిగాం. ఇక దిగవలసింది అవతలివాళ్లే.


శ్రీ సంజీవరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగానే కాక, కాంగ్రెసు అధ్యక్షులుగా కూడా ఉన్నారు గాబట్టి వివాద పరిష్కారంలో తోడ్పడగలరని కొత్త ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. చెప్పారు కాని, శ్రీ సంజీవరెడ్డి ఈ నదీ జలాల వివాదం పుట్టకముందునుంచి కాంగ్రెసు అధ్యక్షులుగా ఉంటున్నారు ఇటు రాష్ట్రానికి చెందిన అగ్ర నాయకుడుగాను, అటు అన్ని రాష్ట్రాలను శాసించగల కాంగ్రెస్ అధినేతగాను ఉండి కూడా, ఆయన తగు పరిష్కారాన్ని సాధించలేకపోయారు. వారి సలహాలను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వినలేదని ఒక నింద వేయడం తేలికేగాని, అధికార పక్షమేగాక, ప్రత్యర్థి రాజకీయపక్షాలు వివిధ వర్గాల ప్రజలు సహేతుకమని ఆమోదించిన విధానానికి భిన్నమైన సలహాలను ప్రభుత్వం త్రోసిపుచ్చడం బేసబబుకాదు అదిగాక శ్రీ సంజీవరెడ్డి, ఇదివరలో రాష్ట్ర నాయకులుగా ఒక రకంగానూ, కాంగ్రెస్ అధ్యక్షులుగా మరోరకంగానూ మాట్లాడి ఉన్న సంగతి తెలిసినదే. ఉదాహరణకు భువనగిరి కాంగ్రెస్ రాజకీయ మహాసభలో "ఏమైనాసరే 1951 ఒప్పందం మార్పే వీలులేదు. అది చాలా పవిత్రం" కాంగ్రెస్ అధ్యక్షుడుగా కూడా నేను బలపరుస్తున్నాను" అని చెప్పి, ఆ మరునాడో మూడోనాడో 1951 ఒప్పందాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి పరిశీలనకు నివేదించాలన్నారు. అంతకు ముందు ఒకసారి ఈ తగాదాను నెహ్రూ మధ్యవర్తిత్వానికి వదలాలన్నారు. మరో సందర్భంలో మైసూరు మహారాష్ట్రలలో కూడా వెనుకబడిన ప్రాంతాలున్నవి అవి కూడా కృష్ణా, గోదావరి జలాలలో వాటా కోరడంలో ఎక్కడా తప్పులేదన్నట్లు మాట్లాడారు. పరస్పర విరుద్ధమైన ఈ సలహాల వల్ల ఆంధ్రులవాదం బలహీనంగా ఉన్నట్లు కన్పించింది. కాంగ్రెస్ అధ్యక్షులుగాఉండి, రాష్ట్రాన్ని పూర్తిగా వెనక వేసుకొనిరావడం బాగుండదనో, లేక ఈ సలహాలలో ఏదైనా పాటించి ఉన్నట్లయితే, సమస్య తేలికగా పరిష్కారమై ఉండేదన్న నమ్మకమో తెలియదు.

ఇప్పుడు కూడా శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉండటం ఒక రకంగా మేలే అయినా, మరోరకంగా చిక్కు కలుగవచ్చు ఇటు ముఖ్యమంత్రిగా, అటు కాంగ్రెస్ అధ్యక్షులుగా ద్విపాత్రాభినయం కష్టమే. తగాదా అనంతంగా సాగడం సహించలేమని శ్రీ ఎ. సి. అన్నారు నిజమే ఇప్పటికే చాలా నష్టపడ్డాం. ద్వితీయ ప్రణాళికలో ప్రారంభమవుతాయనుకున్న ప్రాజెక్టులు, తృతీయ ప్రణాళికలో కూడా చేరే ఆశ కన్పించడంలేదు పై నవంబర్ ఆఖరుకు రావలసిన గుల్హాటి నివేదిక ఇప్పటికి రెండుసార్లు వాయిదాపడి జూలై ఆఖరుదాకా వచ్చేట్లులేదు అంటే ఒకవేళ కేంద్రం అనుమతి లభించినా, అప్పటికి వర్ష ఋతువు ప్రారంభమవుతుంది గనుక, మనం కట్టదలచుకున్న పోచంపాడు శ్రీశైలం ప్రాజెక్టులకు పునాది పడే యోగ్యత కూడా ఉండదు. అయినా అవతలి రాష్ట్రాలు న్యాయమైన పరిష్కారానికి రాక శఠించినప్పుడు మనం చేయగలిగిందేమిలేదు. అంటే ఏదోకాడికి 'ఇది పుచ్చుకోవో' పరిష్కారం సాధిద్దాం అని చూస్తే, శ్రీ తెన్నేటి విశ్వనాథంగా రన్నట్లు, మనం ఇవ్వడమేగాని, పుచ్చుకోడం ఏమీ ఉండదు. ఆ సంగతి వెనుక మద్రాసు—ఆంధ్ర సరిహద్దుల తగాదాలోనూ, ఆంధ్ర ఒరిస్సా తగాదాలోనూ, బళ్లారి సమస్య విషయంలోనూ ఋజువైంది. ఇప్పుడూ అంతే అవుతుందేమోనని, కొందరు భయపడుతున్నారు.

మన హక్కులకు భంగంలేని పరిష్కారం కుదరాలంటే, మైసూరు, మహా రాష్ట్రలకు మన వాదంలోగల ఔచిత్యాన్ని నచ్చచెప్పడంపై ఆధారపడి ఉంది. శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులుగా, తమ వ్యక్తిత్వాన్ని, పలుకుబడిని ఉపయోగించి, ఆ రాష్ట్రాలను ఎంతవరకూ దారికి తీసుకొని రాగలరో చూడాలి ★

ఈవారం సినీవిహారం

మధుమూర్తి



"ప్రాణస్నేహితులు"లో హరనాథ్, కృష్ణకుమారి.

మొదటి షాట్ — టేక్

మీరు మూడుగంటలసేపు థియేటర్లో వెండి తెరపై చూసి ఆనందించిన తెలుగుచిత్రంలో అధమం తొంభై దృశ్యాలు, మాట ఇరవై సన్నివేశాలు ఉంటాయి; వాటిని అరవై దట్టై కాల్ షీట్ల షూటింగ్‌లో నిర్మాణబృందం తెరకు అనువదిస్తుంది ఒక్కొక్క కాల్‌షీట్‌లో ఇరవై ముప్పై తరాలుగా చిన్న చిన్న షాట్స్ తీస్తారు ఒక్క షాట్ అంటే మీరు తెరమీద కొన్ని సెకండ్లనుంచి రెండు నిమిషాలలో చూస్తుండగానే మారు వచ్చేస్తుంది అంటే చిన్న చిన్న ముక్కలు "ముక్కాలి ముక్కలు"గా తీయబడిన షాట్లను వరసక్రమంగా పూలదండగా గుచ్చి మీకు సమర్పిస్తేనే దానిని మీరు చిత్రం అంటారు.

ఈ చిన్న చిన్న షాట్స్‌లో మొదటిరోజు మొదటిసారిగా తీసే షాట్‌కు నిర్మాత కొంత ప్రాధాన్యం ఇస్తాడు. మొదటిసెట్, మొదటి కాల్‌షీట్, అందులో తొలిసారిగా నటించే తారాగణం మొదలైనవి ఎన్నిక అయినతరవాత నిర్మాణప్రారంభానికి ఒక మంచి వేళ కుదుర్చుకుని ఆరోజు పెద్దలను పిలిచి, పెద్దలచే మొదటి సన్నివేశాన్ని షూట్ చేయటానికి ఒకషాట్‌కి కామెరాను స్విచాన్ చేయించి, నిర్విరామంగా చిత్రనిర్మాణం సాగించటానికి పూజచేస్తాడు నిర్మాత.

అందుచేత నిర్మాతదృక్పథంలో, ఆ సంస్థతో సంబంధంగల సాంకేతిక నటీనటబృందానికి తొలినాటి కార్యక్రమం పవిత్రంగా ఉంటుంది.

ప్రేక్షకులుగా మీకేం ఈ వివరాలు తెరపై కనిపించవుకనుక ఒక్కొక్క చిత్రంలో అటువంటి పవిత్ర వాతావరణంలో తీయబడిన మొదటిషాట్ ఏదో మీకు వివరిస్తే ఆ చిత్రం విడుదలై మీరు చూడటం తటస్థించినప్పుడు ఆషాట్ ఆ చిత్రం మొత్తంలో ఎక్కడ ఏవిధంగా ఇరికిందో ఏ రసానుభూతిని మీకు కలిగించిందో తెలుసుకోవడంలో ఒక ఆకర్షణ కలుగుతుంది

ఇప్పుడు మీకు ప్రసాద్ ఆర్ట్‌పిక్చర్స్‌వారు ఈనెల 15 వ తేదీన విజయా స్టూడియోలో తమ తాజా చిత్రనిర్మాణానికి ప్రారంభోత్సవం చేస్తూ, తీసిన మొదటి షాట్ వివరాలను వ్రాయ దలచుకున్నాను

ఈ ప్రారంభోత్సవం జరపడానికి ప్రసాద్ ఆర్ట్‌పిక్చర్స్ నిర్మాత అనుమోలు వెంకటసుబ్బారావు అన్నపూర్ణా పిక్చర్స్ అధినేత దుక్కిపాటి మధుసూదనరావుని ఎన్నుకున్నారు వరుసగా ఐదుచిత్రాలను శతదినోత్సవచిత్రాలుగా తయారుచేయగలిగిన ఏకైక చిత్రనిర్మాత మధుసూదనరావు హృదయంనుంచి, హస్తంనుంచి శుభాకాంక్షలే అందుతాయని తెలుగుచిత్రజగతికి తెలుసు వాటిని స్వీకరించాలని ప్రసాద్ ఆర్ట్స్ నిర్మాత, నిర్మాణబృందం ఆశించింది, విజయం పొందింది


ఆరోజు మధుసూదనరావు కామెరాను నొక్కగానే కొడక్ కంపెనీ ఫిలింపై ముద్రించబడిన షాట్ వివరాలు ఇవిగో:

"కాలేజికి వంటరిగానే వెడుతున్నట్టున్నారు" అన్నాడు నాగేశ్వరరావు.

—50వ పేజీ చూడండి



"సిరిసంపదలు"లో రాజనాల నాగేశ్వరరావు



సాందీపనిపర్వం - 53

మహానందుడు వచ్చినది యామె చూడలేదు తన్ను ఆ స్థితిలో చూచి అతడు పొందిన నిర్వేద మును ఆమె తిలకించలేదు మహానందు డింటిలో ప్రవేశించలేదు భార్యపై కినియుట, ఆమెను మందలించుట, ఆ బంగారుమృగము వద్దని చెప్పుట నన్నియు నైనవి. కాని పౌండ్రకు డిట్లు చేసినాడు తన్ను పరమవ్యర్థుని క్రింద లెక్క కట్టినాడు మహానందుని కిప్పుడు కోపము రాలేదు భార్యపైనను, పౌండ్రకునిపైనను జాలికల్గి నది తనమీదగూడ తనకే జాలి పొడమినది తాను ఒకటే తనభార్య యొకటి ఆమెను తానేల శాసించవలయును పూర్వమే తాను ఆమెను శాసించినది లేదు ఇప్పు డీబంగారముకై ఆమెను శాసింపబూనుట యేం ! ఆమె కా బంగారము నందు ఇష్టము బలిసినది తీసికొననిమ్ము కావలయుచో తానును మరికొంత తెచ్చి ఇచ్చిన ఆమెకు తృప్తి పొడమునో ! ఆమె తన యర్ధ శరీరము. బంగారమునందు కోరికలు ననలు పెంచు కొని, ఆ భాగము చెడిపోయినది మిగిలిన సగము తనయందు ఉన్నది అదియు ఇట్లు చెడిపోయి నట్లే ! అతడు వెనుకకు తిరిగెను తన్ను ఎవ్వ రును చూడకుండ నెటకేని పోవలయు నను కొనెను ఆశ్రమమంతయు నిశ్శబ్దముగ నున్నది విద్యార్థులు తమతమ స్థావరములలో పరుండి యున్నారు సాందీపని – గృహముగూడ నిమ్మకు నీరెత్తినట్టు లున్నది అప్పు డాశ్రమములో అతని భార్యతప్ప మరియొక్కరు మేలుకొని యున్నట్లు లేదు మహానందుడు ఆశ్రమద్వారమును గడిచి గంగిముఖమును బట్టెను. అంతలో నతనికి తన వెనుక నెవరో వచ్చుచున్నట్లు లైనది మహా నందుడు వెనుతిరిగి చూచెను ఆశ్చర్యపోయెను ఇట్లులనెను:

"శ్రీకృష్ణ ! నన్నెట్లు తిరిగితివి ?"

"మహానంద ! ఎట్లు తిరిగితినేమి ! బాగుగనె తిరిగితిని ఎచ్చటకు పోవుచున్నావు ?"

మహానందుడు మాటాడలేదు అతని దుఃఖము పొర్లుకొని వచ్చినది అది అట్లు వచ్చుట అతనికి విచిత్రమనిపించినది పూర్వము శ్రీకృష్ణుని చూచినచో తనకు ఆనందమేతప్ప మరియొక్కటి లేదు పూర్వము తా నిట్లు దుఃఖపడినదికూడ లేదు దుఃఖము తనకు విజాతీయము ఇప్పుడేల కల్గినది అతనికి అర్థము కాలేదు అతడు భగవంతుని చూచుచు నిలిచి పోయెను భగవంతు డతనిని చూచి మందహాసము చేసెను

"మహానంద ! నీ వెచ్చటికైన బొమ్ము నా అభ్యంతరము లేదు నీవిట్టులు పోవు చుండగా, చూచిపోదమని వచ్చితిని" అనెను

మహానందుడు మాటలాడలేదు అతనిలో విచిత్రములైన భావములు కల్గుచుండెను తన కీనిర్వేద మెందులకు ? ఇందులో తాను చేయునది యేమి ! అసలు తాను అన్నది ఉన్నదా ? కొన్ని ధర్మము లున్నవనుకొని, ఆధర్మములను ఆచ రించుటలో తాను అన్నది యున్నది ఇప్పు డాధర్మములనే వదిలివేసినచో ! తాను లేడు ధర్మ విరహితమైన ద్రవ్యము ఎట్లు లేదో, ఎట్లు ఉండదో, అట్లే తానును లేడు తానును ఉండడు తానేదియో ధర్మమును, ఎరుకచేత, ఎరుగమి చేత, అనుసరించుచున్నా ననుకొనుటలో ఈ తానును ఈ నేనును ఉన్నవి. ఇప్పుడు తాను అధర్మ ములను పరిత్యజించినచో ! అతనిలో హఠాత్తుగా అచింత్యమైన ఆనందతరంగ * మొక్కడు కదలా డెను అతని హృదయము వెన్నెలను చూచిన వెన్నెల పులుగువలె, శ్రీకృష్ణుని చూచి ఆనంద ముతో తబకలాడెను. తన దనుకొనుచున్న ఈ శరీ రము వట్టి రథము శతాంగము ఆ అంగములను తొలగించుచో అది లేదు మరి యేమి ఉన్నది రథములేనిభావ మున్నది శరీరములేని ఆత్మ యున్నట్లు లున్నది అతడు మరల శ్రీకృష్ణ దేవుని తిలకించెను శ్రీకృష్ణదేవుడు మరల మంద హాసము చేసెను

"భగవన్ ! నేను పోవుచున్నాను సర్వ మును వదులుకొనుటకు పోవుచున్నాను" అనినాడు మహానందుడు

ఆరాత్రి మహానందుడు కాశికయంతయు క్రుమ్మరిల్లెను అతని మనస్సులో ఇప్పుడు శాంతముతప్ప మరి యేమియు లేదు అతడు తన్ను తాను తెలిసికొన్నవాడై, తన్నునకు మించిన ద్రవ్యములేదన్న విధముగా నుండెను అతనికి ఆ రాత్రి కాశిక కాశికవలె లేదు కైలాసమువలె ఉన్నది వైకుంఠమువలె నున్నది ఈ కాశికను పౌండ్రకుడు పాలించుట యేమి ! పరమశివుడు పాలించుచున్నాడు ఈ కాశిక శివునకు ప్రియు రాలు ముక్తికి స్థావరము ఇందునగల తీర్థ ములు ప్రమథగణము. పౌండ్రకున కీ పరమా ర్థము చెప్పినను తెలియదు ఇప్పుడుగూడ తనకు అహంకారమబ్బుటచూచి మహానందుడు నిర్వేద మును పొందెను అంతశ్శత్రువుల నందరను జయించవచ్చునుగాని, ఈ అహంకారమును జయించుటయే కష్టము ఎందుచేతననగా, అంత శ్శత్రువులను జయించియు, ఆ జయించినా నను కొనుటలో నది యున్నది మరి ఈ అహంకా రమును జయించుట యెట్లు ? మహానందుడు కాశికలో క్రుమ్మరుచు ఈవిషయమును గూర్చి ఆలోచించెను ఆలోచించుచు క్రుమ్మరెను అట్లు ఎంతతడవు తిరిగెనో, అతడు బ్రహ్మముహూ ర్తము వేళకు మణికర్ణికవద్ద నుండెను సాందీ పనియు శిష్యులతో నచ్చటకు వచ్చియుండెను. మహానందుడు వారిని చూచియు, చూడనట్లుండి పోయెను సాందీపని కదియే ఆశ్చర్యమైనది

"మహానంద !"

"ఎవరు ! ఆచార్య సాందీపనియా !"

"అవును !"

మహానందుడు మణికర్ణికలోనికి దిగెను. శిరసా అందులో క్రుంకి చేతిలోనికి జలమును తీసికొని "సాందీపని ! ఇప్పుడు నాయందలి నీ అను రాగమును, నీయందలి నా భక్తిని గంగలో విడుచు చున్నాను" అని ఆ నీటిని వదలెను

సాందీపనికి అతని ఈ ప్రవర్తనము ఆశ్చర్యమనిపించెను.

"మహానందా !"

"సాందీపని ! మహానందు డెవరు ? మహా నందుడనువాడు లేడు" అనెను

సాందీపని కది అతని విలక్షణప్రకృతియొక్క లక్షణమే అనిపించినది ఆయన అతనిని చూచి మందహాసము చేసి "సరియే ! నీ యిష్టమువచ్చి నట్లు చేయుము" అని శిష్యులతో కూడి అను ష్ఠానములను నిర్వర్తించుకొని వెడలిపోయెను

మహానందు డక్కడనే కూరుచుండెను సూర్యో దయమై, ఆ సూర్యుని ఎఱ్ఱని కాంతులు మణి కర్ణికలో ప్రతిఫలించి రత్నములను సానబట్టు చుండినప్పటి కాంతులను వెలిగ్రక్కెను తనకు మణికర్ణిక దర్పణముకాగా, తన్ను అందులో చూచి కొని, తన స్వరూప మిట్టిదియాఅనుకొని, సూర్యుడు మరియు ఎర్రపడి, అంతలో ఎరుపు విరిగి, తెలుపు నకు తిరిగెను లోకమును అనుజ్ఞానమువలె ఆవరిం చిన చీకటిని పారద్రోలి, సర్వ వస్తుజాతమునకు స్వస్వరూప జ్ఞానమును కల్గించు బోధమువలె సూర్యుడు ప్రకాశించెను విద్యవలె అవదాతతను భజించెను గాయత్రీమహామంత్రముచేత చెప్ప బడిన పురుషుడు తనలో కలవాడు, సర్వజీవుల హృదయాకాశములలో ఆదిత్యుడై, అమృతము గూడుకట్టుకొని చంద్రుడై ప్రకాశించువాడు, లోకమునకు జ్ఞానమువలె నేత్రమైనవాడు, వేద ములయందలి మహార్థమును ఋషులకు వలె, తనయందున్న మాధవుడైన పురుషుని దీధితులను

—61 వ పేజీ చూడండి

ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రకటనలు
మీ వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతాయి

మీ అలసట చల్లగా తీర్చుకొనేందుకు



మిక్కిలి ఉక్కపోసేట్లున్నప్పుడు, సూర్యుడు కొలిమి వలె మండిపోతూండేప్పుడు, చల్లదనము పొందుటకు, చల్లగా వుండేందుకు తగిన మార్గము మరేదీ లేదు!—అఫ్ఘన్ లెవెండర్ పూర్తిగా వాడుటమాత్రమే సరియైనమార్గము. ఇది ఉల్లాసమిచ్చును. మీ చర్మమునకు మనోహరమైన కాంతినిచ్చును. మరొక విషయం కూడా మరువకండి! కమల్ సోప్, అఫ్ఘన్ టాల్కమ్, అఫ్ఘన్ స్నో ఈ మూడు అందంగా వుండగోరే ప్రతి కన్యవద్ద "తప్పక" వుండతగినవి.



అఫ్ ఘన్ స్నో
అందమునకు సాధనములు

మనమూ - మన దేహస్థితి

డా॥ గాలి బాలసుందరరావు

లివరు: ప్రోటీనులు - 2

గతవారం, జీవితకార్యక్రమానికీ, ప్రాణశక్తి విన్యాసాలకూ, ప్రోటీనులు ఎంత అవసరమో తెలుసుకున్నాము

శరీరమునకు కావలసిన వస్తువులు అయిదు రకములు: (1) ప్రోటీనులు, (2) కార్బో హైడ్రేటులు (చక్కెరలు), (3) హైడ్రో కార్బనులు (కొవ్వులు) (4) లవణములు, (5) నీరు ఇందులో మొదటిదైన ప్రోటీనులో (1) నైట్రోజను, (2) కార్బను, (3) ఆక్సిజను, (4) హైడ్రోజను,-ఈ నాలుగు మూల వస్తువులూ, గంధకము, భాస్వరమువంటి మరికొన్ని వస్తువులూ వుంటవి మిగతా వాటిలో కార్బను, హైడ్రోజను, ఆక్సిజను, సోడియం, కేల్షియంవంటి ఇతర వస్తువులూ వుంటవి ఇందులో కార్బను వున్న మొదటి మూడు వస్తువులను 'శారీరకములు' అనీ (Organic Substances) మిగతావాటిని అశారీ కములు (Inorganic substances) అనీ అంటారు మొదట్లో యీ వస్తువులు జంతు శరీరములనుండి గాని లభించేవికావు అందువల్ల వాటి కా పేరు వచ్చింది ఇప్పటికీ భోజ్యములయిన కొవ్వులు కూడా ప్రాణిజములే

ప్రోటీనులలో ప్రధానవస్తువు నైట్రోజను కార్బో హైడ్రేట్లకు, హైడ్రో కార్బనులకు, ప్రోటీనులకు మధ్య భేదము ప్రోటీన్లలో నైట్రోజను వుండడమే

సృష్ట్యాదినుండీ, ఈ వస్తువులన్నీ వున్నవా? లేక కాలక్రమాన యేర్పడ్డవా? 'ప్రాణము' అనేది తరవాత ఏర్పడ్డదా? లేక ప్రాణశక్తి ప్రభావంచేతనే నైట్రోజను, కార్బనువంటి మూల వస్తువులే ఏర్పడి, వాటి కలయికవల్ల ప్రోటీనువంటి వస్తువులు ఏర్పడ్డవా? సృష్ట్యాదిలో వస్తుస్వరూపము ఎల్లా వున్నది? అన్న ప్రశ్నలకు అనేక కాలాలలో అనేక మంది అనేక రకములుగా సమాధానం చెప్పారు. ప్రకృతిలో వున్న వస్తువులలో 'అణువు' అవిచ్ఛేద్యమైన మూలవస్తువు అని బహుకాలం ప్రకృతి శాస్త్రజ్ఞులు—పాశ్చాత్య విజ్ఞానులు—విశ్వసించారు. ప్రాచీన విజ్ఞానవేత్తలయిన కపిలాదులు సృష్ట్యాదిలో ప్రకృతీ—పురుషుడు అనే రెండు మూలశక్తులు వున్నవనీ, వాటి సంపర్కంచేత, ఆ శక్తుల అన్యోన్య ప్రభావంచేత సృష్టి ఆరంభమయిందనీ నిర్ధారించారు ప్రకృతీ, పురుషుడూ అన్న సంభావనలను, ఆధునిక విజ్ఞానవేత్తలు శక్తీ 'వస్తువు' అన్నారు ప్రాచీనవిజ్ఞానుల దృష్టిలో ప్రకృతికి వ్యక్తస్థితి, అవ్యక్తస్థితి అని రెండు స్థితులున్నవి. అవ్యక్త ప్రకృతికే మూలప్రకృతి అని కూడా పేరు మూలప్రకృతి "తన్మాత్రలు" అనబడే అవిభేద్యములయిన వస్తు కణముల సముదాయం ఆ స్థితిలో తన్మాత్రలన్నీ ఒకే రకం. వాటి మధ్య విభేదంలేదు ఆస్థితిలో పురుషుడు 'శక్తి' తన్మాత్రల ననుసరించి వున్నదా? తన్మాత్రలమధ్య వున్న ప్రదేశము ననుసరించి వున్నదా? తన్మాత్రల లాగే అదీ అనేకమా, ఏకమా అన్న విషయం ఆ కాలంలోనే వివాదాస్పదం ఆధునిక విజ్ఞానరీత్యా, న్యూటన్ సిద్ధాంతముల రీత్యా, విశ్వ చలనానికీ, విశ్వగమనానికీ కారణభూతమయిన ఆకర్షణరూప గర్వముతో రూపం కేంద్రములను అవహించి వుంటుంది అందుచేత తన్మాత్రలంటూ వున్న వనుకుంటే శక్తి వాటి కేంద్రమందున్నదని వాదించ వచ్చు కాని, ఆ శక్తి బయటికి రావడానికి అవి భేదింపబడాలి గదా? తన్మాత్ర ప్రకృతి అభేద్య స్థితి అందువల్ల తన్మాత్రల మధ్యనే శక్తి వ్యాప్తమై తన్మాత్రలను నిశ్చలస్థితిలో వుంచుతుందని కొందరు యోగులు వాదించారు అయితే ఆ శక్తి వస్తుప్రభేదమా? కాదా? అన్న ప్రశ్న వస్తుంది వేదాంతులు 'ప్రకృతి' 'పురుషుడు' అని రెండులేవు రెండూ ఒకటే! మూలము పురుషుడు. పురుషుడి విన్యాసమే ప్రకృతి అన్నారు ఏమయినా ప్రకృతి ధర్మములకు అతీతమయినదీ, ప్రకృతిని శాసించేదీ అయిన, సర్వస్వతంత్రమయిన శక్తి ఒకటే సృష్టికి మూలమనీ, దాని, ప్రభావంవల్లనే అవ్యక్తమయిన ప్రకృతిలో తన్మాత్రలు శబ్ద, రూప, గంధ, రస, స్పర్శ, తన్మాత్రలుగా మారుతవనీ, వాటినుంచే ఆకాశం, వాయువు, తేజస్సు, అప్, పృథివి అనే పంచభూతములూ ఏర్పడతవనీ, ఈ పంచభూతముల కలయికవల్లనే సర్వ వస్తువులూ ఏర్పడతవనీ, నిజానికి చైతన్యంలేని దేదీ లేదనీ, ఆ చైతన్యమును మన యింద్రియములద్వారా తెలుసుకోగలిగినప్పుడు దానిని 'ప్రాణము' అనీ, ప్రాణమున్నవాటిని ప్రాణులనీ, అంటామనీ, సృష్టి క్రమంగా జరిగి, వివేక శూన్యములయిన ప్రాణికోటినుండి వివేకవంతుడయిన మానవుడు ఉద్భవించి, తనలో ఈశ్వర శక్తి వున్నదని గ్రహించి, ఈశ్వరుడితో మళ్లీ లీనం కావడానికి ప్రయత్నిస్తాడనీ ప్రాచ్యవిజ్ఞానులు వివరించారు.

వస్తువు నుండి శక్తి పుడుతుందని ఐన్‌స్టీన్ ఋజువు చేశాడు.


ఆధునిక విజ్ఞానానికంతటికీ పునాదులు న్యూటన్ అనే శాస్త్రజ్ఞుడి సిద్ధాంతాలు. అవి మూడు: మొదటి సిద్ధాంతం:—ప్రకృతిలో రూపానికీ, రూపానికీ (Body) మధ్య ఒక ఆకర్షణ వుంటుంది. ఆ ఆకర్షణ ఆ రూపములలో వున్న వస్తువరిమాణములను ఒకదానిచేత మరొకదానిని హెచ్చింపగా వచ్చిన సంఖ్య అధికమైనకొద్దీ అధికమవుతుంది. అది తగ్గినకొద్దీ తగ్గుతుంది. అంటే గురుత్వము వచ్చినకొద్దీ, రూపము ఆకర్షణ హెచ్చవుతుంది లఘుత్వము వచ్చినకొద్దీ, తగ్గుతుంది ఇంతేకాదు ఈ ఆకర్షణశక్తి రూపముల అంచ నుండి కాక, రూపకేంద్రముల మధ్యవున్న దూర సంఖ్యను, దానిచేతనే హెచ్చించగా వచ్చిన సంఖ్య హెచ్చినకొద్దీ తగ్గుతుంది అది తగ్గినకొద్దీ తగ్గుతుంది. అంటే మధ్యదూరం హెచ్చినకొద్దీ తగ్గుతుంది తగ్గినకొద్దీ హెచ్చుతుంది.

న్యూటన్ రెండవ సూత్రం ప్రకారంగా, ప్రకృతిలో ప్రతిరూపమూ, స్థావరంగానైనా వుంటుంది లేదా సమవేగంతో సేరుగా పోతూనైనా వుంటుంది అల్లా లేదూ అంటే ఆ రూపానికి బాహిరమయిన శక్తియొక్క ప్రభావానికి అది గురిఅయిన దన్నమాట గెలీలియో అనే శాస్త్రజ్ఞుడు న్యూటన్‌కు ముందే యీ ప్రకృతిలక్షణాన్ని ఊహించి దానిని ఇనెర్షియా అని పేరు పెట్టారు "క్రియ ప్రతిక్రియ సమానము వ్యతిరేకము" అన్నది మూడవ సూత్రము

ఈ సూత్రములను న్యూటన్ 1684 ప్రాంతంలో నిర్వచించాడు "గ్రాహ్యశక్తి" అన్న పేరుతో రూపాకర్షణను, 'కర్షణ" 'ఆకర్షణ'లను (Attraction & Repulsion) ఋషులెప్పుడో సంభావించారు సత్యాన్వేషణతత్పరమైన మానవ బుద్ధికి గోచరంకాని దేదీలేదు ఏపుల్‌పండు క్రింద పడడం ఎందరు చూడలేదు? కాని అది అల్లా పడడానికి కారణమేమిటని న్యూటన్ మాత్రమే ఆలోచించాడు ఒక సంఘటనను చూచి, దానికి కారణం ఊహించడమే వైజ్ఞానిక వైఖరి సంఘటనలను చూచి, వాటిని వివరించబూనుకోడమే స్తవనీయమైన విషయం అందరూ సరిఅయిన నిర్ణయాలకు రాలేపోవచ్చు ఆనాటి సాక్ష్యముబట్టి వారి నిర్ణయాలు ఏర్పడతవి ఋషుల నిర్ణయాలను పరిశీలించేటప్పుడు వారి కాలాన్ని, ఆనాటి వారి పరికరములనూ దృష్టిలో వుంచుకోవాలి

న్యూటన్ సిద్ధాంతం ప్రకారం ప్రతి ప్రతి క్రియకు (Reaction) ఒక క్రియ కారణం. ఆ క్రియ మరొక క్రియకు ప్రతి క్రియ. ఇల్లా పరిశీలిస్తూపోతే, అది క్రియకు కారణమైన దేదో వుండితీరాలి అటువంటిదేమీ అవసరంలేదు. క్రియ, ప్రతిక్రియ నిరంతరాయమైన పరిభ్రమణం అనవచ్చును కాని సృష్టిలో ఏ వస్తువూ నిరంతరాయంగా పని చేయలేదు విద్యుచ్ఛక్తి నిరంతరాయంగా ప్రసరించినా, ఎలెక్ట్రిక్‌పంకా కొన్ని గంటలు తిరిగి వేడెక్కి ఆగిపోతుంది. మోటారు కారూ అంతే; మనమూ అంతే ప్రకృతికి విశ్రాంతి కావాలి. అందుచేత చలనస్థితి, అచలస్థితి, ప్రకృతికీ, దాని భాగములయిన రూపములకూ ఉండితీరాలి, జరింపడానికి ప్రకృతి లేనప్పుడు, దానిని

52-వ పేజీ చూడండి



కలలు పండినవా?

డి. హనుమంతరావు

[illegible]

—44వ పేజీ చూడండి

చదువుకున్న అమ్మాయికి పెళ్ళైతే

"స్వాప్ని"

చేసుకున్నవారి గతేమవుతుందని ప్రశ్న వేసుకునేవారు యింకా చాలమందే ఉన్నారు. ఇదేమంత తక్కువ ప్రశ్న కాదు. వేసుకోవలసిన ప్రశ్నే, దానికి జవాబుమాత్రం అందరి విషయంలో ఒకటి కాదు. కొందరు చదువుకున్నంత మాత్రాన ఇక ఇల్లు చక్కబెట్టుకోవడం వారి ఫూటీ కాదని, యింటి విషయాలన్నింటిని పట్టించుకోకుండా తిరగడంమూలాన చదువుకున్న అమ్మాయిలకు పెళ్లయితే ఎలా ఉంటారనే విక్కు గురించి ఆలోచించాల్సి ఉంది. ఇందులో ఏ ఒక్కరిని నిందించడం, ఎంచడం తప్పే. ఇక అందరు చదువుకున్నా ఇల్లు చక్కబెట్టుకోవడం నేర్చుకుంటే, దానిలోని గొప్ప ఏమవాలి ? మరి స్త్రీలు బయటికొచ్చి పురుషులతో సమానంగా అన్ని విషయాలను తీర్చిదిద్దాలి. అప్పటికి దేశం బాగుపడుతుందనేవారి మాటలకు జవాబుగా ఏమనాలి?

అయినా మొదట్లో చదువులోకి కొందరమ్మాయిలు దిగినప్పుడు (ఓ 40—50 ఏళ్లగా) వారు సమిష్టికుటుంబాలలో ఉండేవారు. వారికి చదువు సంధ్యలే ప్రధానంగా ఉండి యిక ఏవి పట్టించుకోకున్నా అన్నీ సమంగా అమర్చేవారు ఉండేవారు. పెళ్లి అయాక పనుల్లోకి వెళ్లినా పిల్లలకు ఇంట్లో అన్నీ అమర్చి చూచుకునేందుకు అమ్మ బామ్మ వుండేవారు. దాంతో వారికి, వారి మొగవారికి ఏ లోటు లేకుండా అన్నీ జరిగేవి. ఫలానా అమ్మాయి బాగా చదువుకొని, పెళ్లి చేసుకున్నాక ఉద్యోగం చేస్తూందన్నా వారి కుటుంబం కలకల లాడుతూంటే చూసేందుకు, వినేందుకు కూడా హాయిగా ఉండేది. వారి పిల్లలు బుద్ధిగా, హాయిగా పెరిగేవారు. ఇంట్లో అన్నీ అమర్చబడి ఉండేవి. దాంతో ఆ కాలంలో చదువుకొని పనిచేస్తూండని కొందరు హేళనగా మాట్లాడినా (ఆకాలంలో అది క్రొత్త కాబట్టి) వారు చదువుకున్నందువల్ల వచ్చిన ముళ్ళులని చెప్పుకోడానికి ఎవరికీ ఏవీ ఉండేవి కాదు. కాని, ఇప్పటి అమ్మాయిలు, పరిస్థితులు కూడా చాలా మారాయి. కాలేజికి వెళ్తోందంటే చాలు కండ్లనలు కనపడవు. కొందరికి. ఇక వారిని పట్టేవారు లేరు. ఇంట్లో కొందరికి అన్నీ అనుకూలంగా ఉండి, వారికి ఇంటిపనేది లేకపోయే సరికి యిక వారికి ఇల్లు, ఇంటిపనులంటే అంత చులకన. ఇంటిపనేదైనా చేసిపెట్టడం అంటే నామోషీ, ఇక ఏమైనా సరే అది వారి చదువులకు, తెలివున్నందుకు తక్కువ ఈ హేళన పుట్టినింట్లో ఏదో అంతగా పట్టించుకోరు, కన్నవారు, మరి పిల్లలమీద గారాబం ఇక వీరికి పెళ్లయిందంటే ఇక ఎందు కా కీచులాటలు, మనస్పర్థలు మరి ఈ కాలం పద్ధతుల ప్రకారం అత్తగార్లతో కలిసి ఉండటం అనేది అనుకోరాని విషయం దానికి తోడు ఏ దూరపుఊరో అయిందంటే ఉన్న ఊరిని వదలి, అక్కల్లు ఉన్న ఇంటిని వదిలి పెద్ద దిక్కు లేవరు కదలడం పెట్టుకోరు. టెంగుమని వేరే కాపురం పెట్టాల్సిందే. వంట రాదు. ఇంట్లో పనిదానితో పిచిమని చేయించుకోవడానికి తెలీదు. ఇక స్వయంపాకం, పనిదానిస్థాయిలో ఇంట్లో అన్నీ అమర్చడం.!! ఇకనే శ్రీవారికి కడుపునిండా బువ్వకు కరువు. అమ్మాయిగారికి ఇల్లంటే అసహ్యం. ఇక ఇలాంటివాట కంతేది ? ఇది రోజా వింటున్న సొదే. గారాబంగా పెరిగింది, మంచిదే. చదువుకుంది, మరి మంచిదే. అయితే పెళ్లి చేసుకున్నాక, ఎలా ఉండాలో పరిస్థితులకొద్దీ నడుచుకుంటే అన్నీ బాగుంటాయి. చదువుకున్నానుకదా అని భర్తతోపాటు అమ్మాయిగారు కూడా హోటళ్లలో భోజనంచేసి పనిలోకి వెళ్లి, ఇంటి కొచ్చాక వండుకోలేక, మరి హోటళ్లమీద పడి గడిపేకన్నా, పెనకా ముందు లేదనుకునే అమ్మాయి వంటా అదీ నేర్చుని అన్నీ సమంగా సమకూర్చి, పనిలోకి వెళ్లినా, వచ్చాక అన్నీ సద్దుకుంటే ఎంత బాగుంటుంది ! అలాంటివారు లేకపోలేదు. 'మచ్చునకి' కాబోలు కొంద రున్నారు. పని రాకపోతే నేర్చుకొని, భారీపనులను పనివారి సహాయంతో చేసుకుంటే చాలా బాగుంటుంది. డబ్బుకు డబ్బు సంపాదించుకుని, యిల్లుకూడా కలకలలాడేలా సద్దుకుంటే ఎంత బాగుంటుంది. అంతా పొకర్లమీద తోసి సుఖంకు సుఖం లేకుండా యిలా వారిని ప్రోత్సహించిన తప్పుకు, వారి గిరాకి అనవసరంగా ఎక్కించడం పది మందికి కష్టం. ఏదో కారణంమీద పనిలోకి వెళ్లాల్సి ఉందని, యింటిపని చేసుకోలేనని, మరి అది చదివినవారికి తగదని, యిక దాన్ని గురించి పట్టించుకోనని అనేవారి నేమనాలి ?

చదువుకున్నవారికి యిది తగదంటాను. మంచి చెడ్డ తెలుసుకోగలవారు, పరిస్థితులకొద్దీ మసలటం అనేది, చదువువల్ల నేర్చుకోవలసిన విషయం. చదువుకున్నంతమాత్రాన యింటిపని తక్కువ పడుకోవడం పొరబాటు. చక్కగా అన్నీ అమర్చిపెట్టి యింట్లోవారికి, బయటివారికి, చదువుకున్న అమ్మాయి, 'నేర్పరి' అనిపించుకోవడానికి అవకాశం కల్పించడం కొంచెము కష్టమయిన విషయమే అయినా, గొప్ప విషయం. 'అమ్మా నాన్న' నేను ఉద్యోగం చేయాలని, చదివించారు., మరి ఈ యింటిపను లేమిటని విసుక్కోవడం మామూలయిన విషయమే పెద్దవారి ఆశలకొద్దీ అలాంటి కారణాలకుగాను చదివించారే అనుకున్నా, మన రాత వేరే అయితే దానికని యింటిపనులను దూషించడం పొరబాటు చదువుకున్న కారణంచే యింటి అన్ని విషయాలు సద్దటం ఎంతో సులువు; చాలా బాగుంటుందికూడా. అదీ, యిదీ చేసి ముందు ఏదో పెద్దపేరు, ప్రతిష్ట సంపాదించాలని ఇంటి విషయాలయందు శ్రద్ధచూపకుండా ఉండడం చాలా తప్పు. ఇంట్లో కూడా ఎన్నో రకాల పనులున్నా ఇంట్లోనే ఉండి అన్నిరకాల పనులు వాటికి కావలసినవన్నీ సమకూర్చడం, అన్నీ ఎంతదాకా ఆర్థికవిషయంతో సరితూగుతాయో అని చూచుకునే ఆడది పదిమంది మంత్రులు వేరువేరుగా చేస్తున్న 'పోర్టుఫోలియో' లన్నింటిని ఒకతే చేయడం లేదంటారా ?

ఈ విషయం అనుకున్నప్పుడు ఓ అమ్మాయి గుర్తుకురావడం అసమంజసం కాదు. బాగా చదువుకుంది. పెళ్లి చేసుకుంది. భర్త పెద్ద ఆఫీసరు. పనివాళ్లకు కరువులేదు. ఇంట్లో అత్తగారు, ఆడపడుచులు ఉన్నారు. అత్తగారు 'హాయిగా పని చేయవే' అంటారు. భర్త చేయకూడదా అన్నదాని కిచ్చిన జవాబు — 'ఉద్యోగంచేసి సంపాదించి బతకాలని లేదు. ఇంటిపనులన్నీ హాయిగా చూచుకొని అందరికీ అన్నీ అమర్చి హాయిగా ఉండటం నా యిష్టం'' మంటుంది. దానిని 'కాదనకం' టుంది. 'ఎలాను ఉద్యోగాలు చేసి సంపాదించవలసిన బాధ కొందరి కుంది. కొందరికి ఆ ఆశ ఉంది. వారు పడే యిక్కట్లను చాలా చూస్తున్నాము' అది చాలంటుంది. దాని సంసారం చూస్తే హాయిగా ఉంటుంది. చదువుకున్నప్పుడు వచ్చిన సర్టిఫికెట్లకు తోడు అత్తగారు ఆడపడుచులు యిచ్చేవి మరికొన్ని !! అదృష్టం అంటే అది మరి !! ఇవి చూచి 'పద్మభూషణ' ఇచ్చేవారుంటే బాగుబాగు మరి !

ఇంతకీ కొంద రమ్మాయిలు ఇల్లు చక్కబెట్టుకోకపోడానికి కారణాలను ఆలోచిస్తే వారిని నిందించరాదనిపిస్తుంది. ఆ అమ్మాయికి (తెలిసిన) చిన్నప్పటినుండి ఇంట్లో అమ్మ అన్నీ సమకూర్చి ఏపని చేయనీయకుంటే (కొందరు బుద్ధిగా మందే పనులు నేర్పుతారనుకోండి) చాలా ముద్దుగా పెంచి చదివించి, ఏ లోటు లేకుండా పెద్దదాన్నిచేసి మూడు ముళ్ళు వేయించింది. అల్లుడిగారికి దేశంలో ఓ కొనలో ఉద్యోగం. ఇప్పుడు ఈ అమ్మాయికి తోడుగా, ముఖ్యంగా ఇంటిపనుల్లో సహాయంగా వెళ్లేవారు ? ఆయనగారికి అన్నీ అమర్చాలి భార్య స్వయంగా.' అమ్మాయికి చేయాలని ఆశ, కానీ చేయలేదు. నేర్చుకోవడం (మొదటినుండి) కొంచెము లోటవ. దీనికి ఎవరిని నిందించాలి ? ముద్దుచేసిన అమ్మగారినా ? ఇలా ఆవాలని చేయలేక మరి మరి అమ్మాయికి చేయకూడదని కాదుగాని, చేయలేదు ! తన సంసార సాగరాన్ని గురించి దీనంగా చెప్పుకుంటోంది. చాలా మంది అమ్మాయిలు నేర్చుకోవాలని ఉంటుంది కాని ఎలా? ఒకరోజులో రాదు. చదువుకున్న పిల్లకు పడుం వడ్డగడం అంటే కొంచెము కష్టము

కాబట్టి దానిని ఎగతాళిగా మాట్లాడేవారి సంగతేమిటి తప్పు వారి ?

గౌరవమే కాకుండా కొందరికి చదువుకున్న వాళ్ళముఖదా, దాని ఉపయోగం సంఘానికే ఉండాలని (ఇంటికి అక్కరలేదని) ఎంచి యిక ఇంటి విషయం పట్టించుకోరు ఇంట గెలిచి రచ్చ గెలవమన్న సామెతను మరచిపోతారు కాని చెప్పుకోదగ్గ కొంతమంది ఉన్నారు ఇంట్లో అన్నీ అందరికీ అమర్చి బైటపనులెన్నో చక్కదిద్దేవారు ఇంటిపని చేసుకుని బయటిపనులు చేసుకోవడం కష్టమే కాని పరాయివారి పని, దాని ఒత్తిడి కొంత ఎక్కువవల్ల, కొందరికి యింటి విషయా లకు సమయం ఉండదు అలాంటివారి విష యంలో బయటివారంతా ఆ వనితలను పొగడటం చాలా మామూలే కానీ ఇంట్లోవారు కొంచెము నొచ్చుకుంటారు అది తప్పే నంటా

మరికొందరికి ఇంటివిషయాలంటే చాలా ఓపిక, శ్రద్ధ ఉన్నాయి అంటే కారణం ఏమని పిస్తుందంటే — వారి చిన్నతనంలో వారు ఎప్పుడు నౌకర్ల చేతుల్లోనో యింట్లోని పెద్దవారి చేతులమీదుగానో పెరిగుంటారు కారణం — అప్పుడప్పుడే చదువుకున్న ఆడవారు ఉద్యోగాల లోనికి వెళ్ళడం (ఇది 25—30 ఏళ్ళ క్రింద చిన్నతనాలన్నమాట) ఇక అమ్మ యింట్లో ఉండటం అనేది అనుకోరాని విషయం పిల్లల్ని చూచుకునేవారు ఎవరో గాని అమ్మ కాదు అంద రికీ అన్నీ అమర్చిపెట్టే నౌకర్లు ఓపిక ఉన్న బామ్మలూ ఉండేవారుకారు దాంతో చిన్నప్పటి నుండి చాలామందిలో పెద్దదాన్నయి యిల్లు సంసారం ఉన్నప్పుడు ఇంట్లోనే ఉండి అన్నీ


చదువుకున్న అమ్మాయికి...

అమర్చి, పిల్లలకు అమ్మ కరువుకాకుండా ఉండా అనే నిర్ణయానికి వచ్చారంటా ఇక బయటి పను లెన్ని ఉన్నా ఎంత ఆకర్షణీయంగా ఉన్నా ఇల్లు వదలటం అంటే ఎప్పుడూ పడదు ఇల్లే వారికి ముఖ్యం ఇలాంటి నిర్ణయా లున్న అమ్మాయిలు నాకు బాగా తెలుసు వారి కాపురాలు ఎంతో కళకళలాడుతుంటవి

మరి ఇంటిపనులు చూచుకోవడం, దానిని చక్కదిద్దడానికి చాలా నూతనపద్ధతులను కాలేజీల లోనే నేర్పి ఈ రోజుల్లో ఇంటివిషయాలను చూచుకొని ఇంట్లో అన్ని సదుపాయాలు చేయడం ఒక ఫాషన్ క్రింద వచ్చేసింది ఫాషన్ అని కాబోలు చాలామంది మంచి యిల్లు అనిపించు కోవడం అనే గొప్పనిజాన్ని గుర్తించి, మరి కొందరు తమయింటిని గురించి తీసుకొంటున్న శ్రద్ధను పదిమందిలో చెప్పుకోదగ్గ విషయమని గమనించి చెప్పుకొని గర్విస్తున్నారు ఇది మంచి విషయమే ఏ కారణం అవుతేనేమి, ఓ సంసారం చక్కగా చదువుకున్న లక్ష్మివంటి యిల్లాలితో చూస్తే బాగుంది మంచి చెడ్డ ఎప్పుడు యింటినిగురించి బెంగపడే పూర్వపు యిల్లాళ్ళు ధర్మమనుకునేవారు దానిని పూర్తిచేయడానికి ఏమైనా బాధలుపడేవారు ఇప్పుడు సులువు 'ఫాషన్' అని దానికి ఎంతైనా చేస్తారు ఏదైనా కారణం చదువుకున్నఅమ్మాయి మరీ విస్రపోగడం లేదు నయమే

కొందరు ఒకేరకం యింటిపనులు రోజూ చేయడం అంటే విసుగంటారు ఎక్కడయినా ఒక పద్ధతి తీరు కావల్సిందేగా ? ఇంటిపనే ఒకే రకం పని అని నప్పదంటే ఆఫీసు టేబులు ముందు కూర్చొని దినము ఒకేరకమయినపనిని దానికి సంబంధించిన విషయాలే ఆలోచించడం అనేది లేదా ? అదెలా చేస్తారు ? ఇక కొందరికి ఇల్లు, పిల్లలు, పని అన్నీ యిష్టమే కాని గొప్ప వారు చదువుకున్నవారు గొప్పగా తిరుగుతూ నౌకర్ల మీదే ఆధారపడటం చూచి, తాము దురదృష్ట వంతులని ఎంచి, అందరాని పండుకుగాను, అన్నీ వదిలి ఉద్యోగాలు వెలగబెట్టాలంటారు ఇదోపిచ్చి!

ఒకటుంటే ఇంకొకటి లేదని ఎప్పుడూ నొచ్చుకొనే మన స్త్రీప్రపంచానికి ఎంతయినా ఆశ ఎక్కువేనంటా అందరూ ఉద్యోగాలు చేస్తే మొగవారు 'హాయిగా కాలుమీద కాలువేసుకొని కామిక్స్ చదువుకుంటాము మీరే సంపాదించండి' అనే కాలం దగ్గరవుతుందంటా ఆడదై పుట్టాక ఈ కాలంలో పాతకాలంలోని ఇక్కట్లపాలవవల సిన ఇబ్బంది లేదు హాయిగా చదువుకొని లోకం తీర్లను అర్థంచేసుకొని హాయిగా, భర్త, పిల్ల లకు అన్నీ అమర్చి చదువు ఆధారంగా మన తాతమ్మకాలంలోలాగా కాక భర్తకు అన్నివిష యాలలో చేదోడువాదోడుగా ఉండి చల్లగా ఉంటే వారిని చూచి ఆనందించడంతో ఆపక అలా ఉంటే ఎంత బాగుంటుంది ★





వనితా వాణి

అద్దెకొంపలూ–అగచాట్లూ

భారతిగారికి జరిగిన అనుభవాలే మాకు జరిగాయి అప్పుడు మాకు నెల్లూరు బదిలీ అయింది ఒక భాగంలో వున్నాము రెండో భాగంలో ఇంటి వాళ్ళు వుండేవారు ఆ ఇంటిఆయన గోడలకి మేకులు కొట్టనిచ్చేవాడుకాదు మా వారికి మందులడాంట్లో వది మాకు మందులతో "సీకేజి బిళ్ళలు వచ్చేవి అవి వాటిని మా బంట్రోతులు విప్పుతుంటే ఇంటాయన మేకులు కొడుతున్నామనుకొని మామీద దెబ్బలాడటానికి వచ్చేవాడు. వాటినిచూసి తెల్ల మొగం వేసేవాడు

ఎం హరియమ్మ (వైజాగ్)

* * *

అద్దె కొంపలలో చాలా బాధపడవలసి వస్తున్నది ఇక్కడ నేను అద్దె యింటిలోనే వుంటున్నాను మాయింటి యజమాని చాలా గట్టిమనిషి మేమున్న యింట్లో ఒక మునగమానుంది దాని కాయలు మేము కోయకూడదట మానునే వేరెవరికో అద్దెకిచ్చివేశారు మా కొక కాయకూడ యివ్వరు! ఇదెంత న్యాయమో చూడండి! అద్దెయిచ్చిన మాకు మానుమీద హక్కులేదు!

ఇ. పంకజం (పల్లిపట్టు)

* * *

ఈ అగచాట్లు మాకు యిక్కడ కొత్తకొంపల్లో కూడా వున్నాయి.

కరుణాకరం వెంకట సీతాలక్ష్మి (హిమ్‌గిరి)

* * *

వ్యాసం మొదటిలోనే వారు అద్దె కొంపలలో పడిన అగచాట్లు ముచ్చట్లు వ్యాసంగా రాస్తానని తెలియజేశారు కానీ వారుపడ్డ బాధలు వ్యాసం అవడు పైగా అవి వనితలకే మాత్రం ఉపయోగకరమైనవి కావు అద్దె కొంపలలో ఉండటంవల్ల ఎన్ని బాధలున్నయో ప్రతివారికి తెలుసు కానీ ప్రతివారికి సొంత యిల్లు ఉండదుకదా అందుచేత అద్దె యిచ్చుకోవాలి అగచాట్లు పడాలి కాని ఎవరుపడ్డ బాధలు వారి విధంగా పత్రికలో వ్యాసం మిషతో వ్రాస్తూ ఉంటే, ఏదో వ్రాశాము మా పేరు పడ్డది అంతే చాలు" అని వ్రాస్తున్నట్లు తోస్తున్నది చెప్పదలచుకుంటే మేము ఎన్నో బాధలు పడ్డాము కనుక నా సలహా ఏమంటే ఈవిధంగా స్వంత డబ్బా వాయించుకోకుండా వనితలకు ఉపయోగకరమైనవి చర్చనీయాంశములయినవి, వ్యాసాలుగా వ్రాస్తే మంచిది ఈవిధంగా వ్రాసాను ఏమీ అనుకోవద్దని భారతిగారికి ప్రార్థన

నావిలాల సుందరి (తిరుపతి)

* * *

అద్దెకొంపలు అగచాట్లు అన్న వ్యాసం అంతా బాగానేవుందిగాని చివరను 'అద్దె కొంపలలోవుండే ప్రతివారికి ఇటువంటి అనుభవాలు కలగడం సహజం అని వ్రాశారు.

కానీ మేము ఈ విషయంతో ఏకీభవించలేక పోతున్నాము అద్దెకుండేవారిలో కూడా ఇటువంటివారు కొంతమంది వుంటారన్న విషయం మనం మరచిపోకూడదు ఈ మాటను పూరాగా ఇంటివారిమీద వదిలివేయటం అసహజం ఇటువంటి వ్యాసములు వ్రాసేటప్పుడు కొంచెం ఆలోచించవలెను

టి పద్మ కామేశ్వరి (రామచంద్రపురం)

* * *

అందరు యజమాన్లూ అలానే వుంటారనడంలో అర్థంలేదు మేము కూడా చాలా అద్దె యిళ్ళలో ఉన్నాం కానీ మా కిటువంటివారు తటస్థించలేదు అద్దెయిళ్ళు మా స్వంతయిళ్ళలాగే వాడుకునేవాళ్ళం వాడుకుంటున్నాము కూడా ఈ విధ వ్రాసిన వ్యాసం నాకేమీ నచ్చలేదు వ్యాసం వ్రాస్తే నిజం అందులో వుండాలికానీ అతిశయోక్తిగా మాత్రం ఉండరాదని రచయిత్రులని కోరుతున్నాను

శ్రీమతి పి రత్నమాల (సోంపేట)

* * *

రచయిత్రి వ్రాసినట్లు ఏదో ఒక వస్తువు అరువు అంటూ పట్టుకువెళ్ళి ముందులోజా పట్టుకెళ్ళిన దాని ప్రసక్తి ఎత్తని స్వభావము గలవారికి ఈ వ్యాసము ఉపయోగపడునని మా అభిప్రాయము అదియునుగాక కొంతమంది (వారి విషయములు ఎవరును ప్రశ్నించకపోయినను) ప్రక్క ఇళ్ళలో విషయములమీద ఆసక్తి చూపుదురు

కె యస్ యం లక్ష్మి కె సరస్వతి (రాజమండ్రి)

* * *

వ్యాసము చదువుతుంటే బెజవాడలో మా పిన్నిగారిల్లు బాగా జ్ఞాపకము వచ్చింది నిజంగా మా పిన్ని ఆ యింటి పిల్లలతోనూ యింటావిడతోను నిత్యము ఎదుర్కొనే సమస్యలు కళ్ళకు కట్టినట్లు వ్రాశారు అద్దె కొంపలు రాను రాను అదో గతికొంపలుగా మారుతున్నవి

చాలివర్తి లలిత (విజయనగరం)

వృద్ధాప్యంలో కోరికలు

"వృద్ధాప్యంలో కోరికలు చదివాను బాగానే వుంది — కాని రచయిత్రి కొన్ని విషయాలను ప్రస్తావించలేదని తెలుస్తోంది కొంతమంది వృద్ధ స్త్రీలు పొరుగిళ్ళకుపోయి అవీ—యివీ మాట్లాడి తమ మనవరాళ్ళు కాఫీ రెండోసారి యివ్వలేదనో, తమ కిష్టమైంది పెట్టలేదనో చెబుతూ ఉంటారు. ఇంట్లోవాళ్ళతో తమ కోరికలు తెలుపుకొని యిష్టమైంది చెప్పి చేయించుకొనే సాహసంలేక అక్కడా యిక్కడా చెప్పుకునే అమ్మలనూ బామ్మలనూ నా అనుభవంలో చాలామందిని చూశాను రచయిత్రి చెప్పినట్లు వారి కోరికలను చిన్నవాళ్ళు తీర్చటం మంచిదే! కాని అలా చెప్పుకునే సాహసం లేక మనసులోనే తమ కోరికలను అణచుకునేవాళ్ళు లేకపోలేదు

చిమ్మపూడి సుకన్యాదేవి (తల్లంపాడు)

* * *

ప్రతి యింటిలోనూ బామ్మో అమ్మమ్మో, అత్తగారో ఎవరో ఒకరు ముసలివారు వుండడం సరిపోటి అలావుండడంకూడా చాలామంచిది అది నేను మనస్ఫూర్తిగా ఒప్పుకుంటాను కాని వారినిచూస్తే, మనకు కూడా ఆ వయసువస్తే అలాగేవుంటుందేమో అని అనిపిస్తుంది పెద్దవారౌతున్నకొద్దీ జిహ్వాచాపల్యం ఎక్కువవుతుందేమో మరి మనం ఏమైనా యిస్తే వద్దనడం మనం లేనప్పుడు అది తీసుకోవడం చాలామందికి అలవాటు అందుచేత పెద్దవారువుండి, చిన్నవారు చెడిపోకుండ చూడాలి అమ్మో నాగా లేకపోతేఎలాగే అనేవారుండాలి అని నా ప్రార్థన

పోలేటి రాజేశ్వరి (పార్వతీపురం)

కలతలు — కలహాలు

కలతలు—కలహాల ద్వారా జీవితాలు నాశనమౌతున్నాయే అనే ఆత్మ విమర్శన చేసుకునేవార్కైతే ఈ వ్యాసముద్వారా నేర్చుకోవచ్చు ప్రస్తుతము మా కుటుంబము కలహాలతోటే విభాగమైపోయింది. విభాగాలైనా కూడా కలహాల ద్వారా మనశ్శాంతి లేకుండా ఉంది ఇక మా భావిజీవితం ఏ ఘడియ, ఏ నిమిషము ఎలా పరిణమిస్తుందో తెలియదు

కోలా కమలారెడ్డి (తెంటచింతల)

* * *


కలతలూ—కలహాలు వ్యాసం ద్వారా సూర్యకుమారిగారు తెలిపిన అభిప్రాయాలు చాలా బాగున్నవి కానీ వాటిని ఆచరణలోకి తీసుకురావడంలోనే సఫలత ఉమ్మడి కుటుంబాలలో ఒకరి భావాలను ఒకరు పూర్తిగా అర్థం చేసుకొని పరిస్థితులనుబట్టి నడుచుకోవడం ఉత్తమం దీనికి పెద్ద చదువు సంస్కారం కావలసిన అవసరంలేదు ఎన్ని కుటుంబాలు శాంతి సౌఖ్యాలతో ఉండుటలేదు! అదంతా ఆ యా కుటుంబాలలోని వ్యక్తుల మనస్తత్వాల పై ఆధారపడిఉంటుంది


అంబటి దేవకి (అలహాబాదు)





డాక్టర్ రాజు


బొమ్మల కథ
దేవిక
18













జరిగినకథ

హాంబుర్గ్ నగరనివాసి ప్రొఫెసర్ లిడెన్ బ్రోక్ ఒక పాత గ్రంథం సంపాదిస్తాడు దానిలో ఒక త్వక్పత్రం దొరుకుతుంది

'ఆర్నె సాక్నుస్సెమ్' అనే ప్రాచీన శాస్త్రజ్ఞుడు, ఐస్‌లాండ్‌లో ఆరిపోయిన ఒక అగ్నిపర్వతం ముఖద్వారంలోనుంచి భూగర్భంలోనికివెళ్లినట్లు అంగులో వ్రాసి ఉంటుంది తమ్ముడు కొడుకు ఆక్సెల్ తో కలిసి ప్రొ॥ లిడెన్‌బ్రోక్ అక్కడికి ప్రయాణం కడతాడు వారు హాన్స్ అనే గైడ్ ను కుదుర్చుకుంటారు స్కార్టారిస్ శిఖరం దిగువన వారికి మూడు రంధ్రాలు కనిపిస్తాయి మధ్య రంధ్రంమీద స్కార్టారిస్ నీడ పడేవరకు కనిపెట్టుకొనిఉండి, నీడపడిన రోజున ఆరంధ్రంగుండా లోనికి దిగుతారు కొంత దూరం వెళ్లేసరికి వారికి రెండుదార్లు కనిపిస్తాయి తూర్పువైపు సొరంగం లోంచి పోగాపోగా ఆదారి ఒకచోట ఆగిపోతుంది పొరపాటు తెలుసుకుని వారు మళ్లీ రెండుదార్లు చీలినచోటకు తిరిగివెళ్లి, రెండవ సొరంగంలో ప్రయాణం కొనసాగిస్తారు కొంతదూరం వెళ్లిన తరువాత వారికి సముద్రం కనిపిస్తుంది హాన్స్ తయారుచేసిన చిన్న తెప్పలో ఆ సముద్రం అవతలి ఒడ్డుకు బయలుదేరుతారు ఆరు రోజులు ప్రయాణం చేసినా ఒడ్డు కనిపించదు రెండు పెద్ద జలచరాల పోరాటంచూచి వారు భయకంపితులవుతారు ఇంతలో పెద్ద తుపాను చెలరేగుతుంది నాలుగు రోజులపాటు ఎటు వెళుతున్నదో కూడా తెలియని నావ చివరకు తీరంమీద ఉన్న రాళ్ళనుఢీకొని ముక్కలవుతుంది

36

ఇక్కడితో 'సావలాగ' పూర్తి అవుతుంది— అదృష్టవశాత్తు తెప్ప విరిగిపోయినప్పుడు ఇది కొట్టుకుపోకుండా మిగిలినది ఇక నాకథ చెప్పటం తిరిగి ప్రారంభిస్తాను

తెప్ప తీరంమీద రాళ్లను ఢీ కొన్నప్పుడు ఏమయిందో చెప్పలేను అలలలోకి ఎగిరిపడ్డాను పదునయిన రాతిమొనలమీద నాశరీరం ముక్కలు ముక్కలుగా కోసుకుపోలేదంటే, చావు తప్పినదంటే, హాన్స్ బలమైన బాహువులు నన్ను సురక్షితంగా వెనుకకి లాగివెయ్యటంవల్లనే

సాహసికుడయిన ఈ అయిస్‌లాండర్ నన్ను అలలకు అందకుండా, వేడి ఇసుక అవతలకు ఎత్తుకు వెళ్లాడు మా పెదనాన్న ప్రక్కనే పడుకోపెట్టాడు


తునకలు తునకలయిపోయిన మా తెప్ప సామాను ఏదైనా మిగిలినదేమోనని అలలు తీవ్రంగా విరిగి


42—వ పేజీ చూడండి




నేను పాడమన్నప్పుడు
పాడి, పాడవద్దన్నప్పు
డు మానేసి .


నేను మాట్లాడమన్నప్పు
డు మాట్లాడి, మాట్లాడవద్దు
అన్నప్పుడు మానేసి, ఇలా నేను
చెప్పినట్లు చేసేవాళ్ళనే
నేను పెళ్లాడు తాను


ఐతే మీ
రేడియోని
పెళ్లి చేసు
కోండి ఇంచక్కా
క్షేత్తమాం పిల్లదా
సత్యమూర్తి



చివరి అధ్యాయం

గణపతిగారూ, శంకర్ ఇద్దరూ నవ్వు మొఖాల్తో మేడమెట్లు దిగివచ్చారు. సత్యవతీ, కేశవరావులు ఆతృత పట్టలేక, గణపతిగార్ని "అబ్బాయి ఒప్పుకున్నాడా?" అని అడిగారు. ఆయన చిరునవ్వు నవ్వి అవునన్నట్లు తలూపారు.

శంకర్ తల్లివద్దకు వచ్చి "నేను ఈ సంబంధం చేసుకుంటానమ్మా!" అన్నాడు. దంపతు లిద్దరి మొహాలు ఒక్కసారి వికసించాయి.

"హమ్మయ్యా! ఎన్నాళ్లకు నీ నోటినుంచి ఇటువంటిమాట విన్నానురా, తండ్రీ!" అన్నది సత్యవతి.

ఆ తల్లీ కొడుకుల్ని చూసి నవ్వుతూ గణపతి గారు, "మరి ముహూర్తం ఎప్పుడు పెట్టిస్తారు?" అని అడిగారు.

40—వ పేజీ చూడండి

(గత సంచిక తరువాయి)

ఇంటికివచ్చిన ధర్మారావు ఆరాత్రి తనకీ, రామారావుకీ జరిగిన సంభాషణను మననంచేసుకో వారంభించాడు జన్మశత్రువైన రామారావు ప్రవర్తన అతనికి ఆశ్చర్యాన్నీ, అనుమానాన్నీ కలిగించాయి తెరవెనుక ఏమైనా సంఘటన లున్నాయేమో అని ఆలోచిస్తూ పడుకున్నాడు

మర్నాడు రామారావు ధర్మారావుని అసలు కలవనేలేదు మూడోనాడు తెల్లారేసరికల్లా అతని కారు వచ్చి ధర్మారావు యింటిముందు ఆగింది రామారావు హడావుడిగా, కారులోంచి దిగి, లోపలకువస్తూ, "ఊం—నీకోసం స్పేషను కెళ్ళాను—ముఖ్యమైనంటుగా మా ఫ్యాక్టరీ కోసారి రావాలి—ఊం—పద— చాలా అర్జంటు" అన్నాడు గాభరాగా ధర్మారావు నించున్న చోటునుంచి అంగుళంకూడా కదల్లేదు. 'తెర యిప్పుడిప్పుడే తొలుగుతోంది' అను కున్నాడు.

"ఊం పద—ఏవి టాలస్యం—టోపీయేనా—అదిగో కొక్కెన్నుంది—పద మరి నీకోసం పడిగట్టుకుని వచ్చి చెప్తే వచ్చాను హబ్బబ్బ—వెధవల్ని—నాకు—[illegible] దడదడలాడుతోంది" అన్నాడు గుండెమీద [illegible] రాసుకుంటూ.

"అదృశే—ఎందుకు" అంటూ ధర్మారావు కుర్చీలో కూర్చున్నాడు

"[illegible]—పదవయ్యా రావ్వుడా అంటూ కూర్చుంటా వేమిటయ్యా కావుడా—[illegible] చెప్తా" అన్నాడు

"చెప్తేగాని రాలేను—రాను" అన్నాడు ధర్మారావు ముక్తసరిగా.

"అదే—దార్లో చె........"

"తప్పు—గాని రాను........"

"[illegible]—అయితే విను—మా ఫ్యాక్టరీలో రంగడు అనే ఓ వెధవున్నాడు [illegible] [illegible] కట్టుకుని [illegible] [illegible] [illegible] కుంటాడు. [illegible], ఏదో [illegible] [illegible] [illegible] [illegible] — అది [illegible] మళ్ళీ ప్రారం భిస్తాడు. రాత్రి రాత్రి—[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గొడవ—[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]—[illegible] [illegible] [illegible]—[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కొట్టు — [illegible] [illegible] [illegible] [illegible]—[illegible] [illegible] [illegible] [illegible]—[illegible] [illegible] [illegible]—[illegible] [illegible] పద" అన్నాడు.

ధర్మారావు గొంతు సవరించుకున్నాడు.

"మిస్టర్ రామారావ్—నేను [illegible] ఉద్యోగిని, కాని, ఎవరి చేతిలోనూ కీలుబొమ్మని కాను! [illegible] నీవంగతి నాకు పూర్తిగా తెలుసు—నా సంగతి నీకూ తెలుసు—అంత తెలిసీ యిలా అడగడం తెలివి తక్కువని నీకు తెలియదనుకుంటాను—నువ్వు వెళ్ళచ్చు" అన్నాడు. అతని కళ్ళు [illegible] ఎఱ్ఱబడ్డాయి అతని [illegible] [illegible] రామారావు కళ్ళు కూడా ఎఱ్ఱబడ్డాయి

"అయితే రావన్నమాటేనా!" అన్నాడు తీవ్రంగా.

"రాను!"

"నిన్ను రమ్మంటున్నది—వెనకటి నారాయణ కాదు—రావూ బహద్దురు రామారావు—తెలుసా"

"తెలుసు—నేను రాను"

"ఐ"—ఎంత పొగరు నీకు—చింతచ్చినా పన్లే—నిన్నే" అంటూ రామారావు విసవిసా వెళ్ళి పోయాడు

*　　　*　　　*

ధర్మారావు రామారావు వెళ్ళిపోయాక కుర్చీలోంచి లేచాడు "హు—నా సర్వనాశనానికి కారకుడు—యింకా వీడికి చెయ్యాలట—రాస్కెల్—[illegible] చేస్తా" అంటూ [illegible] టోపీ నెత్తిన తగిలించు కుని, మోటారుసైకిలు ఎక్కి బయలుదేరాడు

ఆఫీసుకు చేరుకునేసరికల్లా [illegible] ఎదురొచ్చి, "సార్, రావూబహద్దురు రామారావుగారి ఫ్యాక్టరీలో [illegible]—మిమ్మల్ని [illegible] చెప్పివెళ్ళారు" అన్నాడు.

"[illegible] లేదు—[illegible] లేదు. [illegible] [illegible] కాదుగా!" అన్నాడు ధర్మారావు కుర్చీలో కూర్చుంటూ.

"[illegible] [illegible]—[illegible]—[illegible] [illegible] రమ్మన్నారు" అన్నాడు శంకర్ [illegible] [illegible].

"[illegible] లేదు [illegible] లేదు [illegible] [illegible] [illegible]—[illegible] [illegible], నేను [illegible], [illegible] [illegible] [illegible] [illegible]" అన్నాడు ధర్మారావు [illegible].

"సరి, [illegible]" అంటూ శంకర్ తన [illegible] [illegible]. రావూబహద్దురు రామారావుగార్ని [illegible] ధర్మారావు కుర్చీలో కూర్చున్నాడు. శంకర్ [illegible] [illegible] [illegible] ధర్మారావు [illegible] [illegible] [illegible], "[illegible] [illegible] [illegible]" అన్నాడు, [illegible] [illegible] [illegible], ధర్మారావు [illegible] [illegible] [illegible]. అతనికేసి చూసి, "[illegible] [illegible]! [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible]!" అన్నాడు. శంకర్ తన [illegible] ఎదురు తిరిగినందువల్ల గుంభనగా [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] [illegible], [illegible] మనిషి వచ్చి, "[illegible] [illegible] [illegible] [illegible] సార్—[illegible] [illegible] [illegible]" అన్నాడు ధర్మారావు [illegible] [illegible], "[illegible] [illegible], నిజమో కాదు, [illegible] [illegible] [illegible]" అన్నాడు [illegible]. [illegible] [illegible] శంకర్ [illegible] వేలేసుకో [illegible]. [illegible] [illegible] కబురు రాలేదు [illegible] [illegible] [illegible] ధర్మారావు యింటికి చేరుకున్నాడు.

*　　　*　　　*

[illegible] రాత్రి [illegible] [illegible] [illegible] [illegible] రాత్రు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ధర్మారావు [illegible] [illegible] [illegible] తర్కశంగా మెది [illegible] "[illegible] [illegible]" అన్న భీముని మాటలు గుర్తుకువచ్చాయి. [illegible]సార్లు పళ్ళు పటపటలాడించాడు [illegible] అదే నాటిరాత్రి అతను కర్తవ్యం ఆలోచించి, దానికి ఒక మార్గంగా చిత్రించాడు.

నాటిరాత్రి ధర్మారావు యింట్లో చోరుడు జొరపడ్డాడు. [illegible] ముందే పసిగట్టడం వల్ల ధర్మారావు మెలకువతో, [illegible], అతన్ని నేర్పుగా పట్టుకున్నాడు.

"ఎవరు నువ్వు?" అన్నాడు గద్దించి

"నాకు తెలియదు" అన్నాడా [illegible]. వెనువెంట, "బాబూ, నన్ను క్షమించండి" అంటూ అతని పొట్టలో బలంగాతన్ని పారిపోయాడు అసలే కాన్సరు వ్యాధితో బాధపడుతున్న ధర్మారావు కా దెబ్బ గొడ్డలిపెట్టయి విలవిల్లాడిపోయాడు.

తెల్లారకుండానే, యీ వార్త వూరు వూరంతా పాక్కిపోయింది ధర్మారావు ఆ మర్నాడు శలవుపెట్టి, కర్తవ్యం ఆలోచింపసాగాడు గత సంఘటనలను తలచుకొన్నకొద్దీ, అతని మనస్సు ప్రతీకారాగ్నితో భగభగలాడసాగింది దానికి ఆజ్యం పోసినట్టు ఆరాత్రి అతనిమీద మరో హత్యా విఫలప్రయత్నం జరిగింది

*　　　*　　　*

ఇలా యింకో రాత్రి అయ్యి తెల్లవారింది ధర్మారావు చక చకా కాలకృత్యాలు తీర్చుకుని, మోటారుసైకిలుఎక్కి నప్రున రామారావుయింటికి వెళ్ళాడు. మేడమీదనుంచి, లోపలకొస్తున్న ధర్మారావుని చూసి, రామారావు ఆశ్చర్యపోయి, తేరుకుంటూ, మెట్లుదిగి, అతనికి ఎదురుగావెళ్ళి, "ఆ—ఆ—[illegible]—కూర్చో—నేనే ఒద్దామంటే కుదరటం లేదు. ఈ గొడవల్తో—ఏప్టి—విశేషాలు" అంటూ సోఫాలో కూర్చున్నాడు ధర్మారావు వేరే సోఫాలో కూర్చుంటూ, "ఆ, ఏ వున్నాయి, విశేషాలు, ఏవన్నా వుందామని వచ్చాను" అన్నాడు అతనికేసి తీక్షణంగా చూస్తూ.

"[illegible]—అన్నట్టు మొన్నీమధ్య నీమీద ఏదో హత్యాప్రయత్నం జరిగినట్టు విన్నాను—ఎవడా [illegible]" అన్నాడు రామారావు ధర్మారావు చిన్నగా నవ్వాడు.

"[illegible]—ఎవడో తెలీదుగానీ, ఆ ఘోలు ఏ [illegible] పంపితే వచ్చాడో తెలుసు" అన్నాడు

"[illegible]" అన్నాడు రామారావు అంతకన్నా [illegible] [illegible]

"అన్నట్టు—నీ ప్రోగ్రాం ఏవిటి?" అన్నాడు ధర్మారావు [illegible] నించుంటూ

"[illegible] ప్రోగ్రామేవిటి? — పదింటికి మిల్లుకు [illegible]......"

"అదికాదు—యీ రాత్రికి ఎవర్ని పంపుతావు [illegible]" అన్నాడు ధర్మారావు నిశితంగా చూస్తూ.

"[illegible]—పంపడవేవిటి" అన్నాడు రామారావు తాడిఎత్తున లేచి నిలబడుతూ.

"కూర్చో [illegible]—[illegible] [illegible]—అసలే రక్తపు పోటు[illegible] [illegible] [illegible]" అన్నాడు ధర్మారావు [illegible] కూర్చుంటూ. రామారావుకూడా యాంత్రికంగా కూర్చున్నాడు

"ఆ — విను" అంటూ ధర్మారావు ప్రారంభించాడు

"—మొన్న మనిషి, ఆటు మొన్న యింకోటి, తర్వాత పామూ, కుక్కా, తేలూ, జెర్రీ, ఎలకా, యివన్నీ పంపి నాప్రాణం తీద్దామని ప్రయత్నం చేస్తున్నది నువ్వని నాకు తెలియదనుకుంటావనుకోలేదు ఇక పోతే—నేను ఓ విషయం చెప్పడానికి వచ్చా—ఆగు—మధ్యలో మాట్లాడక—నాకు తిక్క రేగిందంటే—రే పీపాటికి జైల్లో వుంటావు తర్వాత ఎక్కడుంటావో నాకన్నా నీకే ఎక్కువ తెలుసు—జాగ్రత్తగా వుండు ." అన్నాడు కోపాన్ని అణుచుకుంటూ

—38వ పేజీ చూడండి





దైవజ్ఞపాతూరి శ్రీరామమూర్తి

30-3-1962 శుక్రవారము మొదలు 5-4-1962 గురువారము వరకు

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ఒక సమయంలో ఉన్న ఉత్సాహం మరొక సమయంలో కనుపించదు మీ మాటను పదిమందీ సందేహించదగిన స్థితి వస్తుంది ధన విషయంలో ఇబ్బంది రాదు. ఆరంభించిన పనులు మాత్రం చురుకుగా కొనసాగకపోవటంవల్ల చిక్కులను ఎదుర్కొనవలసి వస్తుంది. వ్యవహారాలలో చివరి సమయంలో అనుకూలత కలుగుతుంది బంధువులతోగాని, స్నేహితులతోగాని తగాదాలు వచ్చే అవకాశా లున్నవి. ప్రయాణాలు అనుకూలిస్తవి. కుటుంబంలో శుభ సంతోషాలు నెరవేరుతవి. ముందు ముందు మీ అభివృద్ధికి సంబంధించిన వార్తలు తెలుస్తవి. పరోపకార కార్యాలలో వాతావరణం ఎదురు తిరగకుండా చూచుకొండి. 4, 5 తేదులలో ఖర్చులు, శుభవార్త.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

అందరికీ అన్ని సలహాలు చెబుతారు కాని, స్వవిషయంలో శ్రద్ధ వహించలేకపోతారు. వ్యవహార నిర్ణయాలలో మీకు రావలసిన ఫలితం సరిగా రాకపోవచ్చు. వృత్తి, ఉద్యోగాలలో హోదా పెరుగుతుంది. శుభ కార్యాల సందర్భంలో అంచనాకు మించి ఖర్చు చేస్తారు వారం రెండవ భాగంలో వచ్చే వార్తలు కొంత ఆందోళనను కలిగిస్తవి కాని, దైవానుగ్రహంవల్ల వెంటనే సర్దుకోగలుగుతారు. ఇతరుల

గ్రహస్థితి

మేషంలో శుక్రుడు, కర్కాటకంలో రాహువు, మకరంలో శని, కేతువులు, కుంభంలో అంగారక, గురువులు, కుంభ, మీనాలలో బుధుడు, మీనంలో సూర్యుడు, ధనుర్మకర, కుంభ, మీన, మేషాలలో చంద్రుడు

కార్యభారం మీపైన పడుతుంది సంఘ కార్యాలలో తటస్థభావంతో మసలుకొని గౌరవం పొందగలుగుతారు ఈ వారం మొత్తంమీద అన్ని పనులలోను విజయము, శ్రమ తప్పదు అయితే చిక్కు ఏమీ ఉండదు వారం మధ్యలో వస్తువులుపోయే అవకాశా లున్నవి 30, 31 తేదులలో విలువగల వస్తువులు కొంటారు. పెద్ద మనుష్యులతో అభిప్రాయ భేదాలు

* * *

మిధునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా)

ప్రస్తుతం బాహ్య విషయాలలో అన్ని విధాలా ప్రశాంతత గోచరిస్తుంది మంచి మనుష్యులతో చేరగలుగుతారు ఎవరితో ఏమాట మాట్లాడినా మెప్పుదల పొందగలుగుతారు ఖర్చుల విషయంలో జాగ్రత్త వహించటం అవసరం మీ ఆరోగ్యం సరిగా ఉండదు. శైత్య, ఉష్ణ, ప్రకోపాలవల్ల బాధ కలుగుతుంది. మీకు న్యాయంగా రావలసిన ఫలితం సకాలంలో అందకపోవటంవల్ల పేచీలు పడవలసిన అవసరం కలుగుతుంది ఈ సమయంలో బంధు మిత్రులకన్నా, క్రొత్తవారి చేరికవల్ల మీ కార్యక్రమాలు సులభంగా పూర్తి అవుతవి అధికారులతో పరిచయం సంపాదిస్తారు విద్యా, వినోద కార్యక్రమాలలో ఉత్సాహము, గౌరవలాభము ఉంటవి కుటుంబంలో మీరు అనుకున్నంత ప్రశాంతత కనుపించదు 1, 2 తేదులలో విసుగుదల, విశేష శ్రమతో కార్యసాధన, లాభవార్తలు

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ఇతరులదృష్టిలో మీరు గొప్పగా కనుపించగలరు అయితే ఒకరికి చెప్పలేని సమస్యలు కొన్ని మిమ్ములను చుట్టుకొంటవి వృత్తికి సంబంధించిన కార్యక్రమాలు చివరివరకు అసంపూర్తిగా నిలచిపోయే అవకాశా లున్నవి కొన్ని సమయాలలో నలుగురినీ, ఒక దారికి తీసుకొనివచ్చి, ఒక వ్యవహారం పూర్తి చేయవలసిన అవసరం కలుగుతుంది ఇంతా శ్రమపడినా, మీకు ప్రత్యేకమైన ప్రయోజనం మాత్రం ఏమీ ఉండదు సాధారణంగా అపవాదులు రాకుండా చూచుకొనటం అవసరం కుటుంబంలో విలువగల వస్తువులు కొంటారు శుభ పుణ్య కార్యాలలో పాల్గొంటారు వాహనాలు ఎక్కటం, ఆయుధాలకు సంబంధించిన పనులు మొదలయినవాటిలో జాగ్రత్తగా ఉండండి ఆదాయం మామూలుగా ఉంటుంది అప్పులు ఈయటం, తీసుకొనటం ఈ విషయాలలో ముందు జాగ్రత్త అవసరం. 4, 5 తేదులలో ఆదాయవృద్ధి, బంధువులవల్ల మంచి శుభవార్తలు.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

మీ శక్తి, సామర్థ్యాలకు పరీక్షా సమయం చిన్న చిన్న వ్యవహారాలలో కూడా ప్రతిబంధకాలు ఎదురుపడుతుంటవి ప్రసంగాలలో నిగ్రహం చూపటం అవసరం ఎప్పటికప్పుడు మానసిక ఆందోళనలకు కారణాలు ఏర్పడుతుంటవి ఆర్థికస్థితిలో అభివృద్ధి కనుపించదు కాని, మీ అవసరాలకు తగినంతవరకు లభిస్తుంది గత వారంకన్నా మీ ఆరోగ్యం బాగుంటుంది బాహ్య విషయాలలో ఎక్కువ కలుగజేసుకొనటానికి అవకాశాలు కుదరకపోవచ్చు. వృత్తివ్యాపారాలలో పరిశ్రమ అధికం వారాంతంలో

మీకు స్వయంగా నెరవేర్చవలసిన పనులలో శ్రమ హెచ్చు రాగలవు ఆదాయం పెరుగుతుంది క్రొత్త పనులకు, అధికారులతో సంప్రదింపులకు అనుకూలం 1, 2 తేదులలో ఇతరులతో పోటీ, శుభవార్తలు, అధిక శ్రమ

* * *

కన్య:

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

మీ మాటకు, మీ కార్యక్రమాలకు నలుగురిలో ప్రాధాన్యత లభిస్తుంది మీకు, మీ మిత్రులకు మధ్య విరోధాలను రేకెత్తించేవారు ఉంటారు ముందు జాగ్రత్త అవసరం సంచారము, దేహ శ్రమ అధికం అవుతవి కోర్టు కచేరీలలో మీకు అనుకూలత లభిస్తుంది ఇతరులవద్దనుంచి రావలసిన ధనం వస్తుంది మీ వృత్తి, ఉద్యోగాలలో గౌరవము, మనశ్శాంతి లభిస్తవి. స్నేహితులవల్ల మీరు అనుకునే విధంగా సహాయం అందే సమయంకాదు పడమర దిక్కునుంచి లాభవార్తలు తెలుస్తవి గొప్పవారి స్నేహం సంపాదిస్తారు కుటుంబంలోనివారికి అనారోగ్యం చేస్తుంది ముందు ముందు జరుగవలసిన కార్యక్రమాలను గురించి ఆరంభ సన్నాహాలు జరుగుతవి 2, 3 తేదులలో శీర్షకోశ బాధ, వస్తు నష్టము

* * *

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

గ్రహబలం అనుకూలంగా ఉన్నది గౌరవంతో పాటు, ఆదాయం కూడా క్రమంగా పెరుగుతుంది వృత్తిలో చాలాకాలంగా చేయదలచుకున్న మార్పులు ప్రస్తుతం కలిసివస్తవి అన్ని విధాలా సుఖము, సంతోషము పొందగలుగుతారు మీవల్ల ఉపకారం పొంది, మిమ్ములను గౌరవిస్తున్నవారే అకస్మాత్తుగా వ్యతిరేకభావాన్ని ప్రదర్శించే అవకాశాలున్నవి విలాస, వినోద కార్యక్రమాల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి గొప్పగా లాభిస్తవని ఎదురు చూచిన వ్యవహారాలలో సామాన్య ఫలితం మాత్రమే లభిస్తుంది భాగస్తులతో కలసి చేయు వ్యాపారాలలో అనుకూలత, క్రమంగా అభివృద్ధి ఉంటవి సంఘ కార్యాలలో సంతృప్తి తక్కువ ప్రయాణాలు చేస్తారు 4, 5 తేదులలో నిరుత్సాహము, కార్యభారం అధికం, స్వల్పలాభం

* * *

వృశ్చికం:

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

వృత్తి, ఉద్యోగాలలో ప్రోత్సాహకరమైన కాలం వ్యవహారంలో ప్రవేశించినా, తోటివారి ప్రోత్సాహం లభిస్తుంది మొదట డబ్బుకు ఇబ్బంది పడవలసినట్లు కనుపిస్తుంది అయితే దైవానుగ్రహం వల్ల సులభంగా కార్యం ఫలిస్తుంది మీ ఆరోగ్యంలో మార్పు రాదగిన సమయం ఆహార విహారాలలో జాగ్రత్తగా ఉండండి ఒకటి రెండు సందర్భాలలో స్నేహితులతో నిష్కర్షగా మాట్లాడవలసి వస్తుంది చాలాకాలంగా చేస్తున్న శుభ కార్య ప్రయత్నాలకు ఒక రూపం వస్తుంది విద్యార్థులకు శ్రద్ధాసక్తులు బాగుంటవి ఇనుము, యంత్రాలు మొదలయిన వ్యాపారస్తులకు లాభదాయకమైన సమయం అధికారులను కలుసుకొనతగిన సూచన లున్నవి 30, 31 తేదులలో శుభవార్తలు, వ్యవహార జయం

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

చేసినపని కనుపించదు, విశ్రాంతి తీసుకొన్నామనే సంతృప్తి తోచదు ఎప్పటికప్పుడు మిమ్ములను ప్రోత్సహించి, కార్యరంగంలో ప్రవేశపెట్టిన స్నేహితులు చల్లగా తప్పుకుంటూ ఉంటారు. కొనసాగించవలసిన భారం మీరే వహించవలసి వస్తుంది కలహాలు రాగల అవకాశాలు ఏర్పడి చల్లగా తొలగిపోతవి బంధువర్గంలో మంచిపేరు లభిస్తుంది పుణ్యకార్యాలు, కాలక్షేపాలు మొదలయిన వాటిలో పాల్గొంటారు ప్రస్తుత ధనాదాయ పరిస్థితుల ననుసరించి ఇంతకుముందు ఇతరులకు చెప్పిన మాటను మార్చుకొనవలసి వస్తుంది దూర ప్రయాణాలు చేయవలసివస్తుంది వారాంతంలో ఆప్తమిత్రులతో అభిప్రాయభేదాలు వస్తవి పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి 31, 1, 2 తేదులలో కార్యానుకూలము, లాభవార్తలు

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

వృత్తి, ఉద్యోగాలలోను, కోర్టు వ్యవహార విషయాలలోనూ అనుకూలమైన కాలం విశేషంగా ధనం పెట్టుబడి పెట్టవలసిన అవసరం కలుగుతుంది ముఖ్యంగా మీ మాటకు విలువ లభిస్తుంది శ్రమను సహించి, కార్యం సాధించుకొనగలుగుతారు స్వశక్తి మీదనే ఆధారపడి వాగ్దానాలను చెల్లించుకొంటారు వారం రెండవ భాగంలో ఉత్తర దిక్కునుంచి ప్రోత్సాహకరమైన వార్తలు తెలుస్తవి బంధువులతోగాని, మిత్రులతోగాని మీ పరిస్థితులలోని లోటుపాట్లను గురించి ప్రసంగించ తగిన సమయంకాదు పదిమందికి సంబంధించిన పనులలో పెద్దగా ఐక్యం పెట్టుకొనవద్దు విలువగల వస్తువులు కొంటారు జాగ్రత్తగా వుండాలని అనుకొంటూ ఉంటారు కాని, అకస్మాత్తుగా తప్పులు దొర్లగల అవకాశాలున్నవి 1, 2, తేదులలో ధనలాభం, అధికారులవల్ల అనుకూలత, శుభవార్తలు

* * *

ఈ వారము ధరలు

బంగారుధర కొంచెం మందీ వచ్చి, నిలుస్తుంది వారాంతంలో అకస్మాత్తుగా పెరిగే అవకాశాలున్నవి వెండిధరలో పెద్ద మార్పులు కనుపించవు. ధాన్యంధరతగ్గగల అవకాశాలున్నవి. బెల్లము, చింతపండు ధరలు పెరుగుదలలో నిలుస్తవి వేరుశనగనూనెధర తగ్గుతుంది నూవులధర వారం ఆరంభంలో పెరిగి చివరలో తగ్గేటట్లు తోస్తుంది గోధుమలకు, మినుములకు ధర తగ్గుతుంది ధనియాలకు పెరిగి వెంటనే మందీ వస్తుంది

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ప్రశాంతంగా పని జరిగే సమయంకాదు అట్టహాసం విశేషంగా ఉంటుంది డబ్బు కూడా ఎక్కువగా ఖర్చుపెట్టి, కార్యసిద్ధి పొందుతారు సంఘంలో గౌరవస్థానం లభిస్తుంది సాహస కార్యాలలో ఆరంభంలో పోటీ కనుపిస్తుంది కాని, చివరకు సంతృప్తికరమైన ఫలితం లభిస్తుంది పెద్దమనుష్యులతో కలహప్రసంగాలు రాగల సమయం ఆదాయం క్రమక్రమంగా పెరుగుతుంది పిల్లలమూలంగా ఆనందము, ఉత్సాహము లభిస్తవి రావలసిన డబ్బు నిమిత్తం శ్రమపడవలసి వస్తుంది ఈ వారం శుభ సంతోషాల అనే పేరుతో మితిమీరిన వ్యయం కనుపిస్తుంది. వాహనాలు, యంత్రాలు మొదలయిన వాటికి పెట్టుబడి పెట్టవలసి వస్తుంది 30, 31 తేదులలో సంచారం ఇతరులవల్లమాట వస్తుందనే ఆందోళన, స్వల్ప ఫలితం.


* * *


మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ భాద్ర, రేవతి)

మనస్సులోని మాటను బయటపెట్టలేక బాధ పడతారు దైవానుగ్రహంవల్ల వ్యతిరేకం ఏమీ కలుగదు అయినా, సందేహాలు బాధిస్తవి రాజకీయాలలోనూ, పరోపకార కార్యాలలోనూ మీ ప్రయత్నాలు జయప్రదంగా సాగుతవి ప్రయాణాలు చేయవలసి వస్తుంది మీ అవకాశం చూచుకొనకుండా ముందు మాట చెప్పటంవల్ల చిక్కులను ఎదుర్కొంటారు సమయంలో ఉద్రేకమును నిగ్రహించుకొన లేకపోవటంవల్ల తరువాత ఆందోళన పడతారు. వారం రెండవ భాగంలో అధికారుల ఆదరం లభిస్తుంది కుటుంబంలో ప్రశాంతత తగ్గుతుంది ధన విషయంలో ధారాళంగా ప్రవర్తించతగిన సమయం కాదు 4, 5 తేదులలో మానసిక ఆందోళన, దుర్మతంతో మోసం చేసేవారుంటారు. ★

ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రకటనలు
మీ వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతాయి





రచనా చమత్కృతి

ఎండకాస్తోంది...
వేడి ఎండ!
నల్లని తారు రోడ్డు.
వేడిగా ....

అతను ఆగాడు. సూర్య రశ్మి తీవ్రతకు ముఖం చిట్లించాడు, కళ్ళకు చెయ్యి అడ్డం పెట్టుకున్నాడు.
చూశాడు, రెండు వైపులా!
ఒక కారు వెళ్ళింది......
ఆతర్వాత గంట మోగుతూ ఒక సైకిలు....
ఒక రిక్షా.....
కుక్క....
రోడ్డు దాటాడు. దృఢంగా అడుగులు వేస్తూ ముందుకి వెళ్ళిపోయాడు. ఇటూ అటూ చూడలేదు. ముందుకి సాగిపోయాడు.

ఎక్కడికో....
రోడ్డవతలున్న కిళ్ళీ కొట్టుకి. సోడా తాగటానికి......

[ఒక అసంపూర్ణ నవలారాజమునుంచి]

* * *

రైలు పెట్టె

రైలుపెట్టె పెద్ద అక్షయపాత్ర
పుష్పకవిమానం దాని మారుపేరు
కోర్చోవలసిన దిరవై ఎనిమిది
కూర్చుంటారందులో అరవై ఎనిమిది
లేనే లేదు దానికి ఓవర్ లోడు
ఎంతమం దెక్కినా ఉంటుంది
ఇంకొకడికి సీటు అందులో...

జి. జి. కె. (గుంటూరు)

* * *

పరాజితులు

సోమరికన్నులు కాంచేదేమిటి?
మసాలదోసె
బాదంహల్వా
చదివిన గుండెలనదిమేదేమిటి?
ఆగడప, ఈగడప
ఉద్యోగం, సద్యోగం!
విసిగిన విద్యార్థుల పిలిచేదెవ్వరు?
ఇంగ్లీషు, ఎకానమిక్స్
బాటనీ, జూఆలజీ!

"సుభా" (తిరుపతి)

* * *

చలికాలం

చలిబాధ కొరుకుచున్నది
కలికాలము గాంచవయ్య కరుణామూర్తి
బలిగాంచిరి యెందరయా!
ఇల ఇంధనమున్న నేమి యీశా బ్రోవా!

కొమాండూరి పద్మావతి (చిత్తూరు)

* * *



టైప్ రైటర్ తో వేసిన చిత్రం. చిత్రకారుడు: వి. గోపాలకృష్ణ, (విశాఖపట్టణం)

తలెత్తి చూచాను. చుట్టూరా గుట్టలు. వాటికి దూరంగా చాలామైళ్ళ కవరల నీలంగా ఆరావళి పర్వత సమూహం.......మాడుపగిలే మండుటెండ టోపీలోంచి బుర్ర కరిగించేస్తుంది. కాళ్ళూ, పదములూ, అరచేయీ చెమటలో నానిపోయాయి. బుద్ధిలేక, ఇందులో దిగాననిపించింది. మంచి జీతం, భవిష్యత్తు అని ఆలోచించానే కాని, ఈ పాడుకొండల్లో కొండనా, గుట్టనా పడి దొరికిన రాయల్లా ఏరుకుంటూ ఏడవ్వాల్సొస్తుందని అనుకోలేదు. ఏదీ జియోలాజీ అంటే అది ఎం. ఎస్. సీ.తో అయిపోక, ఈ "ప్రాస్పెక్టింగ్"తో పీకలకు వచ్చింది.

"వాటర్‌బాటిల్' చూచాను. ఫ్లాస్కులోంచి లోపలికి వేడి ఎక్కింది. కళ్ళు మూసుకుపోతున్నాయి. చేతిలోవిచిన్న 'గైగర్—ముల్లర్ కౌంటర్' టన్నుబరువు తోచింది.

అటూ ఇటూ చూచాను. చిన్నబండ కన్పించింది. ఊపిరి తీసుకుందామని కూలబడ్డాను. సంచీ పక్కన వుంచి, సుత్తి, చేతికి తొడుక్కున్న మేజోళ్ళ అవతల వుంచాను.

"రాజస్థాన్ ఎండలు నీకు తెలిసనుకుంటాను. వడదెబ్బకు నీలాంటి యువకులు చాలామంది పడిపోయారు. యురేనియం అటుంచి, ప్రాణాలకే ముప్పు" అన్న ఫీల్డ్ ఆఫీసర్ అద్వాని మాటలు జ్ఞాపకం వచ్చాయి.

జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో ప్రాస్పెక్టింగ్ జియాలజిస్టుగా సెలక్టయి, రాజస్థాన్‌లోని కొండల్లో యురేనియంకు సంబంధించిన కొన్ని రేడియో ధార్మిక ఖనిజాలకోసం బయలుదేరాను నేను. తోడు వచ్చే సింగు ఆరోజే భట్టాచార్యాతో జబ్బు పడడంతో ఒంటిగా, బయలుదేరాల్సొచ్చింది. భదవయ్యేలోగా పని కానిచ్చి, మార్చికంతా రిపోర్ట్సు పంపి, ఊరికిపోదామని ప్లానువేశాను. అది ఇలా అయింది. పాంటు వెనుక జేబీలోంచి ఉత్తరం తీసిచూచాను. సగం తడిసి పోయింది. పంచభూతాల మధ్య నట్టెండలో మండుతూన్న నాకు ఉత్తరం చూడగానే రాజ్‌మహల్‌లో మజ్జిగ తాగినట్టు తోచింది.

"మీరు మార్చి మొదటివారంలో వస్తారని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నాను.. ..మార్చి అంతా మిమ్మల్ని చూస్తూ, ధైర్యంగా పరీక్షలు వ్రాస్తాను. అన్ని సబ్జెక్టులూ రివిజన్ చేశాను. మీరు ఎలా వున్నారు? మార్చిలో తప్పక రావాలి...... కాచుకునివుంటాను.............మీ—లత......"


ఉత్తరం జేబులో వుంచి, "వేడిగా నిట్టూర్పొకటి గాల్లోకి వదిలాను.....ఎక్కడయినా మంచి నీళ్ళ కన్పిస్తాయేమోనని చూచాను.....ఊహూ...... ఎంత చూచినా, ఎత్తుగా పొడు గుట్టలు......

దూరంగా ఒకచోట కొంచెం చెట్లు వున్నాయి. చూచాను. అదృష్టంవుంటే అక్కడే ఏదయినా గుంట వుండవచ్చు.

ఉత్సాహంగా అన్ని సామాన్లు సిద్ధంచేసుకుని నడువసాగాను.

దాదాపు రెండుమైళ్ళు నడిచాక, ఇంచుమించు దాటాక ఒక గుట్ట అడ్డం వచ్చింది. దాదాపు ఒక అరమైలు వెడల్పు, ఒక వంద అడుగుల ఎత్తు వుంది......ఎక్కటం ప్రారంభించాను......మోకాళ్ళల్లోకి రాళ్ళుపడి నొప్పిపుట్టసాగాయి. పైకి పోతుంటే,





కూలబడిపోయాను ... .కాని వెంటనే లేచి నిల్చు న్నాను..........

ఆశ్చర్యం.........గుట్టకు దిగువగా ఒక ఇల్లు కన్పించింది.......చుట్టూతా పచ్చని చెట్లు......మధ్య ఒక నందనోద్యానంలాగ, నా కంటికి కామధేనువులాగా కన్పించింది..........కన్పించింది నిజమో, అబద్ధమో, కలో, మాయో అనుకుంటూ అటు పరుగెత్తాను.

పది నిముషాల్లో దిగువ చేరాను. కండ్లు చెమటతో తడిసిపోయాయి. నమ్మలేకపోయాను. చక్కటి ఇల్లు చుట్టూతా పూలచెట్లు......ఇంటికి పక్కనే.. .. బావి!....ఒక్క అంగలో బావి చేరాను....... కాని బకెట్ లేదు......చుట్టూ చూశాను..... ఎవరూ కన్ప డలేదు ...... ఇంతలో విన్పించింది ......స్పష్టమైన హిందీలో ఒక గొంతుక.

"మంచినీళ్లు లోపల వున్నాయి. దయచేసి లోనికిరండి" అనడం విని మంత్రముగ్ధుడిలాగు తలుపు తీసుకుని లోపలకు పోయాను....

"కూర్చోండి......ఫర్వాలేదు......"

కూర్చున్నాను......గ్లాసుతో. అమృతప్రాయ మయిన నీళ్ళు కన్పించాయి. ఒక్క గుటకలో తాగే శాను.

"మరికొన్ని కావాలా?" తలుపాను. అది ఖాళీ చేసి, తలెత్తి చూచాను....

అతను దాదాపు యాభై, అరవయి ఏళ్ళవాడు. పొడుగాటి ఆకారం .... దృఢమయిన విశాల మయినవక్షం, వృద్ధాప్యంలో కూడ దిగజారని ముఖ వర్చస్సు......ఒక నెరిసిన తల తప్ప, అతన్ని చూడ గానే ఏదో గొప్పదనం తోచింది........"నమస్తే" అన్నాను......అతను తలవంచాడు. ఎదురుగా కుర్చీలో కూర్చున్నాడు.....

"మీరు........" తడబడుతూ అడిగాను.

"నాపేరు ఉదయశంకర్‌సింగ్......ప్రతాపసింగ్ పేరు వినివుంటారు—ఉదయపూర్‌లో నా కోట వుంది......అతను నా తమ్ముడు."

"ఓ! నాపేరు మూర్తి. జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా....."ఇక నా వంతు కూడా కానిచ్చాను.

కాసేపు ఇద్దరం మాట్లాడలేదు....నేను ఇక పోదాం అనుకుంటూండగా అతనే లేచాడు.

"క్షమించండి......ఒక్క క్షణం......ఇప్పుడే వస్తాను" అని లోనికిపోయాడు

చుట్టూతా కలయచూచాను ఒక గోడకి ఒక పాతకాలంనాటి డాలూ, కత్తి వున్నాయి. మరో గోడకి బహోలి స్కూల్ ఆఫ్ ఆర్ట్ చిత్రం—వేట కాబోలు—ఉంది.....మరోవైపు ఒక చక్కని యువతి ఫొటోవుంది. రాజవంశంలోని స్త్రీ అయి వుండా లనుకున్నాను. అతను వచ్చాడు

"ఆమె నా భార్య....రాధారాణి—రాధ అంటాను నేను......"

"మరి ఎవరూ ఇక్కడ కన్పించలేదు..." అన్నాడు.

"ఆమె దగ్గరవున్న పల్లెకుపోయింది సాయం త్రం వచ్చేస్తుంది. చీకటిపడకుండా వచ్చేయమని చెప్పాను....ఇక్కడ పులులూ, రాత్రిళ్ళు పాములూ చాలా ఎక్కువ......." అన్నా డతను.

"మరి మీ రొక్కరూ ఈ అడవి మధ్యలో ...."

చాలా విచిత్రంగా నవ్వాడతను....కొండలో అర్ధ రాత్రి పెద్దపులి అరిచినట్లు.....మేఘం ఉరిమి నట్లు.....

వెన్నెల

"మేము రాజపుత్రులం. పిరికితనం మా వంశాల వేపు రాదు. అయినా ఒంటరిగా అంటే ఏమిటి? ఉదయపూర్‌లో కోటలోవున్న మీ గదిలో మీరు వంటరిగానే కదా ఉండేది! నాకు ప్రపంచానికి దూరంగా వుండడంతో సుఖం కన్పించింది. కొండల మధ్య ఈ ఇల్లు అయిదు లక్షల రూపాయలుపోసి కట్టించాను. ఈ పూలతోట నేను స్వయంగా పెంచి నది.

ఇక సంభాషణ పెరిగితే పోవడానికి బుద్ధిపుట్ట దని కనుక్కున్నాను.

"మరి నేను సెలవు తీసుకుంటాను" అన్నాను.

"అదేమిటి? వెళ్ళిపోతారా! వీల్లేదు. కూర్చోండి. రాధ రావాలి......వెళ్ళాలి.....అన్నట్టు మరిచాను! ఈవేళ ఆమె పుట్టినరోజు. .. ..సాయంత్రం విందు! అంటే నేనూ, రాధా, చుట్టు పక్కల కొందరూ వస్తారు......అందుకే 'పల్లె'కు పోయిందామె....... మీరు ఇంతదాకా వుండి, ఆమె రాకుండానే వెళ్ళిపోతే రాధ ఏమంటుంది........?"

"కాని నాకు పనుంది........." నసిగాను.

"చూడండి. మా ఇంటికి అతిథిగా వచ్చారు మీరు. ఈరోజు రాధకు పుట్టినరోజు.......ఆమెకు చాలా ఇష్టమయిన ఎర్రరోజాలు కుట్టిన మాల తయారు చేయాలి నేను ..... .రాత్రి పున్నమి వెన్నెల్లో, మేము ఆరుబయట భోంచేస్తాం ప్రతిసారీ. మా ఆనందంలో మిమ్మల్నీ పాలుపంచుకొని, మాకు' మరింత ఆనందం కలుగజేయమంటున్నాను.....'.

అతని వాగ్ధాటికీ, గంభీర స్వరానికీ లొంగాను.

"'ముందు మీరు ఆ సరంజామా అవతలపెట్టండి'

అవన్నీ వేరుగా వుంచాను....

"తర్వాత స్నానం చేయండి. వేరే దుస్తులు వేసు కున్న తర్వాత మాట్లాడుకుందాం .....రండి.... ."

స్నానంచేసి అతనిచ్చిన బట్టలు వేసుకున్నాను. ఎన్ని సంవత్సరాలో పెట్టెల్లో వున్నట్టు తోచాయి అవి........

"అన్నట్టు మీ విందు కెవరెవరు వస్తారో నేను........."

"మారలా భావించవద్దు......మా పార్టీకి నేను, రాధా మాత్రం వస్తాము....అంతే....అందుకోసం ఏదో తేవటానికి రాధ పల్లెకుపోయింది....."

"కాని దగ్గిర పల్లె లేవీ లేవే......"

"పదిమైళ్ళలో "దుర్గ"వుంది. అదే ఇక్కడికి దగ్గిర పల్లె. అక్కడ్నించి మిఠాయిలూ అన్నీ తెస్తుంది రాధ ప్రతిసారీ..... .ఈసారి అందుకే పోయింది."

"కాని మీరు పోతే బాగుండేదేమో......" అన్నాను.

"నిజమే. కాని నాకు వాటివిగూర్చి తెలీదు. అయినా నేను పోతే పూ లెవరు చూస్తారు.......? సాయంత్రం విందుకు ఏర్పాటంతా నేనే చేయాలి కదా?" అన్నాడు."

చాలా అలిసిపోయి ఆవలించాను పెద్దగా......

"మీరు చాలా అలిసిపోయినట్టున్నారు.....ప్రక్క గదిలో పడుకోండి......నేను రాధ రాగానే లేపుతాను" మాట్లాడకుండా పోయి పడుకున్నాను. పడక తగ లకముందే నిద్ర పట్టేసింది.

అలా ఎంతసేపు నిద్రపోయానో తెలీదు,

గుబుక్కున లేచి కూర్చున్నాను......దాదాపు అరయినా చీకటి పడలేదు పూర్తిగా—హోల్లోకి వచ్చాను. ..... అతను కన్పించలేదు..... కాని హోలుమధ్య టేబిలు మీద అతి రమ్యంగా తయారు చేసిన ఎఱ్ఱ గులాబీల దండ కన్పించింది......

తాను కోరిన వ్యక్తికి హృదయం అంతావిప్పి ఇచ్చే కానుక అది అర్థం చేసుకున్నాను. 'అతని'వి నాలోనేనే మెచ్చుకుని బయటికి నడిచాను.

తోట బయటగా గేటువద్ద నిలబడి అతను ఎటో చూస్తున్నాడు తదేకంగా....ఒకటి—రెండు—మూడు నిముషాల—అచేతనంగా, అటేవైపు చూచాడతను......ప్రక్కనే చేరాను.....నేను వచ్చినట్లే అతన గమనించలేదు.....దగ్గాను.....గుబుక్కున కదిలి నన్ను చూచాడు............

"రాధను చీకటిపడకుండా రమ్మన్నాను. అరయింది కాబోలు. మరి పది నిముషాల్లో చంద్రుడు పైకొస్తాడు......వెన్నెల వస్తుంది........"

అతను అన్నట్లే ఎఱ్ఱటి మేఘాలు ఒకటొకటిగా నలుపు పూసుకున్నాయి. సూర్యుడు పశ్చిమాద్రి క్రుంగకమునుపే చంద్రుడు ఎఱ్ఱగా కన్పించాడు కొండలమీద. ....

"చూడండి.......ఎలా ఎఱ్ఱగా వున్నాడో......మరి కాస్సేపట్లో తెల్లగా అయిపోతాడు....పాల నురుగులాగా వెన్నెల చిలకరిస్తాడు ఇక్కడ......" కాదంబరి జ్ఞప్తికి వచ్చింది. వెన్నెల చూస్తే....పసిపాప హృదయంలాగా, కవి ఊహలాగా, కొంగ రెక్కలాగా, తెల్లనిది ....

"కూచోండి......మీకు నా కథ చెబుతాను ఈలోగా రాధ వచ్చేస్తుంది.......విందు మొదలెడుతాం" చెట్లమధ్య కూర్చున్నాం రాతిమీద.....

"ఉదయపూర్‌లో మాకు లేనంత ఆస్తి వుండేది. మాకు దుర్లభమయిన వస్తువులేదు ప్రపంచంలో. నేనూ, ప్రతాపూ ఇద్దరం ఢిల్లీలో గడిపే వాళ్లం ఎక్కువగా. చదువులంతా అక్కడే చదివాము. ప్రతాప్ అన్నిట్లో ముందే....ముఖ్యం ఆటల్లో. వాడు జమునలో మునగని రోజులేదు. వాడికోసం సెలవుల్లో మా కోటలో ఈదుకోటానికి పెద్దగుంట తవ్వించారు మా నాన్న. గిర్ అడవుల్లో వాడు చంపిన సింహాలు ఎన్నో మా ఇంట్లో ముంగిట్లో వుండేవి. ఇక పులులూ, పెద్ద పులులూ లెక్కలేవు.

ప్రతాపుకు పెళ్ళయిపోయి కోటలో వున్నప్పుడు మొదటిసారి నేను ఇక్కడికి వచ్చాను. ఈ గంభీర ప్రకృతి, గాలీ, దూరంగా పర్వతాలూ, పైన నీలాకాశం ఇవన్నీ చూచాను. మొదటిసారి మనసు తేలికయింది నాకు. నగరాల్లో తొక్కిడి, ధూళి, కంపు అంటే నాకు వెగటు. ఆరోజు ప్రతాపుతో ఇక్కడే వుండిపోవాలనుందని అన్నాను. "నీకేమయినా పిచ్చా?" అన్నాడు వాడు. వాడికి, క్షత్రియ ప్రకృతికి అంటే ఈనాటిదికాదని నాకు తెలుసు కాబట్టి మాట్లాడకుండా వూరుకున్నాను."

"నా ఇరవైనాలుగోఏట నాకు వివాహం జరిగింది. ఒక జమీందారుగారి జ్యేష్ఠపుత్రికతో. ఆమే రాధ........ఫోటో చూచారుగా..........తలూపాను.

అతను తన స్మృతిపథంలోంచి ఒక్కొక్క సంఘటనా పైలోనికి కాగితాలుతీసినట్లు చెప్పడం, ప్రతి ఫోటో తన హృదయాన్ని వికసపరచబోవటం నాకా

తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక
సర్క్యులేషన్ అత్యధికమైనది!

రాసుకోవండి "“హేజలైన్' స్నో” ముడతలు, మొటిమలు, మచ్చలు మాయమయి పోతాయి.

“హేజలైన్ ' స్నో” మేని రంగును మెరుగుపరిచేవాటిలో అతి మృదువయినది. మెత్తనిది... జిడ్డులేనిది హాయినిగొలిపేది. ఇది మీ చర్మాన్ని పట్టులా మెత్తగా వుంచి, మీ మేని రంగును ప్రకాశవంతంగానూ, కాంతి వంతంగానూ చేస్తుంది. ఉదయం... సాయంత్రం.. రాత్రిపూటాకూడా “హేజలైన్ ' స్నో” ఉపయోగించండి. మీమేని రంగును ఇది కాపాడుతుంది, దీని మీద పౌడరు బాగా పడుతుంది, మీ చర్మాన్ని ఇది మెత్తగానూ, మృదువుగానూ, తెల్లగానూ వుంచుతుంది. “హేజలైన్ ' స్నో” —తర తరాలుగా సుందరాంగుల సౌందర్య సాధనం

“హేజలైన్' స్నో” బర్రోస్ వెల్కం ఉత్పత్తి.

BWY-7-TEL

విచిత్రంగా తోచింది. చాలా సెంటిమెంటల్ లోకి అనుకున్నాను. అతను మళ్ళీ సాగించాడు.

"ఆరోజుల్లో మాకు నవాబుల ఆచారాలుండేవి. ఆమె పగలంతా అంతఃపురంలాంటి ఇంట్లో . . నేను పుస్తకాల మధ్యా, ఆలోచనల మధ్యా మరో భాగంలో. మనసూ, మనసూ విప్పి మాట్లాడుకోడం వెన్నెట్లో, నక్షత్రాల కాంతిలో మాత్రమే వీలయేది....మా మధ్య ఒక తీయని అనుభూతి ప్రవహించేది...... పెండ్లయిన తర్వాత నాకు ఉదయపూర్ వాతావరణం మరీ నచ్చలేదు. ప్రతాపును ప్రతిమాలి ఒప్పించి, అయిదు లక్షల రూపాయల ఖర్చుతో ఇక్కడ ఈ కుటీరం నిర్మించాను....ఇందులో ఏ ఒక్క వస్తువు కూడా కృత్రిమంలేదు. ఒక్క లైట్లు తప్ప......ఈ తోటా, బావీ అంతా నేనే ఎన్నుకున్నాను. రోజాలన్నీ నేనే నాటాను—పెంచాను" అతను తోట వైపు చూశాడు. చల్లని మందహాసం అతనిముఖం మీద వెలిగింది......"

"మా కాపురం ఇక్కడ చాలా హాయిగా జరిగింది. వారం వారం మాకు కావలసిన సామాన్లు వచ్చేవి ఒక నౌకరుండేవాడు . .. రాధ నౌకరు — రాంభోడ్. అంతే ప్రపంచంతో మరే సంబంధమూలేదు. కొంత కాలం గడిపాం......"

"కొన్ని రోజులకు ప్రతాపును చూద్దామని ఉదయపూర్‌కు పోయాము రాంభోడ్ని ఇక్కడే వుంచాము."

"ఉదయపూర్‌లో నాకు ఒక్కక్షణం నిద్రపట్ట లేదు ఆ సందడి, త్రొక్కిడీ నాకు తలనొప్పి పుట్టించాయి. నాలుగురోజులు బాగానే గడిచాయి. ప్రతాప్ మా కోటంతా చాలా నవీనంగా మార్చి కట్టించాడు. తోట, స్విమ్మింగ్‌పూల్ వచ్చాయి క్రొత్తగా. ప్రతి సాయంత్రం అందులో అతని స్నేహితులు వచ్చి పేకాటాడేవారు.......డ్రింక్సులు.... రాత్రి పదిదాకా ఇలాగే సాగిపోయేది.

ఒకరోజు బనారస్‌నుంచి ఒక గాయక్—సంగీత విద్వాంసుడు—వచ్చారు. ఆరోజు పార్టీకి నేనూ, రాధా ఆహ్వానితులం......ప్రధాన అతిథులం. నాకు సంగీతం బాగున్నా, ఆ క్రిక్కిరిసిన రూంలో ఏమీ ఆనందించలేకపోయాము. . .అక్కడికి వచ్చిన వారందరికీ మేము పరిచయమయ్యాం. అందరూ నా ఎదుటే రాధను బాహాటంగా చాలా అందంగా వుందని మెచ్చుకున్నారు......

"తర్వాత కొన్ని రోజులుండి, మళ్ళీ మా కుటీరానికి బయలుదేరాము......రాధ మరికొన్ని రోజులుందామని ఒత్తిడి చేసింది. నేను ఒప్పుకోలేదు. ఆమెకు ఆ బాహ్యాడంబరాలూ, పొగడ్తలూ బాగా నచ్చాయి......"

అతను మళ్ళీ మరోసారి దూరంగా చూశాడు.

"ఇక్కడికి చేరుకున్నాక ఎంత ఖేదమో కన్పించింది. .ఈ వాతావరణం, నైర్మల్యం అక్కడెలా దొరుకుతాయి?"

"ప్రతి పుట్టినరోజునా రాధ ఈ దగ్గరవున్న పల్లెలకుపోయి, మాకు కావాల్సిన మిఠాయిలూ, అవీ తెచ్చేది. సాయంత్రం ఆరుగంటలకంతా ఆమే, సామాన్లతో రాంభోడ్ కన్పించేవారు. ఆ రాత్రి ఇద్దరం ఏకాంతంగా వెన్నెల్లో కూర్చుని భోంచేసేవాళ్ళం. తర్వాత ఎంతోసేపు కబుర్లు చెప్పుకుంటూ గడిపేవాళ్ళం......"

వెన్నెల

"ఈ పర్యాయం కూడా ఆమె వెళ్ళింది రాంభోడ్ రాధా ఈపాటికి వచ్చేస్తూ వుంటారు......"

అతను మరీ కొండవేపు చూచాడు. దూరంగా కొండలపైన కొంచెమాత్రం వెలుతురు కన్పించింది. చుట్టూతా చీకటి ఆవరించి, మబ్బుల్లోంచి చంద్రుడు కన్పించాడు......

"పదండి లోపలికి పోదాం......చీకటి పడింది" అన్నాడతను. ఇద్దరం లోపలికిపోయాం. నిశ్శబ్దంగా..... ఆరాత్రి ఇద్దరం ఆరుబయట కూచిని భోంచేశాం. భోజన సమయమంతా అతను మాటాడలేదు క్షణ క్షణానికీ కొండలవేపు చూచేవాడు."

"రాత్రిళ్ళు కష్టమేమో రావటం" అన్నాను ఒకసారి.......

"అవును. బహుశా బయల్దేరడం ఆలస్యమయివుంటుంది. ప్రొద్దుటికి వచ్చేస్తారు........ అరే! నాకు తోచనేలేదు!" అన్నాడతను.

"నీకేం చెబుతావ్! కొత్త కారు కొనాలంటే డబ్బు ఎక్కడి నుంచి వస్తుందనుకున్నావ్" భర్త భార్యను మందలించాడు.

"బాగానే ఉంది మీ వరస! రెండు సమస్యలూ ఒక్కసారే ఆలోచిస్తే ఎట్లా" ఆమె వెంటనే అందుకుంది.

ఎస్. శ్రీరామచంద్రమూర్తి (పాలకొల్లు)

రాత్రి పదిగంటలదాకా సోఫాలోనే కూర్చున్నాడతను... ..అక్కడే తలగడ పెట్టుకుని పడుకున్నాడు. నేను గదిలోకిపోయాను పడుకునేందుకు.

ప్రొద్దునే నేను లేచేసరికి అతను ఎదురుగా తయారయ్యాడు.

"బాగా నిద్రపట్టిందా?" అని ప్రశ్నించాడు. ఆవలించి, తలూపాను.

"ముఖం కడుక్కోండి.. ..." అని వెళ్ళిపోయాడు. ముఖ ప్రక్షాళనం వగైరాలు కానించి నా సామాన్లన్నీ తీసుకున్నాను.

అతను వాకిటదాకా వచ్చాడు.... కొండలవేపు చూసి, "మీకు ఎదురవుతారు వాళ్ళు" అన్నాడు.

"ఆవిడకు నమస్కారాలు అందజేయండి" అన్నాను.

"రాధ నన్ను క్షమించదు! మా కసలు అతిథులెవరూరారు. మీరువచ్చి, గృహిణిచేతి అన్నంతినకుండా పోతున్నారు......ఉహూ! ఏం బాగులేదు!" తలూపాడు అతను. నిరాశగా......

"మీరు ఈరోజు వుండిపోకూడదా?" అన్నాడు.

వుందామనిపించింది. ఆమెను చూచిపోదామని వున్నా ఇంక ఆలస్యంచేస్తే ఇరవయ్యోతేదీకి పని పూర్తి కాదని తెలుసు.

"క్షమించండి .. ..చాలా పనివుంది. మరోసారి తప్పక వస్తానులెండి" అన్నాను సెలవు తీసుకుంటూ.

"ఆ, మీరు వివాహితులా?"

"ఈ ఎండాకాలంలో వివాహమాడబోతున్నాను" అతని ముఖంలో వెయ్యి దీపాలు వెలిగాయి.

"శుభం......నమస్తే"

"నమస్తే!" వెనక్కి తిరక్కుండా నడిచాను. గుట్టఎక్కి చూచాను వెనక్కి.....అతను అక్కడే నిలబడి, ఆ పల్లెవేపు చూస్తూ వున్నాడు. చేయి ఊపాను......... అతను చూడలేదు

అటారియా చేరేసరికి సింగు ఎదురువచ్చాడు. నన్ను చూసి నిట్టూర్పు వదిలాడు

"భలేవాడివి భాయీ, చంపేశావ్! ఈ గంట ఆగి నేనూ, సర్పాంచి ఊళ్ళో వాళ్ళతో కలిసి నీకోసం బయలుదేరదామనుకుంటూవున్నాం" అన్నాడు.

"మరేంలేదు. అనుకోకుండా అతిథి నయాను"

"ఈ అడవుల్లో ఎవరోయ్ నీకు ఆతిథ్యం ఇచ్చింది?"

చెప్పాను కథంతా. . సర్పాంచి శ్రద్ధగా వినసాగాడు. "పాపం, ఆమె ఎంత నొచ్చుకుంటుందో? అతనింకా కాచుకునే వున్నాడు ... ఆమె ఈపాటి వచ్చేవుంటుంది." సర్పాంచ్ నవ్వాడు....... ఏమిటన్నాను అర్థం కాక.

"అతనంతే..... ఆ ఒంటరితనం రాళ్ళూ, బండల మధ్య జీవితం భరించలేక. ఆమె ముప్పయిఏళ్ళ ముందే రాంభోడ్‌తో పారిపోయింది ... ఆమె తిరిగి వస్తుందనే అతని భ్రమ... ...." అన్నాడతను.

నాకు ఆశ్చర్యం వేసింది. అయితే అదంతా అతని పిచ్చివాలకమా.....

"మరి రాత్రంతా కాచుకుని కూర్చున్నాడే ..." అన్నాను

"చాలామంది అలాగే చెప్తారు. ...ప్రతిరోజూ అలాగే దూరంగా కొండలవేపు చూస్తూ కూర్చుంటాడు.... మళ్ళీ ప్రొద్దునే నిరీక్షణ ప్రారంభం. ... ప్రతాప్‌సింగు ఎంతగా పిలిచినా, ఉదయపూర్‌కు పోడు .. . అతను వారం వారం సామాన్లు పంపుతూ వుంటాడు.... ..దురదృష్టవంతుడు......" అన్నాడు అతను

నాకు నవ్వు వచ్చింది. అతనా దురదృష్టవంతుడు?

"ఆమె బొంబాయిలో ఒక్క వెలుగు వెలిగి, క్షయతో చనిపోయింది కాని అతను మాత్రం ఇంకా వస్తుందనే కాచుకు కూర్చున్నాడు....."

"ఏమిటి? ఆమె చనిపోయిందా!" అన్నాను.

"అవును.... చాలా ఏళ్ళయింది. .." అన్నాడు సర్పాంచ్.

చాలా విచిత్రంగా తోచింది—కాని ఆ వ్యక్తిని తలుచుకున్నప్పుడు ఎంతో సహజంగా తోచింది. అవును .. అతని కలల్లో, ఊహల్లో ఆమె బ్రతికే వుంది .....ప్రతి వెన్నెలరాత్రితోబాటు, చుక్కల వెలుగుతోబాటు ఆమె ప్రత్యక్షమవుతూనే వుంటుంది అతని హృదయంలో. ★

ధ్యేయం

26వ పేజీ తరువాయి

ఆ మాట వింటూనే రావూ బహద్దూరు రామారావు సర్రున తాచుపాములా లేచి, "నా యింటికొచ్చి, తీరుబడిగా కూర్చుని, నామీదే ఎగుర్తావా—నారాయణంటే ఏవిటో మర్చిపోయావా — నాకు, కుటుంబాలంటేనే లెఖ్ఖలేదు. ఇక నువ్వు ఒక్కడివో లెఖ్ఖా—రేపీపాటికి విచ్చిపోతావు—ఖబడ్దార్—అసలు యిక్కడే నిన్ను చంపినా, నన్ను ఎవరేం చేస్తారు" అంటూ వుద్రేకంతో ముందుకు అడుగు వేయబోయాడు. ధర్మారావు టక్కున సోఫామీంచి ఎగిరి, పటకాలోంచి పిస్టలుతీసి, "ఇదిగో యిది—నన్ను రక్షించేది—మర్యాదగా వెనక్కుపో" అంటూ అరిచాడు. రామారావు చేతులెత్తి వెనక్కు నడవ సాగాడు. పిస్టలు చూపిస్తూ, ధర్మారావు తప్పించుకుని ఎలాగో బయటపడ్డాడు. ఇంటికి చేరగానే అతనిరక్తం వుడికి కోపోద్రేకాన్ని కలిగించింది. వెంటనే సర్రున ఆఫీసుకువెళ్ళి ఓ దస్తాడు కాగితాలు ముందుపెట్టుకుని ఏదో రాయసాగాడు. ఇంతలో శంకర్ వచ్చి కుతూహలంగా తొంగిచూడబోయి, చూడలేక, తన కుర్చీలో కూర్చుని కనపడక పోయినా, ఓరకంటితో చూడసాగాడు. ధర్మారావు రాత ఆపి, అతనికేసి చూసి చిరునవ్వు నవ్వాడు.

"ఏమిటిసార్—ఛడామడా రాసేస్తున్నారు" అన్నాడు శంకర్ ఆ నవ్వునిఆస్కారంగా చూసుకుని, తీసుకుని.

"ఛడామడానా—మోహన్ హత్యకేసు—హంతకుడు దొరికాడు."

ఆ మాటలు వింటూనే శంకర్‌ముఖం నల్లబడిపోయింది. "ఎవరుసార్—" అన్నాడు నూతిలోంచి మాట్లాడినట్లు.

ధర్మారావు కాగితాలమీద బరువు పెడుతూ, "ఎందుకు తొందర—నీ చేత్తో నువ్వే పట్టుకుందుగాని" అన్నాడు. శంకర్ మౌనంగా తల ఆడించాడు.

"హంతకుడిపేరు చెప్తే టక్కున నీ గుండె ఆగిపోతుంది. అలా అవకుండా వుండడానికి ఈ రెండురోజులూ కొంచెం ట్రైనింగు యివ్వు" అన్నాడు ధర్మారావు శంకర్‌కేసి చూసి నవ్వుతూ. శంకర్ కూడా ఆ నవ్వులో తనపాలు విర్షివంగా కలిపాడు.

* * *

ఆరాత్రి ధర్మారావు తను రాసిన కాగితాలను భద్రంగా యింటికి తెచ్చుకుని పర్యవేక్షణ ప్రారంభించాడు. అతని మనస్సులో ఆలోచనలు, సముద్ర తరంగాల్లా ఒక దాని నొకటి చేరి, ఢీకొని, ఏకమవుతున్నాయి. చేయబోతున్నపని న్యాయసమ్మతమా, న్యాయవిరుద్ధమా అని అతని మనస్సు ఊయలలా ఊగసాగింది.

రాసినదంతా మళ్ళీ చదివి, కుర్చీలో వెనక్కు వాలి కళ్ళు మూసుకున్నాడు. అతనికళ్ళ ఎదురుగా రావూ బహద్దూరు దీనమైన రూపం నాట్యం చేసింది. ధర్మారావు నుదురు పట్టుకుని రెండు క్షణాలు ఆలోచించి, రాసిన కాగితాలను నలిపి పారేశాడు. ఇంతలో తన భార్యా, పిల్లలూ, తల్లీ గుర్తుకు వచ్చారు. ధర్మారావు శరీరం కోపంతో వేడెక్కింది. "వీల్లేదు" అని అరుస్తూ, ఆ కాగితాలను నులిపల

తీసి, సరిచేసి, ఫైలులోపెట్టి తలుపువేసి, జవాను వీరయ్యని హెచ్చరించి, నిద్రకి ఉపక్రమించాడు. కానీ, అది చాతకానివిద్యే, గంటలు లెక్కపెడుతూ కాలం గడపసాగాడు గడియారం నాలుగు గంటలు కొట్టింది. 'హమ్మయ్య' అనుకున్నాడు. గత సంఘటనలను మననం చేసుకుంటుండగా, చిన్నగా కునుకు పట్టింది. ఇంతలో "బాబోయ్! యాయ్ యవరది" అన్న వెర్రికేకలు వినిపించాయి. ధర్మారావు లేచి గమ్మున తలుపు తియ్యబోయి, అంతలో వెనక్కి వెళ్ళి, పిస్టలు తీసుకుని తలుపు నెమ్మదిగా తీసి, వెక్కు ఎగిరి నించున్నాడు. అతని చేతిలో పిస్టలు చూడంగానే ఒక ఆకారం రివ్వున పారిపోయింది. "కాల్చండి బాబూ, కాళ్ళమీద" అన్నాడు లేవలేక వీరయ్య ధర్మారావు చిరునవ్వు నవ్వుకుని, వీరయ్య కట్లు విప్పదీశాడు. "ఎవరోబాబూ, మరీ మరీ ఆనాటి కానాటికి మీమీద ప్రయోగాలు ఎక్కువై పోతున్నాయి—" అన్నాడు వీరయ్య ఒళ్ళు విరుచుకుంటూ. ధర్మారావు తలపంకించి, లోపలకు వెళ్ళిపోయాడు. మరో గంటన్నర అయ్యేసరికల్లా తెలతెలవారసాగింది. ఇక నిద్రపట్టక, ధర్మారావు బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని వీధి గుమ్మంవైపు వచ్చాడు.

అప్పుడే గేటు తీసుకుని లోనికి రాబోతున్న శంకరం, "గుడ్మార్నింగ్సార్" అన్నాడు. "వ్వా—రారా—ఏప్పి—పొద్దున్నే విజయం చేశావు-కూర్చో అలా" అంటూ కుర్చీ యిసింటా లాగి తను మరో కుర్చీలో కూర్చున్నాడు. రెండు నిముషాలు గడిచాయి. ఈ లోగా శంకరం తన రెండు చేతివేళ్ళనూ యిరవైసార్లు లెక్క వేసుకున్నాడు ఏం చెయ్యాలో తోచక

"ఏవోయ్! ఏం, పనుండొచ్చావ్ ..." అన్నాడు ధర్మారావు విషయం పసిగట్టి

"ఎబ్బే—ఏంలేద్సార్—మార్నింగ్వాక్కి వెళ్ళా—వచ్చేదారికదా అని వచ్చాసార్—" అన్నాడు.

మరో రెండు నిముషాలు మౌనంగా గడిచాయి. "ఏంసార్—హంతకుడిపేరు చెప్పండిసార్—మీరు దాస్తున్నకొద్దీ కుతూహలం ఎక్కువౌతోంది" అన్నాడుచేతివేళ్ళనుఅల్లల్లాడిస్తూ ధర్మారావునవ్వాడు

"తినబోతూ రుచెందుకు—ఆఫీసులో ఎలాగా తెలుస్తుందిగా. నువ్వే పట్టుకుందుగాని—" అన్నాడు. శంకర్ యింకేమీ మాట్లాడలేక మరో నిముషం అలాగే కూర్చుని, ఆనక, "నే వొస్తాసార్" అంటూ వెళ్ళిపోయాడు. ధర్మారావు అతను వెళ్ళినతర్వాత చిన్నగా నవ్వుకున్నాడు

* * *

ధర్మారావు స్టేషనుకు చేరేసరికల్లా శంకర్ చిరునవ్వుతో ఆహ్వానించాడు. "జీప్ రెడీనా" అన్నాడు ధర్మారావు. "హా ఎవ్వ్రరడీసార్" అన్నాడు శంకర్ హుషారుగా

"అయితే రా పోదాం" అంటూ ధర్మారావు జీపు వైపు నడిచాడు. ఇద్దరూ జీపు ఎక్కారు. ధర్మారావు జీపు స్టార్టుచేశాడు. జీపు మనుష్యుల్ని తప్పించుకుని, రోడ్డు కొలుస్తూ, మలుపులు ఒప్పుకుంటూ సాగిపోతోంది. జీపు ఓచోటికి వచ్చేసరికల్లా, "హ్యాయ్—అయితే మీ ఉద్దేశ్యంలో రావూ బహద్దురు రామారావుగారా హంతకుడు?" అంటూ కేకపెట్టాడు శంకర్.

"అన్నమాట" అంటూ ధర్మారావు బ్రేకు వేసి, హారన్ మోగించాడు. జవాను వచ్చి గేటు తెరిచాడు. బాల్కనీలోంచి జీపుని చూసిన రామారావు గంగవెర్రులు ఎత్తాడు. గమ్మున డ్రాయరులోవున్న పిస్టలు తీసి జేబులో వేసుకుంటూ, మేడ దిగి వాళ్ళకి ఎదురువెళ్తూ, గమ్మున పిస్టలు బయటకుతీసి, "చేతులెత్తండి" అంటూ అరిచాడు. శంకర్ బిత్తరపడుతూ గమ్మున చేతులెత్తాడు. ధర్మారావు ఫక్కున నవ్వుతూ, "ఎందుకలా గొంతు చించుకుంటారు? నేం ఒచ్చింది పెద్దపనిమీద కాదు" అన్నాడు. రామారావు అనుమానంగా చూస్తూ, "అలా కూర్చోండి" అన్నాడు తను సోఫాలో కూర్చుంటూ. ధర్మారావు తన పిస్టలు తీసి టేబులుమీద పడేస్తూ, "ఊ—యిప్పుడు నీకు అనుమానం తీరిందా? తిన్నగా కూర్చోవయ్యా" అన్నాడు. రావూ బహద్దురు సోఫాలో తిన్నగా కూర్చుంటూ, "ఆ—యింతకి, మీ రొచ్చిన పని" అన్నాడు.

"మిమ్మల్ని కొన్ని ప్రశ్న లడగాలి—మోహన్ హత్య గావించబడినరోజు మీరు ఎక్కడున్నారు" అన్నాడు. ఆ మాటలు వింటూనే, రామారావు చిన్నగా నవ్వి, ఆనక ఉరుము ఉరిమినట్లు నవ్వి, గర్జించి, తర్వాత గాండ్రిస్తూ—"ఇంకా నయనే, అన్సర్లు రాసివ్వమన్నారుకాదు. ఇదేం—పచ్చిపులుసు రావేయ్య వీధిబడి అనుకున్నావా" అన్నాడు లేచి నించుంటూ.

"హైరాణపడకండి —కూర్చోండి—మాట్లాడు కోడమేగా—ఆ— మీరు—ఇంకా యింకా చిక్కులు కొని తెచ్చుకోకుండా, యిప్పుడు మా ప్రశ్నలకు సమాధానం చెప్తే—ఉభయత్రా మంచిది" అన్నాడు ధర్మారావు శంకర్ టెన్నీసు ప్రేక్షకుడిలా టక టక మెడ తిప్పుతూ, యిరు ప్రక్కలా చూడసాగాడు.

"నే జెప్పన్—మీ కసలు నన్నడిగే—నాయింటికి వచ్చే హక్కు ఎక్కడిది? ఏవిటీ దౌర్జన్యం—నేను మీకేం చెప్పను—మీరు వెళ్ళచ్చు—నా లాయరు ఎడ్రను యిస్తాను— కావలసొస్తే—" అంటూ అరిచాడు.

"నో—మీ దగ్గిరే వుంచుకోండి—ఆ మళ్ళీ చెపుతున్నా—మీ మంచికే—ఆఖరిసారి" అంటూ ధర్మారావు లేచాడు. రామారావు తల గిర్రున తిప్పి తను చెప్పనని తెలియజేశాడు. టేబులుమీదనున్న పిస్టలు తీసి బెల్టుకి పెట్టుకుంటూ, "అయితే చెప్పనట్టేగా" అన్నాడు.

"చెప్పన్—ఇకమీద ఒక్క అక్షరం మాట్లాడ్డానికైనా నేను లాయర్ని సంప్రదించాలి" అన్నాడు రామారావు

"ఐతే వస్తాం" అంటూ ధర్మారావు చక చకా బయటకు వచ్చాడు శంకరం అతన్ని అనుసరించాడు. ఇద్దరూ జీపు ఎక్కారు. జీపు బయలు దేరింది.

"ఐతే సార్, ఇతనే హంతకుడంటారా?" అన్నాడు శంకర్ ఆత్రంగా

"అనటంలేదు. కానీ అనడానికి ప్రయత్నిస్తున్నాను. వస్తావో చోటుంటే అనుమానం వేరే చోట వుంటుందని అననే అన్నారుగా—తప్పయితే అవ్వచ్చు" అన్నాడు ధర్మారావు.

జీపు తిరిగి గమ్యస్థానం చేరుకుంది. అనాడే ధర్మారావు తను రాసిన కాగితాలతోపాటు, తనకు దర్యాప్తుకు తగు అవకాశం యివ్వవలసింది అంటూ పై అధికారులకు రాశాడు. (సశేషం)

ఏడుకొండలు

25-వ పేజీ తరువాయి

"పిల్లని చూసుకోవడం అవగానే .... " అని కేశవరావుగా రంటూంటే, శంకర్ "పిల్లని చూడక్కరలేదు నాన్నగారూ. గణపతిగారు చూపించిన ఫోటో చాలు. నాకు పిల్ల నచ్చింది" అన్నాడు.

కేశవరావుగారూ, సత్యవతీ, పిల్ల ఫోటో చూశారు. మెళ్లో డైమండ్ నెక్లసు, చెవులకు డైమండ్ రింగ్సు, కాశ్మీర్ సిల్కుచీరతో ఫోటోలో వే అప్సరసలా కన్పిస్తున్న ఆ అమ్మాయి అందానికి వాళ్ళ ముగ్ధులయ్యారు. అటువంటి పిల్లను శంకర్ చేసుకుంటాననటం, విశేషమేమీ లేదనుకున్నారు. కేశవరావుగారు, "ఈ అమ్మాయిలో కొద్దిగా నీ పోలికలున్నాయి సుమా !" అన్నారు నవ్వుతూ భార్యతో.

"బాగుందండోయ్ ! అయితే వారికీ మనకీ దూరపు చుట్టరిక ముందంటారు." అంది సత్యవతి నవ్వుతూ.

"పెళ్లిసమయానికి ఎలాగా చుట్టరికం ఏర్పడుతుందిగా !" అన్నాడు శంకర్; అందరూ నవ్వారు

తరువాత పెళ్లిగురించి చేయవలసిన ఏర్పాట్లు వెంటనే చెయ్యమని కేశవరావుగారు, గణపతిగారితో చెప్పారు. పదిహేను రోజులలో ముహూర్తం ఉందనీ, పెళ్లి తిరుపతిలో ఏడుకొండలవాని సన్నిధిని జరిపించదలచామనీ, తరువాత మద్రాసులో గృహప్రవేశం జరుగుతుందనీ గణపతిగారు చెప్పారు. అంతేకాక, పెండ్లి చాలా 'సింపుల్'' గా జరుగుతుందనీ, మద్రాసులో జరిగే గృహప్రవేశం మటుకు చాలా ఆడంబరంగా జరుపుతామనీ గణపతిగారు చెప్పారు. ఈ పెండ్లిబాధ్యతంతా ప్రతాప్‌గారు తనమీదనే ఉంచారనీ, మళ్లీ నాలుగు రోజులలో తా నొకసారి వచ్చి కేశవరావుగార్ని కలిసి ఇతర ఏర్పాట్లగురించి చర్చిస్తాననీ, ప్రస్తుతం తను 'విమానం' మీద మద్రాసు వెళ్లి, శుభలేఖలు వేయిస్తాననీ చెప్పారు.

గణపతిగారు వెళ్లిపోయిన తరువాత, ముగ్గురూ అయిదునిమిషాలదాకా మౌనంగా ఉన్నారు. వారి మనస్సులు ఆనందాతిరేకంచే స్తబ్ధ మయ్యాయి. సత్యవతి మాత్రం సంతోషం పట్టలేక, 'శంకర్! ఇంత పెద్ద సంబంధం రావడం మన అదృష్టంరా!' అంది

"నేనూ ఇలా అవుతుందని ఎన్నడూ ఊహించలేదమ్మా !"

"ఇప్పటికైనా మేము కుదిర్చిన సంబంధానికి ఒప్పుకున్నావు" అన్నారు కేశవరావుగారు మేడ మీదకు వెళ్తున్న శంకర్ "ఇది మీరు కుదిర్చిన సంబంధం కాదు. నేను కుదుర్చుకున్నదే" అన్నాడు నవ్వుతూ.

"నిజమేనండోయ్ ! అసలా ప్రతాప్‌గారు వాణ్ణి చూసేగా, పిల్ల నిస్తామన్నది" అంది సత్యవతి. దంపతు లిద్దరూ నవ్వుకున్నారు.

* * *

"ఇక కొద్దిగంటలలో వివాహం జరుగబోతోంది. ఈ సమయంలో మీతో కొన్ని విషయాలు చెప్దామని వచ్చాను" అని ప్రారంభించారు ప్రతాప్‌గారు, తమ కెదురుగా కూర్చొని అత్యతతో తాము చెప్పబోయేది వింటున్న కేశవరావుగారూ, సత్యవతీ, శంకర్‌లతో రాత్రి పన్నెండు గంటలకు, వారికి విడిదిగా ఇచ్చిన బంగళాలో, ఒక రూములో కూర్చొని ప్రతాప్‌గారి ప్రక్కన గణపతిగారు కూర్చున్నారు

ప్రతాప్‌గారూ, వారి కుటుంబమూ, పరివారమూ అంతా వేరొక బంగళాలో దిగారు, ఆనాటి మధ్యాహ్నమే తిరుపతి చేరుకొని. కేశవరావుగారు, బంధుమిత్రులతో తిరుపతి చేరుకొనేసరికి రాత్రి తొమ్మిది గంటలైంది. భోజనా లవీ అయినతరువాత, ప్రతాప్‌గారూ, గణపతిగారూ, కేశవరావుగారితో మాట్లాడాలనీ వచ్చారు. సత్యవతీ, కేశవరావుగార్ల ఉత్సాహం, సంతోషం వర్ణనాతీతం. వారికోసం విడిదిలో జరిగిన ఏర్పాట్లు, వారిని విస్తుపోయేటట్లు చేశాయి. ప్రతాప్‌గారు డబ్బులను నీళ్లలా ఖర్చుపెట్టడమే కాకుండా, ఆయన పరివారం ఆయన తరపున, తమకు చేస్తున్న మర్యాదకు సత్యవతీ, కేశవరావుగారలూ, వారి బంధుమిత్రులూ తబ్బిబ్బైపోతున్నారు ఇంత సంతోషంలోనూ సత్యవతిని బాధించిన విషయం, ఈ పెళ్లికి

"వివాహం జూదమని మీ అభిప్రాయమా?"

"అబ్బె కాదు! జూదంలో ఒకప్పుడు కాకపోతే ఒకప్పుడు గెలిచే అవకాశం ఉంటుంది.

డి. కళావతి (కడప)

తన అన్నగారైన ధర్మసూరిగారు రాకపోవటమే. వారికి ఆహ్వానం పంపితే, సంవత్సరంక్రితమే వారు కుటుంబంతోసహా రామవరం విడిచిపెట్టి వెళ్లిపోయారనీ, ఎక్కడికి వెళ్లారో ఎవరికీ తెలియదనీ తెలిసింది

"సుమారు, రెండు సంవత్సరాలకు పైగానే అయింది. నాకొక గాఢమైన విపత్తు సంభవించి తత్కారణంగా ఇంచుమించు నాకు మతి భ్రమించినంత పనైంది" అని ప్రతాప్‌గారు ఆగారు ఆయనకు ఆవిషయం జ్ఞాపకం రాగానే కొంచెం విచారం వచ్చి తల వంచుకున్నారు

శంకర్ అదిచూసి ఊరుకోలేకపోయాడు. 'మీరు ఆ విషయం కూడా మాకు పూర్తిగా చెప్పాలి" అన్నాడు దీనంగా ప్రార్థిస్తున్నట్లు గణపతిగారికి శంకర్ మాటలు నచ్చలేదు. "ఇప్పు డావిషయాలు ఎందుకు ?" అని మెల్లిగా అన్నారు. కాని ప్రతాప్‌గారు గణపతిగార్ని వారించారు.

"ఫరవాలేదు గణపతీ ! నేను వెనుకటి మనిషిని కాను. భగవంతుడు నాకు ఎంతో జ్ఞానం ప్రసాదించాడు. గురూజీ దయవల్ల సుఖదుఃఖాలు రెంటికీ తట్టుకోగల శక్తి వచ్చింది. శంకర్ నా పుత్రసమానుడు. అతనికి తప్పకుండా అన్ని విషయాలూ చెప్తాను" అని ప్రతాప్‌గారు తన కథ నారంభించారు

"నాకు ఒక్కర్తే ఆడపిల్ల. ఆమె దేవివరప్రసాదంవల్ల పుట్టిందని, 'దేవి' అని ఆమెకు నామకరణం చేశాను. ఆమె పుట్టిన దగ్గర్నుంచీ, నేనూ, నా భార్యా, ఆమె నెంతో ప్రేమగా చూసే వాళ్లం. అందులో దేవికి నాభార్యవద్దకన్నా నావద్దే ఎక్కువ చనువు చిన్నప్పటినుంచీ నా ప్రక్కలో పడుకొనేది. నాతోనే భోంచేసేది నేను ఏవూరు వెళ్తే ఆ వూరు వచ్చేది నాకు మొదటి నుంచిదీ దైవభక్తి హెచ్చు. నేను అనేకమంది మహాత్ముల్ని చూశాను. హిందూదేశంలో ఉన్న ప్రతి పుణ్యక్షేత్రాన్నీ నా భార్యతోనూ, బిడ్డతోనూ కలిసి తిరిగాను "

"దేవికి అయిదవ యేట నాకు ఒక మహాత్మునితో పరిచయం అయింది. ఆయన చాలా గొప్పవారు. కాశీలో ఆయన నాకు కలిశారు. ఆయన ఒక మహర్షి వారికి హృషీకేశంలో ఒక ఆశ్రమం ఉంది. ఆయన అప్పుడప్పుడు దేశ సంచారం చేస్తూంటారు వారిని మద్రాసు నాతో రమ్మని ఆహ్వానించాను అలాగే వస్తాననీ, కాని తను సాధారణంగా ఎవరింటికీ రాననీ, తనకొరకై కొన్ని ప్రత్యేక ఏర్పాట్లు కావాలనీ అవి చేయించి ఉంచితే త్వరలోనే వస్తాననీ చెప్పారు. నేను నా పని అవాళ్టికి ముగించుకొని విమానంలో బయల్దేరి మర్నాడు ప్రొద్దున్న మద్రాసు చేరాను. అక్కడ నాకు కనిపించిన ఆశ్చర్యమేమంటే నా గేటువద్ద వారు కూర్చొని ఉన్నారు. తరువాత కనుక్కోగా వారు ఆ క్రితంరోజు సాయంకాలమే మద్రాసు వచ్చారని తెలిసింది. నేను వెంటనే వారు సిద్ధపురుషులని గ్రహించాను. లేకపోతే, కాశీలో నాకు కన్పించిన కొన్ని గంటలలో మద్రాసు రావడం సిద్ధులకే గాని ఇతరుల కసాధ్యం "

"ఆనాటినుంచి వారే నా గురువులు. వారి యాజ్ఞను శిరసావహించడమే నా కర్తవ్యం. దేవిని చూసి గురువుగారు కూడా ఆమె భక్తి శ్రద్ధలకు ఎంతో సంతోషించేవారు అయితే నా రామెను ఎప్పుడూ సుఖీభవ' అని ఆశీర్వదించేవారు గాని ఆయుస్సు గురించి ఆశీర్వదించేవారు కారు మనస్సులో ఆ విషయం వారి నడగాలని ఉన్నా, వారితో మాట్లాడేటప్పుడు ఆ విషయం అడిగే సాహసం నాకు లేకపోయింది. వారు రెండు నెలలు నావద్దనున్నారు నాకు ఉపదేశం చేశారు అప్పటినుంచి ప్రతిసంవత్సరం హృషీకేశంవెళ్లి, మా కుటుంబంఒక నెలరోజులపాటు వారివద్ద ఉండి రావటంఅలవాటు "

"దేవిని ఒళ్లో వేశాను ఆమెకొరకు ఎన్నో రకాల పుస్తకాలూ, ఆట వస్తువులూ తెప్పించాను. ఆమె చదువు గురించి నేను స్వయంగా శ్రద్ధ వహించాను ఆమె తెలివితేటలు అద్భుతంగా ఉండేవి. ఒకసారి చెప్తే చాలు, ఎటువంటి విషయమైనా గ్రహించేది ఆమెకు వయస్సు ఎలా వచ్చిందో, ఆమె ఎలా పెరిగిందోకూడా మాకు తెలియదు. పదిహేనేళ్ళు నిండాయి. అప్పటికి ఆమె మెట్రిక్ ప్యాసయింది. సంగీతం, భరతనాట్యం కూడా నేర్చుకుంది. సంవత్సరాలు రోజులలా గడిచేయి హఠాత్తుగా దేవికి ఒకనాడు జ్వరం వచ్చింది. నాకు మతి పోయిన ట్లయింది. రెండు

మూడు గంటలలో, అనేకసార్లు వాంతులూ, విరేచనాలూ అయ్యాయి. పెద్దపెద్ద డాక్టర్లని పిలిపించాను. జబ్బేమిటో ఎవరికీ తెలియదు. కానీ అందరూ ఆశ విడిచిపెట్టేశారు. బొంబాయి నుంచీ, కలకత్తా నుంచీ కూడా డాక్టర్లను పిలిపించాను. కాని వారు రాకముందే ఆమె జీవితం అంతమయిపోయింది. ఆమె జీవితం కోసం నా ఆస్తి సర్వస్వంకూడా ధారపొయ్యడానికి సిద్ధపడ్డాను. కాని ఆమె చనిపోయింది అనేసరికి నాకు మతి చలించింది. డాక్టర్లంతా నాకు ట్రీట్‌మెంటు చెయ్య నారంభించారు. మొదట్లో, ఆమె చనిపోలేదనీ, ఎవరో ఆమెను దాచేశారని అనుమానంగా ఉండేది. అందర్నీ కాళ్లమీదపడి బ్రతిమాలేవాణ్ణి నా కూతుర్ని చూపించమని. తరువాత ఆమే తనంత తాను తిరిగి వస్తుందని ఎదురు చూసేవాణ్ణి. నా భార్య, ఒకవంక దేవి పోవడం, రెండవవంక నేను పిచ్చెక్కిపోవడం, సహించలేక మంచం ఎక్కింది. ఆమె పదిహేను రోజులలో కొంత కోలుకొంది నేను ఎవరు భోజనం తెచ్చినా ముట్టుకునేవాణ్ణి కాను. నా భార్య మంచంమీద పరున్న పదిహేనురోజులూ, అన్నం తినేవాణ్ణి కాను తరువాత ఆమె, తను దగ్గర కూర్చొని ఈమాటా, ఆమాటా చెప్పి భోజనం నాచేత చేయించి తను కొంచెం తినేది ''

''దేవి ఇక కన్పించదని నా మనస్సుకు తట్టేసరికి నెలరోజులు పట్టింది. అప్పటినుంచి ఆలోచిస్తూ మౌనంగా కూర్చొనేవాణ్ణి. ఈ జీవితం ఇంత దుఃఖమయమైనదనీ అంతవరకూ నాకు తెలియదు. నా తలిదండ్రులు వృద్ధులై చనిపోయారు. అదేదో లోకసహజమనిపించింది. కాని దేవి పోవడం అలా అన్పించలేదు ప్రతి నిముషం, ప్రతి క్షణం, ఆమె రూపం, ఆమె చేష్టలూ, ఆమె మాటలూ జ్ఞాపకమొస్తుండేవి ఇంట్లో ఏ వస్తువ చూసినా ఆమే జ్ఞాపకమొచ్చేది కొంతమంది మా కాపురం బొంబాయికి మార్చెయ్యడం మంచిదని సలహా ఇచ్చారు.''

''ఆసమయంలో మా గురూజీదగ్గర్నుంచి ఒక ఉత్తరం వచ్చింది. అది నా భార్య, ఆయనకు నా స్థితిగురించి రాసిన ఉత్తరానికి జబాబు నా భార్య, నా విచారం చూసి భయపడి ఆయనకు నా విచారం తగ్గేటందుకు ఏదైనా మార్గం చెప్పమని రాసింది. దానికి జబాబుగా ఆయన నాకొక ఆజ్ఞ ఇచ్చారు దానిప్రకారం నేను ఒక సంవత్సరముపాటు ఏదైనా మారుమూలగ్రామంలో అజ్ఞాతంగా గడపాలి నాతో, నా ధనాన్నేమీ తీసుకు వెళ్లరాదనీ, ఈ సంవత్సరకాలం సామాన్యుడిలా నా బుద్ధిబలంచేత ఏదైనా సంపాదించుకొని దానితో నా పొట్ట పోషించుకోవాలనీ వారి ఆజ్ఞ.''

''ఈ కఠినమైన ఆజ్ఞను చూసి నాభార్య చాలా భయపడింది. నేను ఆమెను ఓదార్చి, గురువాజ్ఞను శిరోధార్యమని భావించి, నా వ్యాపార బాధ్యతంతా గణపతికి అప్పజెప్పి బయల్దేరాను. ఆమె ఈ సంవత్సరకాలం కొంత ఆమె తలిదండ్రులవద్దా, కొంత మా గురువుగారివద్దా గడిపింది ''

''మద్రాసునుంచి బయల్దేరిన నాకు, రామవరం గ్రామంవద్దకు వచ్చేసరికి దిగ బుద్ధయింది. ఆగ్రామంలో ముందు నాకు పరిచయమైనది డాక్టరు మిశ్ర. ఆయనది చాలా నిర్మల హృదయం. త్రాగుబోతయినా, పరోపకారం అంటే వెనక్కితియ్యడు. నేను డబ్బు పోగొట్టుకున్నాననీ, ఉద్యోగాన్వేషణకు వచ్చానని తెలిసి, తనకు తోచినవిధంగా ఆదరించాడు ''

''తరువాత ఆ ఊళ్లో సత్యన్నారాయణగారి వద్ద ఉద్యోగం లభించింది. సూర్యం అనే ఒక వ్యక్తి, తన అమాయకత్వంవల్ల కంపెనీ డబ్బు మూడువేలు పేకాటలో ఓడిపోయి, చివరకు ఆత్మహత్యాప్రయత్నం చెయ్యబోతూంటే అతనిని వారించి, అతనికి ఉద్యోగమిమ్మని మద్రాసు గణపతి వద్దకు పంపాను.''

''ధర్మసూరిగారితో పరిచయమవడం నా అజ్ఞాతవాసంలో తరువాతిఘట్టం. వారమ్మాయి లలితను చూడగానే చనిపోయిన నా దేవే మరల నాకు కనిపించిం దనుకున్నాను. ఎందుకంటే లలిత, మూడుమూర్తులా దేవిలాగే ఉంటుంది. ఆనాటి నుంచీ లలితను చూస్తూ నేను క్రమంగా కోలుకున్నాను. లలితాశంకరు లొకరినొకరు ఎంతో ప్రేమించుకున్నారు. నా మనసులో, దేవి స్థానాన్ని లలిత ఆక్రమించుకొంది. కాబట్టి వీ రిరువురకు వివాహమయేట్లు చెయ్యాలని నేను సంకల్పించుకొన్నాను. నాకు, మీ పెద్దవాళ్ల పట్టుదలలు అర్థంలేనివిగా తోచాయి ''

''దినకర్ అనే ఒక యువకునితో నాకు రామవరంలో పరిచయమైంది. అతనూ, అతని భార్యా ఎంతో మంచివారు వారి అబ్బాయి 'రవి' అనేవాడు హఠాత్తుగా మరణించాడు. ఆ దంపతుల దుఃఖాన్ని నేను చూడలేకపోయాను. అసలే, నా పుత్రికావియోగంతో బాధపడుతున్న నేను, వారి దుఃఖంలో పాలు పంచుకొని వారి నోదార్చవలసి వచ్చింది ''

''రామవరంలో నాకు తటస్థపడిన మరొక వ్యక్తి కాంతారావుగారు. ఆయన ఏవో అద్భుతమైన ఆలోచనలు చేసి, జీవితంలోని యదార్థ దృష్టిని కోల్పోయి, తమ ఆస్తంతా పాడుచేసుకున్నారు. నేనూ మిశ్రా కలిసి, ఆయనకు అటువంటి అద్భుతాలమీద ఆశ పెట్టుకోవద్దనీ, ఉన్న దానితో తృప్తిపడమనీ బోధించాము ''

''వీరిని చూస్తూంటే ప్రతి మానవుణ్ణీ, ఏదో ఒక దుఃఖం ఆవరించి ఉందని గ్రహించాను ధనవంతులైనా, బీదవారైనా, యువకులైనా, ముసలివారైనా, అందరినీ కోరికలూ, అవి నెరవేరక పోవడంవల్ల కలిగే దుఃఖాలూ, ఆక్రమించుకొని ఉన్నతపథానికి వెళ్లనీకుండా అడ్డుతగుల్తున్నాయి. అయినా మానవహృదయంలో దయా, సానుభూతీ అనేవి ఉన్నాయనీ, వాటిద్వారా మానవుడు అమరత్వాన్ని పొందగలడనికూడా అనిపించింది. కారణమేమిటంటే, వారంతా నాయందు చూపిన అవ్యాజ ఆదరమే అందుకు నిదర్శనం ''

''ముఖ్యంగా ధర్మసూరిగారి కుటుంబంలోని వ్యక్తులంతా సామాన్యమానవులు కారు. వారు భరించిన కష్టాలు ఇన్నీ, అన్నీ కావు దుర్భర దారిద్ర్యా న్ననుభవిస్తూ, దాని శక్తికన్నా తమ శక్తి గొప్పదని నిరూపించారు. ఏనాడూ వారు భగవధ్యానం వదలలేదు. నిరాశతో క్రుంగిపోలేదు. కష్టాలవల్ల తమ ధైర్యం కోలుపోలేదు. ఎన్ని పరీక్షలు రావాలో అన్ని పరీక్షలూ వారికి వచ్చాయి. వాటికి నిలిచారు.''

''త్యాగం, ధైర్యం, ఓర్పూ, సహనం మొదలైన గుణాలు ఎక్కడో ఉంటాయని, ఏవో విపరీతపరిస్థితుల్లో అవి బయటపడ్తాయనీ అనుకుంటాం. ధర్మసూరిగారిలాంటి సామాన్యసంసారాల్లో నిత్యం వాటి అవసరం ఉంటూనే ఉంటుంది. అవి ప్రదర్శితమౌతూనే ఉంటాయి వాటిని గానంచేసేవారే నిజమైన కవులు. వాటిని గుర్తించినవారే నిజమైన విజ్ఞానవేత్తలు. వారికి సరియైన ప్రాధాన్యత నిచ్చినదే ఆదర్శ సంఘవ్యవస్థ.''

''చివరిరోజుల్లో నాకొక ప్రమాదం సంభవించింది. అది అతిసామాన్యమైనదేగాని అతి ప్రమాదకరమైనది. రాత్రిసమయంలో లలిత ఒకర్తీ, డాక్టరుకోసం రెండుమైళ్లు పరిగెత్తి వెళ్లి పిల్చుకువచ్చింది. ఆ డాక్టరు ఫీజు ఇమ్మంటే తాము ఎంతో పవిత్రంగా ఎంచుకుంటున్న వెంకటేశ్వర కవచా న్నిచ్చేసింది. వెంటనే డాక్టరు వచ్చి నా ప్రాణం కాపాడాడు. ఆ నెలరోజులూ వారంతా నాకు చేసిన సేవకు నే నెప్పుడూ వారికి కృతజ్ఞుడనై ఉండవలసిందే.''

''లలితను నేను పెంచుకుంటానని, అందుకు ధర్మసూరిగారి అనుమతి పొందాను అంతవరకూ నే నెవరినో వారికి తెలియదు. వెంటనే వా రందర్నీ మద్రాసు తీసుకువచ్చాను లలితపేరే 'దేవి'గా మార్చాను. మళ్లీ నా 'దేవి' ని నాకు భగవంతుడిచ్చాడనుకుంటున్నాను. శంకర్ ఆమెకు తగిన వరుడని ఈ వివాహం ఏర్పాటుచేశాను ''అని ఆగారు ప్రతాప్‌గారు.

సత్యవతి, ''అయితే ఇప్పుడు మా శంకర్ వివాహమాడేది మా లలితేనా ?'' అని అడిగింది

''అవును. అప్పుడు మీ లలితా, ఇప్పుడు మా దేవి. ఏం ? మీకేమైనా అభ్యంతరం ఉందా ?'' అని అడిగారు ప్రతాప్‌గారు.

కేశవరావుగారు, ''ఎంతమాత్రం లేదు. మీ అంత సహృదయత లేకపోవడంవల్ల, ఇంతకుముందే, వాళ్ల సంబంధాన్ని ఆమోదించలేకపోయాం. మీ అనుభవంతో మాకు జ్ఞానోదయం అయింది. మనస్ఫూర్తిగా మే మంగీకరిస్తున్నాం'' అన్నారు

''అది మీ తప్పుకాదు. సృష్టియొక్క రహస్యమే అది. అహంభావమనేది మానవుడి కండ్లను కప్పేసి, తన ఎదురుగానున్న సత్యాన్నే చూడలేకుండా చేస్తుంది. అందుకే మానవుడు తన అజ్ఞానాన్నీ, కోరికలనీ, మమకారాల్నీ, ద్వేషభావాన్నీ, ఆ విషయలోలత్వాన్నీ, ఆడంబరాన్నీ, అహంభావాన్నీ వదులుకొని తనదగ్గరకు రావాలని భగవంతుడు నిర్దేశించి, ఈ ఏడుకొండలపైన తన నివాసం ఏర్పరచుకొన్నాడు. ఒకొక్కకొండ దాటిన కొద్దీ మానవుడి మనస్సు కూడా ఔన్నత్యపథంలో ఒక్కొక్క మజిలీ దాటాలి ఈ కొండల్ని అధిగమించటంతో మన కల్మషాలన్నీ హరించాయి. పదండి ! స్వామి దర్శనం చేసి, వివాహాన్ని తొందరగా కానిద్దాం'' అని ప్రతాప్‌గారు లేవగా, వారితో అందరూ బయల్దేరారు.

★

భూగర్భంలోనికి సాహసయాత్ర

23వ పేజీ తరువాయి

పడుతున్న రాళ్లమధ్య వెతికిచూశాడు. నేను మాట్లాడలేకపోయాను; మానసికంగా, శారీరకంగా అలిసిపోయాను. గంటసేపటిదాకా కోలుకోలేకపోయాను.

వాన కురుస్తూనే ఉన్నది. కాని తీవ్రత అధికం అవటంచేత త్వరలో ఆగిపోతుందనిపించినది. ఏటవాలుగా వంగిఉన్న రాళ్లు మామీద వానపడకుండా కాపాడాయి. హాన్స్ కొంత ఆహారం 'తయారు' చేశాడుకాని, నేను ముట్టుకోలేకపోయాను. మాలో ప్రతిఒక్కరూ మూడురాత్రుల జాగరంతో అలిసిపోయి, కలతనిద్రలో మునిగిపోయాము.

మర్నాడు వానపూర్తిగా వెలిసిపోయినది ఆకాశం సముద్రంతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఉన్నది. తుపానుజాడ లేనేలేదు ప్రొఫెసర్‌గారు నేను లేవటంతో సంతోషంగా పలుకరించాడు ఆయన ఆహ్లాదం ఆశ్చర్యకరంగా ఉన్నది

"ఓహో, అబ్బాయ్!" అని కేక వేశాడు "బాగా నిద్ర పట్టిందా?"

ఆయన కంఠస్వరంబట్టి మేమింకా కోనిగ్ స్ట్రీస్‌లో మా ఇంటివద్దనే ఉన్నామా, అనుకోవచ్చు. ప్రొద్దున్న ఫలహారానికి వెడుతున్నానా అనిపించేట్లు ఉన్నది పాపం, గ్రాబెన్‌తో నా పెళ్లి ఈ దినమే జరుగుతున్నదా అనిపించినది!

అయ్యో! మా తెప్ప తుపానుగాలికి కొంచెం తూర్పుగా మళ్లినా జర్మనీక్రిందుగా, మా ప్రియమయిన హాంబుర్గ్ నగరం క్రిందుగా, ప్రపంచంలో నాకు ఇష్టమయినదంతా ఉండే ఆ వీధిక్రిందుగా వెళ్లేవారముకదా! అక్కడికి నూట ఇరవై మైళ్లకన్నా ఉండిఉండదు మా తెప్ప! కాని నిలువుగా నూటఇరవై మైళ్ల మందంఉన్న గ్రానైట్ రాయి అడ్డం!—ఉన్న ఒక దారీ మూడువేల మైళ్ల పొడవు!

విచారం కలిగించే ఈ ఆలోచనలు శీఘ్రంగా నా మనస్సులో మెదిలాయి. మా పెదనాన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వలేదు.

"రారా!" అన్నాడు. "నిద్ర పట్టిందో లేదో చెప్పవా?"

"బాగానే పట్టింది" అని ఒప్పుకున్నాను. "ఇంకా కుంటుతున్నాను, కాని మరేం ఫరవాలేదు"

"ఏం ఫరవాలేదు. కొంచెం అలసట, అంతే"

"కాని నువ్వు సంతోషంగా కనిపిస్తున్నావే, పెదనాన్నా?"

"ఆనందంగా అబ్బాయ్! పరమానందంగా ఉన్నది! వచ్చేశాం!"

"యాత్ర ముగిసినట్లేనా?"

"కాదు, ఎంతకీ అంతంకాని సముద్రం అవతలకి తిరిగి పొడినేలమీద ప్రయాణంచేయబోతున్నాం. భూగర్భంలోకి వెళ్లిపోతున్నాం!"

"పెదనాన్నా, ఒక ప్రశ్న వేయవచ్చునా?"

"తప్పకుండా వెయ్యవచ్చు, ఆక్సెల్."

"వెనక్కి ఎలా వెడతాం?"

"వెనక్కా! అయితే అక్కడకు చేరేముందే వెనక్కి వెళ్లటం ఎలా అని ఆలోచిస్తున్నావన్నమాట!"

"అదికాదు. ఎలా వెడతామో తెలిస్తే చాలు"

"అంతకంటే తేలికపని ప్రపంచంలో లేదు. భూతలంమీదికి కొత్తదారి కనిపెడతాం, లేదా, సాధారణంగా అందరూ చేసేట్లే, వచ్చిన దారినే తిరిగి పోదాం. ఇది మూసుకుపోయి ఉండదనుకుంటాను"

"అంటే తెప్ప బాగుచెయ్యాలన్నమాటేగా?"

"అంతే"

"మరి ఆహారంసంగతి? ఈ మహత్కార్యాలు సాధించేందుకు సరిపడా ఉన్నాయా?"

"ఉన్నాయ్. అనుమానంలేదు. హాన్స్ గట్టివాడు, సామాను చాలావరకు నీటిలో కొట్టుకుపోకుండా కాపాడిఉంటాడు. పోనీ. మనమే చూద్దాం!"

మా 'నివాసస్థానం' వదిలి వెళ్లాము. నాలోని ఆశ ఒక భయంవంటిది. నేలమీద మేము వచ్చి తాతినిబట్టి తెప్పమీద సామాను పూర్తిగా నాశనం

"ఓహ్! పార్లమెంటరీవ్యవహారాలలో మీ శ్రీమతి పాండిత్యం ఏంచెప్పను!" ఒక శాసనసభ్యుడు మరొక శాసనసభ్యుణ్ణి అభినందించాడు.

"ఎందుకుండదయ్యా? 15 ఏళ్ళు ఆవిడ మన శాసనసభకు అధ్యక్షురాలుగా పనిచేసిందిగా" అతడు తన ఉడుకుమోతు తనం బైటపెట్టుకున్నాడు.

ఓ. చిదంబరం (కర్నూలు)

అయిఉండాలి అనుకున్నాను. నేను పొరబడ్డాను. తీరం చేరుకునేసరికి హాన్స్ చుట్టూ అన్ని రకాల సామానులూ చక్కగా పేర్చిఉన్నాయి. మా పెదనాన్న కృతజ్ఞతతో అతని చెయ్యి పట్టుకుని ఊపాడు. ఈ మనిషి, మేము నిద్రపోతూఉండగా, మానవాతీతమయిన విశ్వాసంతో కష్టపడి తన ప్రాణం కోసంకూడా లెక్కచెయ్యకుండా విలువగల వస్తువు లన్నిటినీ కాపాడాడు.

అంటే, అసలు నష్టపోలేదనికాదు—మా ఆయుధాలు లేవు, కాని అవి లేకపోయినా ఫరవాలేదు. మా తుపాకిమందు చెడిపోకుండా అల్లాగే ఉన్నది.

"సరే!" అని అరిచాడు ప్రొఫెసర్‌గారు. "తుపాకులు పోతే వేటాడవలసిన అవసరం ఉండదు!"

"బాగా చెప్పావ్. కాని శాస్త్రపరికరాలమాట?"

"ఇదుగో 'మానో మీటర్'. ఇది అన్నిటికన్నా ముఖ్యమయినది. దీనికోసం తక్కినవన్నీ వదులుకుంటాను! దానిసహాయంతో లోతు లెక్కవేస్తాను. భూగోళకేంద్రం చేరుకోగానే తెలుసుకుంటాను. ఇదే లేకపోతే మరీ దూరం వెళ్లిపోయి భూమి అవతల వైపుకి పోయి ఊరుకుంటాం!"

ఆయన ఉత్సాహం నాకు తగలలేదు.

"దిక్సూచి మాటేమిటి?"

"ఇదిగో ఈ రాయిపైన—చెక్కు చెదరకుండా ఉంది క్రోనోమీటర్, థర్మామీటర్‌లు కూడా ఇవిగో. ఆహా, మనవేటగాడు నిజంగా వెలలేని మనిషి!"

శాస్త్రపరికరాలవిషయంలో కావలసినవి అన్నీ ఉన్నాయన్నమాట నిజమే. పాత్రలు, పనిముట్లు విషయమంటారా, నిచ్చెనలు, త్రాళ్ళు, పారలు, మొదలయినవి ఇసుకమీద చిందరవందరగాపడి ఉండటం చూశాను.

కాని ఆహారం సంగతి ఏమిటి అన్న ప్రశ్నకు సమాధానం దొరకలేదు

"మన ఆహార పదార్థాలు?" అన్నాను.

"పరీక్షచేసి చూద్దాం" అన్నాడు మా పెదనాన్న.

ఇవి ఉన్న పెట్టెలు చెడిపోకుండా అలాగే ఉన్నాయి. సముద్రంలో పడి పాడయిపోలేదు. బిస్కట్లు, ఉప్పు చల్లిన మాంసం, జిన్, ఎండబెట్టిన చేపలు నాలుగు నెలలకు సరిపడా ఉన్నాయి.

"నాలుగు నెలలు!" అని అరిచాడు మా పెదనాన్న "కిందకివెళ్లి తిరిగి రావటానికి చాలు—మిగిలిపోయిన దానిలో సెయింట్ జాన్స్ కాలేజీలోనాసహాధ్యాయులకు మంచి విందు ఏర్పాటు చేస్తాను!"

మా పెదనాన్న స్వభావం నాకు ఈ పాటికి అలవాటు అయిపోయి ఉండాలికాని, ఈ మనిషి నాకు ఇంకా ఆశ్చర్యం కలిగిస్తూ ఉంటాడు.

"ఇప్పుడు మన నీటిసరఫరా చూసుకోవాలి" అన్నాడు. ఈ గ్రానైట్‌లోని పల్లాలలో వాననీరు నిలిచిఉన్నది. దాహంవల్ల బాధ ఉండదు. ఇక తెప్ప సంగతి: హాన్స్ దీనిని బాగుచెయ్యాలని నా సూచన కాని, అంత ఉపయోగం ఉండదని నా అభిప్రాయం"

"ఎందుకనంటావ్?" అని ఆశ్చర్యంగా అడిగాను.

"నా కలా తోచిందబ్బాయ్! వచ్చినదారినే తిరిగి వెళ్లమని నా నమ్మకం."

ప్రొఫెసర్‌గారివంక అపనమ్మకంతో చూశాను. మతి తప్పినదా అనే అనుమానం కలిగినది. కాని ఆయన ఊహ సరియైనదని ఆయనకీ తెలియదు!

"ఫలహారం కానిద్దాం, రా" అన్నాడు.

ఆయన వేటగానికి ఏవేవో చెప్పి, ఒక ఎత్తు ప్రదేశంమీదకు ఎక్కివెళ్లాడు. నేనూ వెంట వెళ్లాను. పైన ఎండిన మాంసం, బిస్కట్, టీలతో మంచి భోజనం చేశాము. ఇది నా జీవితంలోనే నేను చేసిన రుచికరమయిన విందులలో ఒకటి అని ఒప్పుకొని తీరాలి. పరకడుపు, తాజాగాలి, కావలసినంత వ్యాయామం—ఇవన్నీ కలిసి మంచి ఆకలి కలిగించాయి

భోజనం చేస్తున్నప్పుడు మా పరిసరాలు గురించి మా పెదనాన్నను అడిగాను

"ఇది తెలుసుకొనటం కష్టం" అన్నాను.

"సరిగ్గా తెలుసుకొనటం కష్టమే," అని అంగీకరించాడు. "కష్టమేమిటి, అసలు సాధ్యంకాదు తుపానులో మన తెప్పవేగం అంచనావెయ్యలేక

పోయాము ఏ దిక్కు ప్రయాణం చేసింది తెలీదు అయినా ఊహించవచ్చునేమో!"

"మన చివరి 'పరిశీలన' గేజిర్ ఉన్న ద్వీపంమీద.."

"ఆక్సిల్‌ద్వీపం అను అబ్బాయ్! భూగర్భంలో కనిపెట్టిన మొదటిద్వీపానికి నీ పేరుపెట్టి గౌరవిస్తే కాదనకు!"

"అలాగే. ఆక్సిల్‌ద్వీపం చేరినప్పుడు ఎనిమిది వందల పదిమైళ్ల సముద్రం దాటాము. ఐస్‌లాండ్‌కు పద్దెనిమిదివందలమైళ్ల దూరంలో ఉన్నాము."

"బాగుంది! అవిధంగానే లెక్కవేసిచూద్దాం. నాలుగురోజులు తుపానులో రోజుకి రెండువందల యాభై మైళ్లకు తక్కువ ప్రయాణం చేసిఉండవు"

"అలాగే అనుకుందాం అంటే మొత్తంమీద తొమ్మిదివందలమైళ్లు అదనంగా వెళ్లామన్న మాట"

"అవును—లిడెన్‌బ్రోక్ సముద్రతీరంనుంచి తీరానికి పద్దెనిమిదివందల మైళ్లపైన ఉందన్నమాట. ఆక్సెల్, ఇది మధ్యధరా సముద్రంతో పోటీచేసేటంత పెద్దదని గ్రహించావా?"

"వెడల్పుమాత్రం దాటామనుకుంటే ఇది అంత పెద్దదే అనుకోవచ్చు."

"అదీ సాధ్యమే!"

"ఇంకొక సంఘటన గమనించండి" అన్నాను. "మన లెక్కలు సరియైనవే అయితే మన నెత్తిమీద మధ్యధరాసముద్రం ఉంది."

"అవును, ఉన్నది!"

"రైక్ యావిక్ రెండువేల ఏడువందలమైళ్ల దూరంలో ఉన్నాం కాబట్టి ఉన్నదనే చెప్పాలి!"

"బాగానే ఉన్నదికాని అబ్బాయ్ మనం ఏ టర్కీ కిందనో, అట్లాంటిక్‌సముద్రం కిందనో, ఉండకుండా మధ్యధరా సముద్రంకిందనే ఉన్నామని ఎలా చెప్పగలం, ప్రయాణం నేరుగా సాగితే తప్ప?"

"నేరుగానే సాగింది గాలి ఒకే దిక్కుగా వీచింది. ఈతీరం గ్రాబిన్ నౌకాశ్రయానికి ఆగ్నేయంగా ఉంది"

"సరే, దిక్సూచి చూసి తెలుసుకోవచ్చు. ఏదీ దిక్సూచి!"

ప్రొఫెసర్‌గారు హాన్స్ పరికరాలు అన్నీ అమర్చి ఉంచిన రాతివైపు నడిచాడు. చిన్న పిల్లవానివలె సంతోషంగా, ఉత్సాహంగా ప్రవర్తిస్తున్నాడు. చప్పట్లుకొట్టాడు. వింతవైఖరులు దాల్చాడు! నేనూ కుతూహలంతో ఆయనవెంట నడిచి వెళ్లాను, నా అంచనాలు సరియైనవో కావో తెలుసుకునేందుకు.

రాయి చేరుకొనగానే మా పెదనాన్న దిక్సూచి తీసి అడ్డంగా పట్టి చూశాడు దిక్సూచిలోని 'ముల్లు 'వణుకుతూ, ఇటూ అటూ ఆడుతూ, చివరకు అయస్కాంతశక్తి ఆకర్షణ ప్రకారం ఒక విధంగా ఆగిపోయినది.

మా పెదనాన్న దానివంక గుడ్లప్పగించిచూశాడు. కళ్ళు నలుపుకుని తిరిగి గుడ్లప్పగించి చూశాడు. చివరకు, అయోమయంగా నావైపు తిరిగాడు.

"ఏమిటి?" అని అడిగాను.

'దిక్సూచిని నువ్వే పరీక్షించ'మన్నట్లు సంజ్ఞలు చేశాడు. ఆశ్చర్యంగా చిన్న కేక ఒకటి వెయ్యకుండా ఉండలేకపోయాను. ముల్లు 'ఉత్తరం' అని చూపించే దిక్కు మేము దక్షిణం అనుకుంటున్న దిక్కు! సముద్రంవైపుకాక, నేలవైపు సూచిస్తున్నది!

దిక్సూచి ఆడించాను! జాగ్రత్తగా పరిశీలించాను బాగానే ఉన్నది ముల్లు ఎటువైపు త్రిప్పినా ఎదురుచూడని ఈ దిక్కుకే మళ్లీ వచ్చి ఆగిపోతున్నది

అంటే, తుపాను ఇంకా రేగుతూ ఉండగా గాలి మాకు తెలియకుండా మారి, మా తెప్పను మేము వెనుక వదిలి వచ్చివేశాము. అనుకున్న తీరానికే తీసుకువచ్చి వదిలినదన్నమాట

37

ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్‌ను కదిల్చివేసిన భావాల పరంపర వర్ణించటం నా సాధ్యంకాదు ఆయన ఆశ్చర్యం, అపనమ్మకం, కోపం వీటిని వర్ణించలేను. ఒక మనిషిలో అంత కలవరం, అసహనం నేను

లెక్కల మాస్టారు పాఠం చెబుతూ, బోర్డుమీద ఒక సరళ రేఖ గీశారు.

"మీ గీత బాగులేదండీ!" సుబ్బారావు అమాయకంగా అన్నాడు.

"అవునురా! నాగీత బాగులేకే నీకు పాఠం చెప్పవలసి వచ్చింది" సన్నగా నవ్వుతూ మాస్టారు చురక తగిలించారు.

జి. వెంకటేశ్వరప్రసాద్ (విజయనగరం)

చూడలేదు. శ్రమపడి చేసిన నౌకా ప్రయాణం, దారుణమైన అపాయాలు, ఇవన్నీ తిరిగి జరగవలెనా! ఎక్కడ బయలుదేరామో అక్కడే ఉన్నాము!

కాని మా పెదనాన్న శీఘ్రంగా తన విజయం చాటించాడు.

"ఓహో! విధి నన్నీవిధంగా మోసం చేస్తోందన్నమాట!" అని అరిచాడు. "పంచభూతాలు నా కెదురుతిరిగాయన్నమాట! గాలి, అగ్ని, నీరు కలిసి నాగమనం ఆపుతున్నాయా! సరే! నా మనోబలం ఎటువంటిదో చూస్తాయి నేను లొంగను. నా దారినుంచి కొంచెమయినా తప్పను ఎవరు గెలుస్తారో చూస్తాను, మానవుడో, ప్రకృతో!

రాయిమీద కోపంగా నుంచునిఉన్న ఓటో లిడెన్‌బ్రోక్ దేవతలనుఎదిరించిన 'అజాక్స్' (Ajax) వలె ఉన్నాడు. కాని ఈ అర్థంలేని ఆవేశం అరికట్టటమే మంచిదని కలిగించుకున్నాను

"నే చెప్పేది విను" అన్నాను దృఢంగా "ఇక్కడ కీర్తితృష్ణకికూడా పరిమితి అంటూ ఉంది. అసాధ్యమయినదానిని ఎదిరించి లాభంలేదు. సముద్రయానం చేసేందుకు సిద్ధంగాలేము. పదిహేను, పద్దెనిమిది వందలమైళ్ళు విరిగిన తెప్పమీద దాటలేము. తెరచాప ఏదీ? దానికి కావలసిన స్తంభం? తుపానులలో కొట్టుకుపోతాం. తిరిగి ఈ అసాధ్యమయిన నౌకాయానం చేస్తాననటం ఉన్మాదం!"

పది నిముషాలు ఈవిధంగా వాదించాను. ప్రతివాదన లేదంటే దానికి కారణం ప్రొఫెసర్‌గారి నిర్లక్ష్యమే. నేను చెప్పినమాట ఒకటి కూడా వినిపించుకోలేదు.

"తెప్ప ఏదీ!" అని కేక వేశాడు.

ఆయన సమాధానం ఇది. నా వాదనలు, ప్రార్థనలు, ఎత్తిపొడుపు అంతా వ్యర్థం. గ్రానైట్‌కన్నా కఠినమయిన నిశ్చయం నాకు తటస్థించినది.

హాన్స్ అప్పుడే తెప్ప బాగు చేస్తున్నాడు. ఈవింత మనిషి మా పెదనాన్న మనస్సులో ఏమి ఉన్నదో చెప్పగలడనుకుంటాను. కొన్ని 'సుర్టార్ బ్రాండర్' ముక్కలతో తెప్పను గట్టిగా బిగించి కట్టాడు. తెరచాప ఒకటి అప్పటికే గాలిలో రెపరెపలాడుతున్నది.

ప్రొఫెసర్‌గారు 'గైడ్'తో ఏదో చెప్పాడు. సామానులు తెప్పమీద ఎక్కించారు. ప్రయాణానికి సంసిద్ధులయ్యాము. వాతావరణం నిర్మలంగా ఉన్నది. ఆగ్నేయందిక్కు గాలి వీస్తూనే ఉన్నది.

నేను చేయగలిగినది ఏమిటి? వా రిద్దరినీ ఒంటరిగా ఎదిరించనా? వీల్లేదు! హాన్స్ గనుక నావైపు ఉంటేనా! కాని లేదు! ఈ ఐస్‌లాండర్ అసలు వ్యక్తిగత అభిప్రాయాలు పూర్తిగా వదులుకున్నట్లు కనిపిస్తున్నాడు. స్వామి ఆజ్ఞను ఇంతగా పాటించే భృత్యుడిని నేను కుదుర్చుకొనలేను! వెంట వెళ్లటం కన్నా నేను చేసేది ఏమీలేదు.

తెప్పమీదవెళ్లి కూర్చోబోయాను. కాని మా పెదనాన్న నన్ను వారించాడు.

"రేపటివరకూ బయలుదేరటంలేదు" అన్నాడు.

ఏది వచ్చినా తల ఒగ్గడమే ఉత్తమమన్నట్టు, సరే అన్నాను.

"దేనినీ అశ్రద్ధ చెయ్యరాదు" అన్నాడు. "విధి మనల్ని ఈ తీర భాగంవద్దకు తీసుకువచ్చింది కాబట్టి దీనిని పరిశీలించకుండా వెళ్లను"

మేము మళ్లీ ఉత్తరంవైపు తీరం చేరుకున్నా మేము వదిలివచ్చిన చోటులేమని మీకు గుర్తుచేస్తాను. గ్రాబెన్ నౌకాశ్రయం పడమరగా ఉండి ఉండాలి. ఈ క్రొత్తప్రదేశం పరిశోధన చెయ్యటంలో తప్పేమి ఉన్నది?

"మంచిది" అన్నాను "చూడటానికేముందో కనుక్కుందాం!" హాన్స్‌ని అతని పనికి వదిలివేసి బయలుదేరాము. అలలు పడేచోటికీ 'గోడ' పైకి లేచే చోటికీమధ్యఉన్న ప్రదేశం చాలా విశాలంగా ఉన్నది. అరగంటసేపునడిచినా గోడ చేరుకునేవారము కాదు. మా పాదాలక్రింద లెక్కలేనన్ని ఆల్చిప్పలు, గుల్లలు పగిలిపోతున్నాయి. కొన్ని పెద్ద 'పెంకులు' చూశాను. వీటిలోకొన్నిటి 'వ్యాసం' పది హేను అడుగులదాకా ఉన్నది ప్లియోసీన్ (Pliocene) దశకు చెందిన గ్లిప్టోడన్ (Glyptodon) అని అనిగ్రహించాను ఆధునికయుగంలో వీటి ప్రతినిధి చిన్న ఆర్మడిల్లో (Armadillo)! ఇంకా పైన ఇసుక మెట్లుమెట్లుగా పేర్చ

నీటి ఉండటంచూసి, ఒకప్పుడు సముద్రం ఈ నేలను కప్పిఉండేదని తెలుసుకున్నాను అక్కడే పడిఉన్న రాళ్లమీద అలలగుర్తులు స్పష్టంగా కని పిస్తున్నవి

భూగర్భంలో మూటఖరవై మైళ్లక్రింద ఇంత మహా సముద్రం ఉండటానికి కారణం కొంతవరకూ చెప్పవచ్చు. నా అభిప్రాయంలో, పైన నీరు కొద్ది కొద్దిగా ఒక సందు ద్వారా భూగర్భాంతరాలలోకి కారిఉండాలి ఈ సందు ఒకప్పుడు మూసుకు పోయిఉండాలి లేకపోయినట్లయితే ఈ 'గుహ' అంతా నీటితో నిండిపోయి ఉండాలికదా! బహుశః ఈ నీటిలో కొంతభాగం ఆవిరిగా మారిపోయినదేమో? భూగర్భంలో వేడికి తక్కువ లేదుకదా! పైన తేలుతున్న మేఘాలకు, విద్యుత్ ప్రసారాలకు కారణాలు ఈవిధంగానే చెప్పుకోవాలి తుపానులకు కూడా కారణాలు ఇవే అయి ఉండాలి

ఈ సిద్ధాంతం నాకు వచ్చినది. ప్రకృతి వైచిత్ర్యాలు ఎంత ఆశ్చర్యకరంగా ఉంటేనేమి, భౌతికమయిన కారణాలు కలిగి ఉంటాయి.

నీరు ఇంకటంవల్ల ఏర్పడిన నేలమీద నడుస్తున్నా మన్నమాట ప్రొఫెసర్‌గారు దారిలో కనిపించిన ప్రతి ద్వారమూ పరీక్షించాడు ఎక్కడ ఏ ద్వారం చూసినా దాని లోతు తెలుసుకొనటానికి ప్రయత్నించేవాడు

లిడెన్‌బ్రోక్ సముద్రతీరం వెంబడే ఒక మైలు దూరం నడిచాము నేల ఎందుకో ఆకస్మాత్తుగా మారి

భూగర్భంలోనికి సాహసయాత్ర

పోయినది. ఎప్పుడో ఒక బలమయిన భూకంపంవల్ల చిందరవందరగా కదిలిపోయినట్లున్నది. చాలాచోట్ల భూమి లోపలిభాగాలు పైకి పొడుచుకుని కని పించాయి.

గ్రానైట్ ముక్కలతో కలిసిఉన్న తక్కిన శిలావిశేషాలు కుప్పలుకుప్పలుగా పడిఉన్న నేల మీద నడవటం కష్టంగానే ఉన్నది ఇలా కొంత దూరం వెళ్లామో లేదో మా కళ్లకు ఒక వింత దృశ్యం కనిపించినది ఎముకలతో నిండిఉన్న ఒక పెద్ద క్షేత్రం చూశాము. ఇరవై యుగాల జీవాల స్మశానమా అనిపించేట్లు ఉన్నది గుట్టలు గుట్టలుగా ఉన్న ఎముకలు కనుచూపుమేర దాటిపోయేవరకూ పరిచి ఉన్నాయి

భూమిమీద 'మ్యూజియం' (Museum) లలో మాత్రం కనిపించే జంతువుల అస్థిపంజరాలు మా కాళ్లముందు పడిఉన్నాయి. మేము నడుస్తూ ఉంటే పుల్లలు విరిగినట్లు విరుగుతున్నాయి ఈ 'అస్థికలకోశం'లోని పంజరాలను శాస్త్రవద్ధ లలో నిర్మించటానికి వెయ్యిమంది కూవియర్ (Cuvier) లు చాలేవారు కాదు!

నాకు నోట మాట రాలేదు. మా పెదనాన్న ఆకాశం వైపుకి చేతులు ఎత్తాడు. తెరుచుకున్న నోరు, లోతు వెనుక మెరుస్తున్న కళ్లు, పైకి క్రిందికి ఆడుతున్న అతని తల, ఇవన్నీ ఆయన ఆశ్చర్యం తెలుపుతున్నాయి. అసంఖ్యాకములయిన లెప్టోతిరియా, మెరికోతిరియా, లోఫియోడన్‌లు మొదలయినవాటి ముందు నుంచుని ఉన్నాడు. ప్రళయానికి పూర్వం ఉన్న జీవుల అస్థిపంజరాలు ఆయన కోసమా అన్నట్లు ముందు పేర్చి ఉన్నాయి. పుస్తకాలంటే ప్రాణం ఇచ్చే ఒక వ్యక్తికి హఠాత్తుగా అలెక్సాండ్రియా గ్రంథాలయంలో వెళ్లిపడితే ఎలా ఉంటుంది? (ఈ గ్రంథాలయం పుస్తకాలన్నీ ఒమార్ (Omar) తగలపెట్టించాడుట నీటి బూడిదలోనుంచి పుస్తకాలన్నీ పునర్జన్మ ఎత్తితే?) మా పెదనాన్న, ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్ ఎటువంటివాని షా తెలుస్తుంది!

కాని ఈ ధూళిలో వేగంగా నడుస్తున్న ఆయనకు ఇంకా గొప్ప అద్భుతం ఒకటి సంభవించినది: ఒక పుర్రె దొరికినది వణుకుతున్న గొంతుకతో ఇలా అరిచాడు:

"ఆక్సెల్! ఆక్సెల్! మనిషి పుర్రె!"

"మనిషిపుర్రేనా పెదనాన్నా!" అని నేను ఆశ్చర్యంతో అడిగాను. నా సంభ్రమం ఇంతా అంతా కాదు

"అవునబ్బాయ్! ఇప్పుడే మంటారు మిల్న్—ఎడ్వార్డ్‌స్‌గారూ? మీరేమంటారు క్వాత్‌ర్‌ఫాజ్ గారూ? మీరే గనుక నేను—ఓట్టో లిడెన్‌బ్రోక్‌ని—ఉన్నచోట ఉంటేనా!" (సశేషం)

ఏమిటి వగైరా ప్రశ్నలకి సమాధానాలు వెతుక్కుంటూ, మానవజాతి చరిత్ర సమస్తం అర్థం చేసుకోవాలి పెద్దపెద్ద లావుపాటి పుస్తకాల్లో దాక్కున్న అనంత విజ్ఞానంలో మునిగి, లోతు తెలుసుకోవాలి! .. ఎన్నో కోరికలు, ఆశలు!

కాని, అవేవీ నిజాలవకుండానే, మెట్రిక్‌తో ముగించి, ఇడివంతులై, పెళ్లి చేసుకుని, సంసారంలో పడ్డాడు రామయ్యగారు

ఇహ అతర్వాతనుంచి మొన్న మొన్న అరవై యేళ్లు నిండేదాకా తనకేం జరిగిందీ తనకే తెలియదు. ఈ సముద్రంలో పడి మునిగాడా, తేలాడా, ఎంతకాలం తేలాడు, మళ్లీ యెప్పుడు మునిగాడు— యివన్నీ యిప్పుడు తీరిగ్గా కూర్చొని నెమరేసుకుంటూ అంచనా కట్టాల్సిందే గాని, అప్పట్లో అంతుపట్టేవి కావు తండ్రి పోగానే ఇడివంతులు ఉద్యోగానికి రాజీనామా యిచ్చి ఆ వూరికి మకాం మార్చేశాడు అప్పట్నుంచి పొలం చూసుకోడమే పని ఈ నలభై ఏళ్లలో తండ్రి చేసిన అప్పులు తీర్చడం, తల్లి చావు, పెళ్లాం పురుడు, పిల్లల రోగాలు, చదువులు, పెళ్లిళ్లు, గాలివాన, పంట నష్టం, ఎద్దు పోవడం—లాంటి వెన్నో విడివిడిగా, ఒకోసారి కలిసి కొన్ని కొన్ని మళ్లీ మళ్లీ ఆయన ఆలోచనల్ని ఆశల్ని మింగేశాయి

చివరి కాయన, తన ఆశలు కోరికలు తీరడంలోకన్నా పెళ్లాం, పిల్లల ఆశలు కోరికలు తీర్చడంలోనే ఎక్కువ తృప్తి, ఆనందం పొందాల్సి వచ్చింది ఎప్పుడన్నా దారితప్పి ఏ కొద్దిపాటి విరామమన్నా మిగిల్తే, ఏ కావ్యమో చదువుకొని, తన

కలలు పండినరాత్రి

16-వ పేజీ తరువాయి

గమ్యంవైపు ఓ అర్ధంగుళమైనా కదిలినట్టు తృప్తిపడేవాడు

పెద్దపెద్ద పట్నాలంటే ఏదో అభిమానం ఆయనకి ఆ జీవితంమీద ఏదో మోజు న్యాయం, ధర్మం అక్కడ దొరికినంత త్వరగా తేలిగ్గా ఈ పల్లెటూర్లో దొరకవనుకుంటాడు అలాగే, లావు పాటి పాత పుస్తకాలంటే అపారమైన గౌరవం. ఆ పల్లెటూరి పరిసరాల్లో, మనుల్లో ఎంత లోతుగా పాతుకుపోయినా, ఈ రెంటిమీది మమతా ఆయనలో చెక్కు చెదరలేదు

ఇన్నాళ్టి కాయన జీవితం ఓ గాడిలో పడింది అప్పులూ తనఖాలు మంచి యిల్లూ, పొలం విడిపించాడు. ఆయన అయిదెకరాల చెక్క, ఆ చుట్టు పక్కలకంతకీ మంచి పొలం. ఇంక తన కేబెంగా లేదు ఈ క్షణంలో, 'రా, పోదాం' అని యమదూత లొచ్చి పిలిస్తే విస్పంశయంగా, 'చలో' అనేయొచ్చు తను ఒంటరి తన అవసరం ఎవరికీ లేదు, ఎవరి అవసరమూ తనకీ లేదు.

భార్య పోయింది కొడుకు లిద్దరూ రెక్కలమీద ఆధారపడి దూరంగా వెళ్లిపోయారు ఒకడు డాక్టరు ఒకడు ఇంజనీరు తను మిగిల్చిన కాస్త వాళ్ల కక్కర్లేదు. ఆ యిల్లూ, పొలం ఒక్కగానొక్క కూతురికి రాసిచ్చేశాడు. అల్లుడా వూర్లో పెద్ద మోతుబరి. కూతురూ, అల్లుడూ తమ దగ్గి రుండమని కాళ్లా వేళ్లా పడ్డారు ససేమిరా అన్నాడు రామయ్య

"ఇలా ఎత్తయిన దిబ్బమీద కూర్చొని మీ సంసార జంజాటాన్నలా చూస్తూ నవ్వుకుంటూంటాను. పొట్ట గడుపుకోడానికి నాక్కాస్త వడేస్తూండండి, చాలు" అదే ఆయన వాళ్ల కిచ్చిన సమాధానం

ఊరి బయట పొలం పక్కగా మెరకమీద ఓ పూరిగుడిసె వేసుకున్నాడు అందులోనే మకాం. తనే వంట కొబ్బరిమట్టల్ని మధ్యకి చీల్చి, ఒక దానిమీ దొకటి ఉంచి పక్కలాగా పేనాడు వచ్చి ఉన్నంతకాలం చల్లగా, మెత్తగా ఉంటాయి అరిగాగానే మరో కొత్త పరుపు! ఊరు లైబ్రరీలోంచి లావుపాటి పుస్తకాల్ని తెచ్చుకుని ఓపిగ్గా చదివేవాడు ఒకోసారి ఏం చేయకుండా లేత ఎండలో మెరిసే ఏటి యిసకకేసి చూస్తూ కూర్చొనిపోయేవాడు. జీవితంలో ఎన్నడూ కని విని యెరుగని అనంతమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యం! పండుటాకు! పట్టున్నంతకాలం యిష్టమొచ్చినట్టు రెపరెపలాడుతుంది. లేనప్పుడు ఏ గొడవా లేకుండా రాలిపోతుంది

తెల్లటి గడ్డం, జుట్టు, మొలని తెల్లపంచ, గుడిసె ముందు చలనం లేకుండా ముక్కాలి పీట మీద, గంటలకొద్దీ యేటో చూస్తూ కూర్చొని పోయే ఆయన్ని చూస్తే, మన ఋషులనేవాళ్ళు ఇలానే ఉండేవాళ్లేమో అనిపించేది

మొదట్లో, గడియారంలాంటి పాత జీవితపు అలవాట్లు తప్పి నడవడం కష్టమైం దాయనకి.

అయిపోయింటోకే లేచి యిల్లూ, వాకిలీ తుడవడం, తుడుస్తూ పూలమొక్కలకి నీళ్ళుపెట్టి ఏట్లో మునగడం, పన్నెండు గంటలకి తిండి, చీకటి పడ గానే నిద్ర.

కాని, నెమ్మదినెమ్మదిగా ఆయనకే గాదు గిద్దు బ్రతుకంటే లోత ఎక్కువైంది ఇల్లూ వాకిలీ రోజూ ఎందుకు తుడవాలి ? ప్రొద్దున్నే స్నానం చేయకపోతే నేం ? ప్రతీదీ వేళప్రకారం చెయ్యాలనేక్కడుంది ? అసలు చెయ్యకపోతే ఏ దేవు డేడ్చాడు ? .... ఈ ప్రశ్న లెన్నిటితోనో నత మతమయి, చివరికి తన నిన్నాళ్ళూ నడిపిన నియమాలు, కట్టుబాట్లు జానిసచిప్పాలనీ, వాటి మీద యిప్పటికన్నా తిరుగుబాటు చెయ్యాలనీ నిర్ణయించుకున్నాడు రామయ్యగారు.

ఆ తర్వాత పట్టుదలగా ఏడెనిమిది గంట లయినా పక్క వదిలేవాడు గాదు ఒకోసిరి యిల్లు తుడవడం, అన్నం తిన్నవెంటనే శుభ్రం చెయ్యడం మొదలైన మామూలు పనుల్ని కావాలని మర్చిపోయేవాడు. ఇదివరకట్లా చీకటిపడ్డంతో పక్కని చేరడం మానేశాడు.

అలా చీకట్లో కూర్చుని నక్షత్రాలు, ఏరు, తోట, ఊరు యివన్నీ దూరాన్నుంచి ఒక్కడూ చూస్తూంటే, రామయ్యకి ఏవో కొత్త అందాలు, రుచులు తెలుస్తున్నట్టు, తన కీమునలితనమంతా పోయి మళ్ళీ యౌవ్వనంతో అడుగు పెడుతున్నట్టు అనిపించేది చంద్రుడికి మనకీ మధ్య విశాల అవకా శాల్ని నింపే మెత్తని పొగలాంటి వెన్నెల, ఏరు ఎగబోసిన చల్లగాలికి రావాకులూ పచ్చి గడ్డి యుగ ళంగా పలికే రహస్యాలు, అర్ధరాత్రి కలత నిద్రలోంచి తల్లిపిట్ట, పిల్లకోసం మత్తుగా గునిసే జోలపాట — ఇవన్నీ చూస్తూ, వింటూ, లోకానికంతకీ యెత్తుగా, దూరంగా ఆ దిబ్బమీద నిశిరాత్రి ఒంటరితనంలో, ఈ నగ్నంగా నిద్ర పోతూన్న ప్రపంచంపైపు చేతులు జాచి ఒక లోకం మూగ ఆరాధనలో తన్మయుడై ఎన్నో గంటలు నిలబడి పోయేవాడు

నెమ్మదిగా ఊర్లో రావితాతకి పిచ్చెక్కిందనో, ఎక్కుతూందనో పుకార్లు మొదలయినాయి ఆయన చేసే ప్రతిపనీ పరిశీలించేవారు. గుచ్చి గుచ్చి ప్రశ్నల్ని కురిపించారు రోడ్డుమీద ఆగి నిల్చొని ఆయనగుడిసెవంక తొంగితొంగి చూసే వారు

ఇదంతా చూస్తే ఆయన కెంతో జుగుప్స కలిగేది. ఈ మనుష్యు లంటర్నీ రాళ్ళుగా మారిపోం డని శపించేయా లన్నంత కోపం వచ్చేది ఈ విప రీతమైన కోపం, విసుగుదల, చికాకులోంచే ఆయన చేసిన ఆ గొప్ప సాహసానికి పునాదులు లేచాయి

రామయ్యగారు పాత నియమాలమీద అల వాట్లమీద చేసిన తిరుగుబాటు క్రమేపీ విస్త రించింది ఆయన దృష్టి నెమ్మదిగా కావ్యాలు ప్రబంధాల్నుంచి నవలలమీదికి మళ్ళింది ప్రతీ సాయంకాలం ఏటొడ్డు యిసకలోకి వాలుకుర్చీ లాక్కొని సాగిలబడేవాడు

ఆకాశం నీలంలో బొమ్మల్లాంటి రంగు రంగుల మేఘాలు, నీళ్ళకి కొద్దిగా యెత్తున తెల్లటి కొంగలబారులు, లంకల్నుంచి యిళ్ళకి పోతూ పదాలు పాడుతూన్న పాలేర్లు, పశువుల్లూ దూరంగా, ఒంటరిగా తాటిపాటి నిద్రగన్నేరు చెట్టు—వీటన్నిటి మధ్య, వీ టన్నిటికీ సరిగ్గా అతుక్కుపోతూ తెల్లగా మచ్చలా ముసలాయన !

అలా నులకమంచానికి కాళ్ళు నిగడదన్ని పడు కుని రామయ్యగారు సౌందర్యం, ప్రేమ, ప్రకృతి, ఆరాధనలాంటి వాటిగురించి ఎంతో చదివే వాడు. ఆయనలో ఏవో కొత్తకొత్త ద్వారాలు తెరుచుకుంటున్నట్టు యింతకాలం మరుగున పడున్న అజ్ఞాతశక్తులేవో కొత్తమెరుగులు దిద్దు కున్నట్టు అనిపించేది ఒక్కొక్క పుస్తకం చద వడం ముగించి మూయగానే, ఆయన మెదడులో ఎన్నో ఆలోచనలతరంగాలు ఒకదానివెంట ఒకటి తోసుకొచ్చి ఏదో బాధతో, తెలియని వాంఛతో అశాంతిని నింపేవి. కాని ఆబాధలో అశాంతిలో ఎంత మాధుర్యం, ఆనందం !

ఒక నవలని ముగించినరాత్రి తెల్లవారు ఝూము మూడుగంటలకి ఆయనలో ఒక ఆలో చన మెరిసింది. ఆ నవలలో అబ్బాయి చాలా

"మాధవయ్యగారు వంటరిగా ఉన్నప్పుడు తనలో తను గొణు క్కునే వారేనా?" సాక్షిని న్యాయ వాది నిలవేసి అడిగాడు.

"ఏమో తెలియదండీ!"

"నిజమే పాపం నీకు తెలి యదు! అయినా ఆయనకు నీవు ఆప్తమిత్రుడవుకదూ?"

"అసలు సంగతిది" సాక్షి చిరా కుగా చెప్పాడు. "ఆయన వంట రిగా ఉండగా నేనెప్పుడూ ఆయ నతో ఉండలేదు."

బి. విశ్వపతి (కాకినాడ)

కష్టపడి యూనివర్శిటీలో ప్రవేశం పొంద గలిగాడు యూనివర్శిటీలో అతని జీవితం చాలా ఉత్తేజ కరంగా ఆనందంగా గడిచింది అత నక్కడున్న మూడేళ్ళలోనూ, కలకాలం జ్ఞాపకముంచుకో దగిన అద్భుతమైన సంఘటనలు ఎన్నో జరి గాయి మళ్ళీ అతనిదేం బాగా డబ్బున్న కుటుంబం కాదు. తనలాగా అతనూ మధ్యతరగతివాడే. రామయ్యగారి ఆలోచనలు గొలుసుకట్టుకుని సాగి పోయాయి చాలాదూరం

కవిత్వానికీ, కలలకీ, జీవిత పరమార్థాన్ని గ్రహిం డానికీ, యింకా యెన్నో, కేవలం చదువులికి సంబంధించని పరమసత్యాల్ని ఆకళింపుచేసుకో డానికి అద్భుత అవకాశాల్ని సృష్టిస్తుంది యూని వర్శిటీ తన బ్రతుకంతా ఆ జీవితాన్నిగూర్చి ఊహించుకోడంతోనే గడిచిపోయింది ఈనాడు తన ఊహలని వాస్తవం చేసుకోడానికి అడ్డేమిటి? ఈ ఆఖరి ఘడియల్లో నన్నా, తన ఆశల్ని నిజా లుగా మార్చుకోగలిగాడన్న తృప్తి దక్కితే తన బ్రతుకు మరింత పరిపూర్ణం, శాంతిమయం అవుతుం దేమో !

రామయ్యగారు చివరికి, తన అదృష్టమైన యిదో యేట, యూనివర్శిటీలో చదువుకోవాలని నిశ్చ యించుకున్నాడు పైన నక్షత్రాలు మిణుకు మిణుకుమంటున్నాయి. తెల్లవా రొస్తోందని కోడి మేలు కొలుపు పాడింది రామయ్యగారికి తృప్తిగా నిద్ర పట్టింది

తెల్లారి నిద్రమత్తు వదిలాక ఆయన నిర్ణయం కొద్దిగా సడలినట్టు అనిపించింది పెద్ద పెద్ద యూనివర్శిటీభవనాలమధ్య విశాలమైన మైదానాల్లో ఆనందం ఉత్సాహం వెల్లివిరు స్తున్న పడుచు అబ్బాయిలమధ్య, దూరంగా ఒక్కడూ ఒక్కగా, బింకంగా తడబడుతూ అడుగు లేస్తున్న ముసలి ఆకారం ! కళ్ళముందు మెది లింది

తన నేనాడో వదిలివెళ్ళిన వాటిని వెంబ డించాలని చూస్తున్నాడు తను. కాలానికి ఎదు రీదడం వెర్రితన మవుతుందేమో ! దీనికి ముగింపు చివరికి అపజయం, అవమానం, హేళన .....

కాని తనకీ కాలేజీ కుర్రాళ్ళకీ చాలా పోలిక లున్నాయి కనబడిన ప్రతిదాన్నీ ఆమోదించేయ కుండా వాటి ఉనికిని ప్రశ్నించి, చర్చించి అంత రార్థాన్ని తెలుసుకోవాలన్న ఆసక్తి, ఆరాటం వాళ్ళకి మల్లే తనలోనూ ఉన్నాయి. ఈ చదువుల్ని ఏవో సంకుచిత లాభాలకోసం కాకుండా లోలోపలి వది ధుల్ని విస్తరింపజేసుకోడం కోసం కొనసాగించా లనే కోరికా, అన్వేషణా, తనూ వాళ్ళతో పంచు కుంటున్నాడు ప్రతీ చోటా, రకరకాల రూపాల్లో అన్నివేళలా దర్శనమిచ్చే విశ్వసౌందర్యమూర్తిని ఆరాధించాలనే తపన, తృష్ణా వాళ్ళతోబాటు తన లోనూ అసంతృప్తినీ, అశాంతినీ రేకెత్తిస్తాయి. ఇలా ఆలోచించి, ఆలోచించి .....

చివరి కాయనమీదికొచ్చిన ముసలితనాన్ని దూరంగా నెట్టి యూనివర్శిటీ చదువుకోసం సిద్ధ మయ్యాడు

తనింకో మెట్టు దాటితేనేగాని యూనివర్శి టీలో చేరడానికి వీల్లేదు అందుకోసం, ఆ మెట్టు దాటడానికి రామయ్య యెంతో కృషిచెయ్యాల్సి వచ్చింది నలభై యేళ్ళ క్రితం మర్చిపోయిన పాఠా లన్నీ గుర్తుకు తెచ్చుకోవాలి పాతరోజుల్లో పొలంలో పనిచేసినంత పట్టుదలతోనూ రోజుకి పద్దెనిమిది గంటలు కష్టపడి ఆ అడ్డుకాస్తా తొలగించాడు

నులకమంచం, వాలుకుర్చీ, కొబ్బరి చాపలు, కుండలు వగైరా అన్నీ అల్లుడింటికి చేర్పించి, కొత్తబట్టలతో, కొత్తఆశలతో, ఆలోచనలతో రైలెక్కాడు రామయ్య అతనిప్పుడు యూని వర్శిటీ స్టూడెంటు బాబు !

ఎంతటి కలాలోకపు ఊహల బాబయినా రామయ్య మూర్ఖుడుగాదు తను చేసిన తప్పు తెలుసుకోడానికి హాగం పదిరోజులు మించి పట్ట లేదు నిజానికి తను చేసింది ఒకటి కాదు, ఎన్నో తప్పులు!

మొదట్లో తన వృద్ధాప్యం గురించి బెరుకుగా బెంగగా ఉండేది రామయ్యకి. రామయ్య ఊహల్లో యువకులంటే ప్రాణాలకి తెగించిన సాహసం,

తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక సర్క్యులేషన్ అత్యధికమైనది.

కలలు పండినరాత్రి

ఆదర్శాలు, కవిత్వం, అత్యున్నత భావాలు, అన్వేషణ మొదలైన ఎన్నో అద్భుతవిషయాలకి ప్రతినిధులు ! వాళ్ళందరిమధ్యా తనొక మరకలా, మచ్చలాగ తయారౌతాడేమోనని భయపడేవాడు. తనని చూసి నవ్వుకుంటారని బాధపడేవాడు.

క్లాసులో ముందుబెంచీమీద, గాలరీ కంతకీ క్రిందన కూర్చుని, తన మనమడి వయసున్న లెక్చరర్లు చెప్పే పాఠాల్ని ఓపిగ్గా వింటూ జాగ్రత్తగా రాసుకుంటూన్న తనని చూసి నిజంగానే అంతా నవ్వుకున్నారు, హేళన చేస్తున్నారు కాని యెందుకు ? తను వాళ్ళందరికన్నా మరీ యువకుడై పోవడమే కారణం. తన ముసలితనం మటుకు కాదు.

ఉదాహరణకి తన రూంమేటు వెంకట్రావుతో జరిగిన సంఘటన వెంకట్రావు, భార్య ఇద్దరూ స్కూలుపైనలు పాసయి టీచరు చేసేవాళ్ళు. వెంకట్రావు పనిలోనే ఉండి భార్యని బి. ఏ కి చదివించాడు ఆతర్వాత భార్య ఉద్యోగంలో ఉంటూ యితన్ని బి ఏ పాస్‌చేయించింది. మళ్లీ ఆమె యూనివర్శిటీలో ఎం. ఏ. పూర్తి చేసి లెక్చరరయింది తనిప్పుడు ఇక్కడ జేరి చదువుతున్నాడు ఇలా సాంఘిక జీవితంలో పైకెగబాకడంకోసం, సంఘంలో తమ స్థాయిని ఒక్కొక్కమెట్టే పైకి నెట్టడంకోసం చదువు నుపయోగించుకుంటున్న వెంకట్రావు మూర్ఛపొయ్యాడు, రామయ్యగారు కేవలం సాహిత్యం మీది ప్రేమకోసం చదువుకుంటున్నాడని తెలియగానే "సి కెందుకయ్యా యిప్పుడు కాటికి కాళ్ళు జాచుకుని యీ చదువు ? యీ షెల్లీ, కీట్సు, షేక్స్పియరు ఇవన్నీ ఎందుకు నీకు ? ఏం సాధిస్తావు ? ఉద్యోగం చెయ్యాలనా ? డబ్బు సంపాదించాల్నా ! హాయిగా ఇంటిదగ్గర కూర్చొని భగవద్గీతో, భాగవతమో చదువుకుంటూ ముక్తిమార్గ మాలోచించుకోక ! .... ఇదుగో చూడు చెప్తున్నా. నేను ఎనిమిదేళ్ళ ఐదివంతులుద్యోగం చేశాను. ఎంతో అనుభవం గడించాను. ఈ జీవితం గురించి ఎంతో తెలుసు నాకు. నేను నిక్కచ్చిగా చెబుతున్నా, విను—నువ్వు చేసే పనికి అర్థమేంలేదు!"

కష్టపడి చదివి, పాసై, ఘనతపొంది, పెద్ద పెద్ద ఉద్యోగాల్లో డబ్బు గడించి సాంఘికంగా పరపతినీ, హోదాని కొనుక్కోడానికిగాకుండా, జీవితాన్ని, ప్రపంచాన్ని యింకా ఎక్కువగా అర్థం చేసుకోవాలని, మిగిలిన కొద్ది సంవత్సరాల్ని తృప్తిగా రసవంతంగా, ఉల్లాసంగా గడపాలని అనుకోడం, యూనివర్శిటీయువకు లందరికీ మరీ కుర్రతనంలా కనిపించింది అందరూ అతన్ని చూసి పిచ్చెత్తించేలాగ నవ్వేవారు. 'మెస్'లో యితని కెదురుగ్గా కూర్చొని చదువుకి గమ్యం, లక్ష్యం ఏమిటి అనే విషయంమీద వెకిలిగా చర్చలు జరిపి సూదిపోట్లు పొడిచేవారు. కాలేజి అంతకీ తను వెలి తను నాగరికలోకంలోకి దారితప్పి వచ్చిన అడవిమృగంలాగ, కాందిశీకుడులాగ భావించుకునే వాడు, రామయ్య అతని ఊహల్లో యూనివర్శిటీ చుట్టూ ఉన్న పొగమంచు విడిపోయింది.

ఇద్దరు కుర్రాళ్ళు రామయ్యని "ఏడిపించడమే" లక్ష్యంగా పెట్టుకుని వెంబడించడంతో అతను హాస్టల్నుంచి మకాం మార్చేశాడు. రోజా రోజుకీ మరింత దుర్భరమవుతోంది బ్రతుకు తన గుడిసెదగ్గర అద్భుతమైన ఏంటరితనంలో గడిపిన ఎన్నో మధురక్షణాలు గుర్తుకొచ్చి బాధగా, జాలిగా మూలిగేవాడు రామయ్య.

యూనివర్శిటీవిద్యార్థులు రెండు రకాలు చదువుకోడానికి వచ్చినవాళ్ళు, ఆనందించడానికి వచ్చినవాళ్ళు. రామయ్యకు మొదట్నుంచీ యీ రెండోరకం మనుషుల్ని చూస్తే ద్వేషం, కోపం ఎక్కువ వెంకట్రావు, అతనిలాంటి యింకా చాలా మంది, వీళ్ళని అసూయతో, ఉక్రోషంతో ఈసడించుకుంటారు. కష్టపడి పుస్తకాల కతుక్కుపోయి, రేయింబవళ్ళు సర్వం మర్చి చదువుకునే వాళ్ళంతా మంచివాళ్ళనీ, గొప్పవాళ్ళనీ, ఏదో పాడుకుంటూ రాసుకుంటూ, వెర్రిగా మైళ్ళకి మైళ్ళ,

"ఆచవటేనా మన కలెక్టరు?" విందుకు వచ్చిన ఒక పంచాయతీ అధ్యక్షుడు వేలుతో చూపిస్తూ తన పక్కనున్న ఒక పెద్దమనిషిని అతితెలివిగా అడిగాడు.

"ఏమిటా ఆ అమర్యాద ? నేను కలెక్టరుగారి తమ్ముణ్ణి తెలుసా" పెద్దమనిషి గుడ్లురిమాడు.

"బ్రతికిపోయాను. నే నెవరో మీకు తెలియదుగా ?" పంచాయతీ అధ్యక్షుడు రెండు నిమిషాల తరువాత తెలివితెచ్చుకుని యాంత్రికంగా అన్నాడు.

బి. పరమేశ్వరరావు (ఏలూరు)

కవిత్వంలో కలల్లో తేలుతూపోయే ఈ రెండో రకం మనుషులు, ఎవరో పంపే డబ్బు ఖర్చుపెట్టే సుఖాన్ని, ఆనందాన్ని కొనుక్కునే నీచులనీ అనుకునేవాడు రామయ్య చివరికి తనకీ వీళ్ళలోనే ఒకడుగా నలుగురూ జమకట్టాక రామయ్య దృష్టిలో తూకం మారింది

ఓ నెలరోజులు గడిచాయి. ఆదివారం మధ్యాహ్నం ఒక్కడూ నడిచివెళ్లి యూనివర్శిటీవెనక కొండ యెక్కాడు అక్కడ్నుంచి చూస్తే యూనివర్శిటీ, పెద్దపెద్ద భవనాలు, ఊరు, ఊరు చుట్టూ వలయంలా చుట్టిన ఎర్రని యిసక, అవతల తెల్ల బోర్డరుతో సముద్రం, దూరంగా సముద్రంలో ద్వీపాల్లాంటి ఓడలు, కెరటాలతలల మీద మరగమరకలు,—వీటన్నిట్నీ చూస్తే తన పల్లెటూరి దిబ్బ, యేరు నుంచి యీ కొండ, సముద్రందాకా తన ప్రయాణం కళ్లెదుట కట్టింది. ఈ ప్రయాణానికి అర్థముందో లేదో, ఇది ఎలా ముగుస్తుందో తేల్చుకోలేడు తను. కాలమే ఈ చీకటితెరల్ని తొలగించాలి. కాని అప్పుడింక పశ్చాత్తాపం తప్పించి గత్యంతరం ఉండదేమో ! .... ఏదో ఆలోచించుకుంటూ అలా నిలబడిపోయాడు రామయ్య

కొండమీద మూలగా ప్రేమస్వరూప్ కనబడ్డాడు రామయ్యగారి క్లాసులో ఆయనతర్వాత అంత చిత్రమైన మనిషి ప్రేమస్వరూప్ ఒక్కడే. ఆయనలాగే అతనూ ఆ పరిసరాలకి కొత్త, డబ్బున్నవాడని ప్రతీతి. ఎప్పుడోగాని కాలేజీకి రాడు ఎంతసేపూ లైబ్రరీలోనో, బీచి ఒడ్డునో ! ఎవరితోనూ మాట్లాడడు వెంకట్రావులాంటి వాళ్ళు విమర్శించే గుణాలు అతనిలో చాలా ఉన్నాయి. రామయ్యగార్ని చూడగానే లేచివచ్చి ప్రక్కన కూలబడ్డాడు.

"సీనరీ గొప్పగా ఉందికదూ!" ప్రేమస్వరూప్ పెదిమలు తమాషాగా చిరునవ్వురూపంలో తెరుచుకున్నాయి. రామయ్య కానవ్వు, తనింతదూరం వెదుక్కుంటూ వచ్చిన జీవితసౌందర్యాని కంతకీ ప్రతిబింబంలా తోచింది.

"ఇలాంటి దీ ప్రపంచంలో యింకెక్కడా లేదేమో !"—ఏదో నోట కొచ్చింది అన్నాడు తను.

"ఇప్పటిదాకా మీగురించే ఆలోచిస్తున్నాను" కొద్దిసేపాగి అన్నాడు ప్రేమస్వరూప్. వాళ్లిద్దరూ మాట్లాడుకోడం అదే మొదటిసారి

"ఉహూఁ !"

"చూడండి రామయ్యగారూ ! మీ గురించి తెలుసుకోవాలని ఉంది నన్ను చూసినట్టుగానే మిమ్మల్నీ అంతా చిత్రంగా, తమాషాగా చూస్తున్నారు. మీ రూంమేటు వెంకట్రావులాంటి రాత్రి పగలూ రుబ్బే పెద్ద మనుష్యులికి మనం పటిఘోల్సులాగ కనబడతాం .... అంతేగాదు, ఇంకా చాలా పోలికలున్నాయి మనిద్దరికీ. మన మిక్కడికి వచ్చింది హాయిగా కలలుగంటూ, సర్వం మర్చిపోయి, కవిత్వం పాడుకోడానికి ! అది వాళ్ళ కర్థం అవదు .... "

"నే నిక్కడికి వచ్చింది కలలు కనడానికని మీ కెవరు చెప్పారు ?" రామయ్యగారికి కొద్దిగా కోపం వచ్చింది.

"అప్పుడప్పుడు మీలో మీరే ఏమిటో మాట్లాడుకుని, నవ్వుకోడం, కోపగించుకోడం చూస్తే అలా అనిపించింది అసలు మనం దేనికోసమొస్తే వీళ్ళకేం ? హాయిగా బీచి ఒడ్డు వెన్నెట్లో కవిత్వం చదువుకుంటో, రాసుకుంటో, ఇసకలో పిచ్చుక గూళ్ళు కట్టుకుంటామంటే వీళ్ళ కేంపోయింది చెప్పండి ? ఊరికే నలుగురూ కూడి దానిమీద వాదనలు చేయడ మెందుకు ?

"బ్రతకడానికి పొయిట్రీ పనికిరాదు గనుక !"

"కాని నేను బ్రతకడానికి కాదుగా వచ్చింది! జీవించడానికి కవిత్వం కలలూ చాలా అవసరం ... సరే, పోన్లెండి అవన్నీ వాదిస్తే చాలాదూరం పోతుంది ఈ పుస్తకం చదివారా ?"

రామయ్య మోట చేతుల్లోపడి నలిగిపోతుందేమో నన్నంత మృదువుగా, నాజూగ్గా ఉందా పుస్తకం. రామయ్య భయం భయంగా అది పట్టుకుని పేజీలు తిరగేశాడు. చక్కటి అట్టతో, అంద

కలలు పండినరాత్రి

మైన అక్షరాల్తో మధ్యమధ్య బొమ్మల్తో నున్నితమైన కాగితంమీద చూడ్డానికి బాగుంది. అందులో దొకరకం వింతశైలి. మరీ మామూలు భాషలో రాసినా ఎంతో ఉన్నతమైన భావాలు పొదిగిన గేయాల సంకలనమది.

"దీన్ని చూడలేదుగాని, ఇలాంటి దేదో ఈ లోకంలో ఉండితీరాలని నాకో మూఢ నమ్మకంలాంటిదుండేది" రామయ్యగారు లోప ల్లోపలే గొణుక్కున్నాడు.

"ఆ కొండ కవతల పల్లెటూరు టెంటు హాల్లో ఈ రాత్రి మల్లీశ్వరి సినిమా. వెళ్దాం వస్తారా !"

సినిమా గురించి వినడమేగాని చూడలేదు రామయ్య అసలు ఏ రకం అభిప్రాయమూ లేదు. ప్రత్యేకించి ఆ సినిమా ఏమిటో దానిలో విశేష మేమిటో అంతకన్నా తెలీదు. "ఓ, తప్పకుండా!" అనిమాత్రం అనేశాడు.

ఆరాత్రికి భోజనంస్థానే వేడ అరటి పళ్లతో తృప్తిపడగా యింక సినిమా చూడ్డానికి మాత్రం డబ్బులు మిగిలాయి, యిద్దరి దగ్గరా కలిపి. ఆ చూడ్డంలోనూ అందరికన్నా ముందుగా నేలమీద కూర్చొని ఏదో తెలియని ఉత్కంఠతో ఆనందంతో యిద్దరూ అర్ధరాత్రిదాకా ఓపిక బట్టి సినిమా చూశామనిపించుకున్నారు.

"ఇక్కడ్నుంచి యూనివర్శిటీకి ఆరుమైళ్ల పైన ఉంటుంది. నడవగలరా ? అంతదూరం" ప్రేమస్వరూప్ ప్రశ్న తన వయస్సుకీ తనకీ ఓ సవాలు అనిపించింది తన ప్రయోగానికిదొక పరీక్ష.

నిజాని కాయనకి యూనివర్శిటీ కెలా వెళ్లాలో దూరం ఆరుమైళ్లో, అరవైమైళ్లో తెలియదు. అయినా సరే పట్టుదలగా నడిచే పోదాం అని మాత్రం అనేశాడు.

మనకవెన్నెట్లో పడి యిద్దరూ అదే పనిగా ఇసకదారులవెంబడి, రాళ్లగుట్టలపైన నడక సాగించారు. మధ్యమధ్య తోటల్లోపడి ఏవో పళ్లు రాల్చేడు స్వరూప్. తనూ అతనితోపాటు చెట్లెక్కి పసిపిల్లాడిల్లా కొమ్మలూపి సంబర పడ్డాడు రామయ్య. ఆ కొండల మధ్య లోయలో భయంకరమైన ఒంటరితనం నిశ్శబ్దంలో అరుస్తూ, పాడుతూ, చిన్నపిల్లల్లాగ రోడ్డు ప్రక్క గుంటల్లో నిద్రపోతున్న కుక్కల్ని లేపి తరుముతూ, దూరంగా బెడ్డలు విసిరి పరు గెడ్తూ ఏమేమిటో మాట్లాడుకున్నా రిద్దరూ. చాలసేపు స్వరూప్ మాట్లాడాడు అతనివి చాలా వరకు ఊహాలు, కలలు అనుభవాలు తక్కువ.

ఆ తర్వాత రామయ్యగారు తన అరవై అయి దేళ్ల జీవితంలో మరుపురాని ప్రతీ సంఘటననీ, అభిప్రాయాల్ని, అనుభవాల్ని, అన్నిట్నీ ఏకరువు పెట్టాడు. ఆయన దెక్కువగా వాస్తవానికి, అనుభ వానికి ముడిపడి ఉంది. వాళ్లిద్దరికీ ఆ రాత్రి ఒక తియ్యని కల. ఎప్పట్నుంచో వాళ్ళు పోల్చుకోలేని వాళ్లిద్దర్నీ కలతబెట్టిన స్వప్నం ఈనాటికి నిజమై సాక్షాత్కరించింది.

యూనివర్శిటీ జేరేసరికి తూర్పు తెల్లరంగు పులుముకుంటోంది.

"ఎంత హాయిగా అయిపోయింది ఈ రాత్రి ! ఇంక ఎప్పటికీ లేవకుండా నిద్రపోయి కలల్లోనే బ్రతకడం మంచిది, ఈనాటి జ్ఞాపకాలు చెరిగి పోకుండా ఉండాలంటే !" రామయ్యగారు ఒకరకం ఉద్వేగంలో ముగింపు పలకబోయాడు.

"నిద్రపోడమా ! నా న్సెన్స్ ! ఇక్కడే ఉండండి ! ఇంతటి మహాకావ్యానికి ముగింపు యింత చప్పగా ఉండకూడదు ! పైగా ఆకలి దంచేస్తోంది రూంకి పోయి డబ్బు వేసుకొస్తాను. ఐయటికిపోయివిదన్నాతిందాం.కాస్తఆగండి ప్లీజ్ !"

రామయ్య తెల్లారేదాకా, చచ్చేదాకా అక్కడే నిలబడి ఆగిపోడానికన్నా సిద్ధమే ! ఆయ నింత దాకా జీవితంలో ఎంతోమేర ప్రయాణించాడు. వెంకట్రావులాంటివా ళ్లెందర్నో సహించాడు—ఒక్క ప్రేమస్వరూప్ కోసం !

రామమూర్తిగారు తీరుబడిగా కూర్చుని, పెళ్ళిఅయిన కొత్తలో తాను సీతమ్మగారికిరాసిన ఉత్త రాలు తగలబెడుతున్నారు.

"ఆ ఉత్తరాలలా నాశనం చెయ్యడానికి మీ మనస్సెలా ఒప్పిందంటా?" సీతమ్మగారు మండి పడ్డారు.

"ఓయ్ వెర్రిదానా ! నీమంచి కోసమే ఈ పని చేస్తున్నా. నే చచ్చింతరువాత, నాకు పిచ్చని చెప్పినా వీలునామా చెల్లదని ఎవరూ అనకుండా చెయ్యాలనే నా ఉద్దేశం" రామమూర్తిగారు ఆమెను శాంతపరచారు.

వి. పుండరీకాక్షయ్య (నిడదవోలు)

సరిగ్గా బట్టలు వేసుకోడం చేతకాని యీ నాటు మనిషీ, మరీ నాజూకుమనిషీ, చెట్టాపట్టా లేసుకుని అంత పొద్దున్నే కాంపస్‌లో నడిచి వెళ్తుంటే అంతా బ్లాకు వరాండాల్లోంచి వింతగా చూశారు. మెస్‌లు, హొటళ్ళు ఇంకా యేం తెరిచినట్టు లేదు. ఎవరో పనివాళ్ల కోసం పెట్టిన నాటురకం పాకహొటల్లో మాత్రం గుడ్డిదీప మొకటి వెలుగుతోంది.

"అక్కడేదో కొనుక్కొస్తాను. రూంకి పోయి టీ చేసుకుని తాగుదాం"

పైకప్పంతా దిగజారిన ఆ పూరి పాకలోకి వెళ్లి రెండు ఉప్మా పొట్లాలు కట్టించు కొచ్చాడు స్వరూప్ ఆ మనుష్యులు వస్తువులు అన్నీ కొత్తగా కనబడుతున్నాయి రామయ్యకి. ఆ రాత్రి ఆయన చాలాదూరం ప్రయాణంచేశాడు.

స్వరూప్‌గదికి గుమ్మాలముందు, కిటికీల ముందు అందంగా తెరలు కట్టబడి ఉన్నాయి. గదినిండామాత్రం ఏవో నిత్యావసరాలుకాని చిత్రమైన వస్తువులు, ఆల్బమ్స్, ఆర్టుబుక్స్, బుల్‌బుల్, అందమైన పుస్తకాలు అన్నీ చిందర వందరగా ఎక్కడపడితే అక్కడ పడిఉన్నాయి. అవన్నీ చూస్తుంటే రామయ్యగారి కేదో ఆనం దంగా ఉంది. వాలుకుర్చీలో కూలబడి స్వరూప్ కలిపి యిచ్చిన టీ తాగి ఒకరకం మత్తులో పడ్డాడాయన.

స్వరూప్ కాసేపు బుల్‌బుల్ వాయించాడు. "నాకు పాటేదీ రాదు ఊరికే ఇలా బుద్ధి పుట్టినప్పుడు టింగ్‌టింగ్ మనిపించి సంతో షించడమే !" అతను వాయించింది బాగుందాలేదా అన్నవివక్షత చేయగల స్థితిలో రామయ్యగారు లేరు.

ఆతర్వాత స్వరూప్ తను రాసిన పాటలేవో పాడి వినిపించాడు. రామయ్యగారి కదొక కొత్త అనుభవం. రాసింది ఏం బాగున్నా బాగోకపోయినా, రాసినవాడు ఎదురుగ్గా నిలబడి తనకి వినిపించడ మనేది అంతకుముందు ఆయన ఎరగని ఆనందం. కాస్సేపు ఏవో విషయాలమీద చర్చచేశారు. సంభాషణలు నెమ్మదినెమ్మదిగా మందగించాయి. ఇద్దరికీ ఆవలింతలు వరంపరగా వచ్చేస్తుంటే ఇంక వెళ్లడానికి కాలమయిందని గ్రహించాడు రామయ్య స్వరూప్‌దగ్గిరసెలవు తీసుకుని వెళ్లి పోతూంటే, రామయ్యగారికి తనకలలు పండిన ఆ రాత్రిని మళ్లీ మళ్లీ పునరావృత్తం చేసుకోవా లన్న దీక్ష ఎక్కువైంది. "నాకూ ఓ అవ్వుడు దొరికా డిన్నాళ్టికి ! యింకేం బెంగలేదు." అను కుని సంతోషపడ్డాడు కాస్సేపు.

కాని మేడమెట్లన్నీ యెక్కి తాళం తీసి పక్కపై వాలి చూసేంతలో రామయ్యగారి కెన్నో సత్యాలు ఒకటి వెంట ఒకటి తళుక్కుమన్నాయి.

ఎన్నాళ్ళు గడపగల డిలా తను ! తన వృద్ధాప్యం గడపనిస్తుందా ! రామయ్యగారి గుండెల్లోంచి నిట్టూర్పు ఒకటి అసంభవమని సమాధానం చెప్పింది. పైగా ఇంకోసారి తను స్వరూప్‌ని కలిస్తే ఏం మాట్లాడతాడు ! "వాలో అతనికి చెప్పాల్సిందంతా చెప్పేశాను. ఇంకోసారి నన్ను చూడగానే అతను విసుక్కుంటాడు !" నీరసంగా ఆయనకి ఆయనే చెప్పుకున్నాడు. పగటికాంతులు ఎక్కువవుతున్నకొద్దీ, గడచినరాత్రి మరీ కలలాగ కనిపించసాగింది

"నేను జీవితమంతా ఆశించిందీ, ఈ కాలే జీకి వచ్చిందీ యిందుకోసం ఈ ఒక్కరాత్రి కోసం ఇది కాస్త మామూలైపోయి యీ అందం, థ్రిల్ పోకముందే వెళ్లిపోతాను !" బాధ, సంతోషం కాని నిర్లిప్తతలో రామయ్యగారు నిశ్చయంగా అను కున్నారు

స్వరూప్‌కో ఉత్తరం రాసిపెట్టి, బట్టలు, సామాన్లు సర్దేశాడు. గదిలో ఇంకా గుర్రుపెట్టి నిద్రపోతున్న వెంకట్రావుని లేపకుండానే రామయ్య వెళ్లిపోయాడు

ఆ సాయంకాలం నాలుగింటికి మెయిల్లో ఓ వృద్ధుడు కిటికీదగ్గరగా కూర్చొని ఆకా శంలో చూపు ఉంచాడు. ఆకళ్లలో ఎన్నటికీ మాయని, తృప్తీ, తన్మయం [illegible]యి. ఆ చేతుల్లో ఒక చిన్ని పుస్తకం [illegible] ★



"శ్రీవల్లీకల్యాణం"లో వల్లిగా

చిత్రసమీక్ష

శ్రీ వల్లీ కళ్యాణం

"అక్కడో కన్నెపిల్లవుంది. నిన్నే వలచింది, నీ కోసమే నిలచింది" అని ఏదో ఓ కలహభోజనుడు చెప్పినంతమాత్రాన "ఏదో పిల్లట, నాకోసమే కాచుక్కూచుందిట" అనుకుని దివినుండి భువికి ఏదేవుడూ కూడా, ముఖ్యంగా గడుసుపిల్లలను ప్రేమించేందుకు దిగిరాగూడదు. వచ్చాడో పడేపాట్లు ఆదేవుడికే తెలియాలి. వేషభాషలు మార్చుకొని, కృషికులు (అది, ఇది) అలవాటు చేసుకోవాలి. తనవల్ల కాకపోతే ఇంకో దేవుణ్ణి కూడా సహాయం తెచ్చుకోవాలి. పైగా తనను మనసారా నమ్మిన కన్నెపిల్ల కన్నవారిపైన కోపం తెచ్చుకోనివార్ని చంపే యాల్సినంత అవసరం రావచ్చు కనుక దైవప్రణయం కాస్త ఆలోచనతో జరగాలని వింత వింత రంగుల్లో వినబుద్ధయ్యే సంగీతంతో నిర్మించిన (తర్జుమా) చిత్రం వేంకటేశ్వరావారి 'శ్రీవల్లీకళ్యాణం.'

విష్ణు[illegible] నంబిరాజుకే కోయరాజు వేట సమయంలో స్త్రీశిశువు దొరకగా, వల్లి అని పేరు పెట్టారు. షణ్ముఖముఖారవిందసందర్శన తత్పరగా ఆబాలిక పెరిగి పెద్దదౌతుంది. ఈ పెంకిపిల్లతో పంతాలకుపోయిన నారదుని ప్రతిజ్ఞ పుణ్యమా అని కుమారస్వామి "ఏదో పిల్లట నన్ను పెళ్ళి చేసుకుంటుందిట" అనుకొని, వేటగానిరూపంలో వచ్చి వల్లిదగ్గర పరాభవంపొంది, ముసలితాతగావచ్చి, శీలాపరీక్షలో విశ్వరూపం చూపి వరించి కుంటాడు.

దేవుడు తనను వరించాడంటే తల్లిదండ్రులు నమ్మక వల్లిని నిర్బంధించగా శరవణభవుడు ఆమెను విడిపించుకుంటాడు. నంబిరాజు సైన్యంతో రాగా, ఆక్రోశంగా కోపం తెచ్చుకొని కుమారుడు షణ్ముఖ రూపెత్తి ఆ విరోధులను సంహరిస్తాడు. ఆ కోపంలో వల్లి వచ్చేవరకు, బ్రహ్మ ఒంటరిగా ప్రార్థించి ఉంటే శాంతించకపోగా, వల్లి (వల్లీని) ప్రార్థనతో మళ్ళీ యథారూపం ధరించి వారలను తిరిగి జీవింపజేయటంతో కథాంతం.

పాటల సాహిత్యం, సంగీతం బాగానేవున్నా, పాటలు ఎక్కువ కావటంవల్ల బాగా విసుగు వేసింది. వర్ణచ్ఛాయాగ్రహణం ఒకొకచో ముద్దుగా, కొండొకచో మొద్దుగా, బాగానేవున్నా ఇంకా వింత కళలు ఒలికించింది. వర్ణచిత్రంలో దాక్షిణాత్యులు ఇంకా బాగా అభివృద్ధి సాధించాలేమో!

తర్జుమా విధానంలో చెప్పదగినంత మార్పులేకపోయినా, తెలుగుమ్మల పెదవుల కదలికతో స్వతంత్రం కోరదగిన 'తెరవెనుక తారలు' పడిన శ్రమ, లాగ ప్రథమ చిత్రంలో అద్భుతంగా కన్పిస్తుంది. పాటల విషయంలో తర్జుమా విధానం ఫలవంతం చేస్తుంది. ఏది ఏమైనా ఈ చిత్రాల 'తెరవెనుకతారల' పేర్లు ప్రకటిస్తే తర్జుమా ప్రక్రియ అప్పుడయినా చేసిన వ్యక్తి ప్రతిభనన్నా గుర్తించి ప్రోత్సహించ టానికి వీలవుతుంది. ఇది తర్జుమా నిర్మాతలందరు ఆలోచించదగ్గ విషయం.

వల్లిపాత్రలో ప్రతిభ అంతగా భాసించటంలేదు. స్త్రీపాత్రలకు సాంకేతికం చాలా దెబ్బతిన్నది. కుమారస్వామి వృద్ధరూపాన్ని అకస్మాత్తుగా ధరించి నంబిరాజును, అతని సైన్యాన్ని వధించిన కారణమేమిటో తెలియదు. ఇలా చిత్రించటంవల్ల పాత్ర ఔన్నత్యం పోయింది.

పుణ్యకథ, దాక్షిణాత్య సంగీతం, పరవాలేదనిపించే వర్ణచ్ఛాయాగ్రహణంతో అతి భారీగా, బాగుగా ఉన్న ఈ చిత్రం అందరు తప్పక (కష్టం తెచ్చుక, మరీ) చూడదగ్గది.

— నాగరాజ్.



'స్త్రీగర్ రాముడు'లో ఎస్. వి. రంగారావు.

సినీ విహారం

12–వ పేజీ తరువాయి

"నాతో వచ్చేవా కొంపరున్నారు?" అంది కృష్ణ కుమారి

"అవును మరి వస్తే ఎక్కడ, ఎలాంటి గాయం తగులుతుందోనని భయం" అని వ్యాఖ్యానించాడు నాగేశ్వరరావు డైరెక్టర్ కట్ అనగానే కామెరామన్ కామెరా పరుగును అరికట్టాడు ఇదీ మొదటిషాట్; మొదటి టేక్

నాగేశ్వరరావు, కృష్ణకుమారి పాత్ర లెటువంటివో, ఆ కథేమిటో, గాయాల కమామిషు ఏమిటో మీరు ఈ చిత్రాన్ని చూడగానే తెలుసుకుంటారు; కాని, వేగంగా పరుగెత్తే చలనచిత్రంలోని ఈ మూడు సంభాషణలు వినబడిన సన్నివేశాన్ని మీరు గుర్తు తెచ్చుకుని, "ఆ .. ఆచిత్ర ప్రారంభోత్సవం ఈ షాట్‌తోనే జరిగింది. దానికి కామెరామన్ దుక్కిపాటి మధుసూదనరావు స్విచాన్ వేశారని" గ్రహించ గలిగితే మీకే చిత్రనిర్మాణంలోని తమాషా తెలుస్తుంది

ఈ చిత్రానికి దర్శకుడు ప్రత్యగాత్మ; కామెరా విన్సెంట్; కళ జి. వి. సుబ్బారావు; రచన కొండేపూడి లక్ష్మీనారాయణ; సహాయదర్శకుడు టి. రామారావు; సంగీతం ఎస్ రాజేశ్వరరావు

కొత్త ఇల్లు-కొత్తచూపులు

ఆ అబ్బాయిపేరు రవి; అతని తండ్రిపేరు వినోదబాబు (ఎవరో ఈ నటుడు మీరే ఊహించ వచ్చు); తల్లిపేరు నారుంతల వినోదబాబు కొత్తగా ఒక ఇల్లు కొన్నాడు అందచందాలన్నీ చేకూర్చాడు ఇంటికి గృహప్రవేశం ఎప్పుడో అయిఉంటారు. ఒకరోజు ఆయన ఆ ఇంట్లోకి సతీ సమేతంగా అడుగు

పెడుతూ "చారూ!" అని సతీతిలకాన్ని పిలిచాడు.

"కొత్త ఇంటికి వచ్చినా పాతపిలుపు పోలేదు చారు ఏమిటండీ చారూ పులుసూను" అని గినిసింది పాతపెళ్లాం

"నే నెప్పుడూ చారులతా అనే పిలవాలని అనుకుంటాను" అని నాలిక కరుచుకున్నట్టు పలికి, "కాని నీ మొహం చూసేసరికి పిలుపు చారుదగ్గరే ఆగిపోయి లత కాస్తా నాలిక్కి చుట్టుకుపోతుంది" అని వినోదబాబు పెళ్లాంపై కొత్తసరసం ప్రదర్శించాడు.

కొత్త ఇంటి ప్రభావంవల్ల ఆ పురాణదంపతులలో కొత్తచూపులు చొప్పిస్తూంటే వారి తనయుడికి మాత్రం చూపులకేం తక్కువ. రవికి అటువంటి అనుభూతి ఏదో అయి ఉంటుంది. అంచేత ఇంట్లోకి రాగానే, "నాన్నా! మన పాత ఇల్లు తక్షణం ఖాళీ చేయించు నేను చదువుకోడానికి కావాలి" అని గునిశాడు సుపుత్రుడు.

"ఇదెక్కడ ఫిట్టింగ్‌రా! రిటైరవడంతో జీతం సగం అయింది. ఈ వచ్చేడబ్బులు పోతే ఎట్లా? నీకు చదువుకోడానికి, ఉండడానికి మేడమీద గది బ్రహ్మాండంగా ఎరేంజ్ చేశాను......వెళ్లి చూడు" అని సగర్వంగా సంతృప్తిపరిచాడు తండ్రి కొడుకుని

"సరే రవి! అలాగే ఖాళీచేద్దాం.....నువ్వు తొందరగా పెళ్లిచేసుకో......" అని తల్లి చారులత పలికింది.

"అదెంతసేపు.......జడ్జిగారమ్మాయి ఉందిగా" అని తండ్రి ఎడ్వాన్స్ న్యూస్ అందించాడు.

ఈ సన్నివేశంలో వినోదబాబుగా రేలంగి, రవిగా ఎన్. టి. రామారావు, చారులతగా సంధ్య నటించారు ఇది కళాప్రపూర్ణ థియేటర్స్‌వారి "ఇరుగు పొరుగు" చిత్రానికి చెందినది. దర్శకుడు ఐ. ఎన్. మూర్తి; కామెరా ఆది ఎమ్. ఇరాని; రచన కొండేపూడి; నిర్మాత చిలంకుర్తి విజయసారథి.

తమ్ముని ముద్దులగుమ్మనే

సౌండ్ రికార్డింగ్ సాగుతున్న వాతావరణం ఆ థియేటర్‌ముందు కనబడుతోంది; వినబడుతోంది. హాలులోని మైక్‌ముందు ఒక వైపున ఘంటసాల, మరోకవైపున జానకి నిలబడి పాట పాడుతున్నారు. ఇతర వాయిద్యాలు వారికి దూరంలో మైక్‌ల చుట్టూ కూర్చున్నాయి.

రికార్డింగ్ యంత్రంముందు రికార్డిస్ట్ శివరామ్, పాట రచించిన కవి భైరాగి, సంగీత దర్శకుడు సత్యం, పర్యవేక్షకుడు టి. వి. రాజు, దర్శకుడు వై. రంగారావు, కళాదర్శకుడు జయరామరెడ్డి, నృత్య దర్శకుడు వి. జగన్నాధశర్మ ఆసీనులై స్వరసంపదను అంచనావేస్తున్నారు. ఈ పాట నవీనచిత్రవారి "సవతికొడుకు" చిత్రానికి చెందినది. సన్నివేశం కోరిన హాస్యం, పాటలోను, బాణీలోను, గాయకులలోనూ స్ఫుటమౌతోంది. ఆ పాట ఇదిగో:

అతడు: సరి సారి సగ గారి
నీవు రంగుల రాణివే
ఆమె: పాప పాపు మామా
నీవు తిమ్మ రాజువే
అతడు: కొమ్మరో నేను తిమ్మనుగాను
బొమ్మ లాడించే బ్రహ్మనే
ఆమె: ఓ బ్రహ్మలకైనా రిమ్మెత్తించే
తమ్ముని ముద్దులగుమ్మనే
అతడు: హద్దిరబన్నా అన్నులమిన్నా
మాయలు నేర్చినదానవే
ఆమె: ఐసరబన్నా ఓ హనుమన్నా!
మాటలు నేర్చిన వాడవే...

ఈ పాటలోని యువకుని పాత్రను రేలంగి నిర్వహిస్తున్నాడు; ఆ ముద్దులగుమ్మ పాత్ర ఎవరికి దక్కించాలో నిర్మాత లింకా నిర్ణయించలేదు పాట రికార్డింగ్ పూర్తిచేసుకున్నారు కనుక సెట్స్ నిర్మించి కాల్‌షీట్స్ కేటాయించుకుని షూటింగ్ ప్రారంభించటానికి ఉండే వ్యవధిలో ఆ తారను నిర్ణయించటం జరుగుతుంది ★

'ఏడుకొండలు' నవల పుస్తకరూపంలో, ఎస్. వి. కృష్ణారావు అండ్ సన్స్, విజయవాడ-1 ప్రచురిస్తున్నారు.



"గుండమ్మకథ"లో రామారావు, నాగేశ్వరరావు.

మనము-మనదేహస్థితి

15-వ పేజీ తరువాయి

చలింపజేసే శక్తీ, అచలస్థితి పొందవలసిందేగదా? అందుచేత శక్తికీ, స్థావరస్థితీ (Potential) జంగమస్థితీ (Kinetic) విధిగా ఏర్పడాలి ఒకమాటు స్థావరస్థితి పొందినది తిరిగి జంగమం కావడానికి శక్తి కావాలి ఆ శక్తి ఏది? ఆ శక్తినే న్యూటన్ రూపేతరమయిన శక్తి అన్నారు ఈనాటి విజ్ఞానానికి న్యూటన్ సూత్రములు పునాదులు

పంచభూతములు, తన్మాత్రలు, తన్మాత్ర విభేదములూ వున్నవని ఈనాడు వైజ్ఞానికంగా ఋజువు చేయలేము కాని, ప్రకృతిచేత సర్వధర్మములూ నిర్వహింపజేస్తూ, సర్వ వికృతులనూ పొందింప జేస్తూ, తాముగా ఏ ధర్మమునూ అనుష్ఠించని సర్వస్వతంత్రమయిన శక్తిని ఋషులూ, ఆధునిక విజ్ఞానులూ సమానంగానే ఊహించారు ఆ శక్తి ప్రభావంవల్లనే సృష్టి, సృష్టిక్రమంలో ప్రాణులూ ఏర్పడ్డవి అనీ, ప్రాణశక్తి మూలరూపమయిన చైతన్యం సర్వవ్యాపి అనీ ఋషుల వాదన.

ఒకప్పుడు అవిభేద్యమనుకున్న అణువు ఈనాడు ఎలక్ట్రానులు, న్యూట్రానులు, ప్రోటానులు, పాజిట్రానులు కలిపి ఏర్పడ్డదని తేలిపోయింది గవేషణ సాగినకొద్దీ అణుగర్భంలో ఇంకా ఎన్ని రకముల సూక్ష్మ కణువులున్నవని తేలుతుందో ఎవరికి తెలుసు?

ఇక "ప్రాణశక్తి" ప్రాణులూ ఎల్లా ఉద్భవించినవి?" అన్న విషయాన్ని గురించి, ఆధునిక విజ్ఞానవేత్తలు ఏం చెప్పేరో తెలుసుకుందాము మనం మన దేహాన్ని, దేహస్థితినీ అర్థం చేసుకోవాలంటే, మన శరీరంలో అంగములూ, ఉపాంగములూ ఎల్లా ఏర్పడ్డవో తెలుసుకోవాలంటే, జీవశక్తిని గురించీ, సూక్ష్మ జీవులను గురించీ కొద్దిగానైనా తెలుసుకోవాలి

ప్రాణశక్తిని గురించి చాలా సిద్ధాంతాలు ఏర్పడ్డవి అందులో అతి ముఖ్యమైనది "సద్యో రసాయనిక పరిణామము" (Spontaneous Chemical Evolution)

ఈ సిద్ధాంతం సూర్యాది గోళములనూ, భూమినీ, వీటిని ఆవరించిన వాయువులనూ మాత్రమే సంభావించింది అవి వేటినుండి యేర్పడ్డవి అన్న చర్చ చేయలేదు భూమిని ఆవరించిన వాతావరణంలో హైడ్రోజను, కార్బను, ఆక్సిజను, నైట్రోజను సమృద్ధిగా ఉండివుండాలి ఇవే ప్రాణుల శరీరములో కనుపించే ముఖ్యమయిన మూల వస్తువులు ఈ వస్తువులు, సూర్యరశ్మివల్లా, వేడిమివల్లా, రసాయనిక వికృతుల గమనమును శీఘ్రంగా జరిపించే కొన్ని లోహవిశేషములవల్లా (Catalysts) కలయికపొంది, అనేక శారీరిక వస్తువులుగా మారిపోయివుంటవి తేజోవంతములయిన నక్షత్రముల నుండి వచ్చే కిరణములను పరిశీలించగా, నక్షత్రో పరిభాగములను ఆవరించి, మీతేన్ (Methane) వంటి వస్తువులున్నవని తేలింది భూమికి సన్నిహితంగావున్న శుక్రగ్రహమును చుట్టివున్న వాయువులో 'ఫార్మాల్డిహైడ్' (Formaldehyde) అనే వస్తువు వున్నదని తేలింది ఈ ఫార్మాల్డిహైడ్ నుండి సులభంగా, శర్కరలను తయారు చేయవచ్చును ప్రారంభ కాలంలో భూమి ఉపరి భాగములలో 'ఎమ్మోనియా' అనే వస్తువు ఉండివుండాలి (ఎమోనియా ఒక నైట్రోజన్ అణువు, మూడు హైడ్రోజను అణువులూ కలిసి ఏర్పడ్డ కణము) మీతేన్, ఫార్మాల్డిహైడ్, ఎమ్మోనియావంటి వస్తువులు వేడిమి, ఆవిరి ప్రభావాలవల్ల కలిసి, ప్రోటీనులకు మూలవస్తువులయిన ఎమయినో ఏసిడ్లుగా మారివుంటవి ఎమైనోఏసిడ్లు కలిసి, ప్రోటీనులై వుంటవి ప్రోటీన్లలోగాని ప్రాణం వుండదు గనుక, ప్రోటీనులలో ప్రాణశక్తి, రసాయనిక వికృతులవల్ల ఉద్భవించివుంటుంది ఇదీ సద్యో రసాయనిక పరిణామసిద్ధాంతానికి సారం ఇందులో ప్రాణం కేవలం వస్తువిభేదములలో జరిగే రసాయనిక వికృతుల పరిణామం అందుచేతనే, ఆ రసాయనిక వికృతులేవో తెలుసుకున్ననాడు, విజ్ఞానవేత్తలు ఏటంబాంబులతో ప్రాణం తీసినట్లే, అణుశక్తితో ప్రాణమూ పోయగలరు ఈ ఆశయం విలువ ఈ సిద్ధాంతం వెనుక వున్న సత్యము ఈ సిద్ధాంతం నిజమయితే, ధాతువులను కృశించకుండా, నశించకుండా, వైద్యులు చేయువచ్చును ధాతువులు నశించనినాడు మృత్యువు సంభవించదుగదా? వైద్యుల ఆశయం ప్రాణంపోకుండా నిలబెట్టడం ఈ సిద్ధాంతంప్రకారం దేనికీ దైవశక్తి అవసరంలేదు అంతా ఫిజిక్సు, కెమిస్ట్రీ తెలుసుకొంటే జరిగిపోతుంది

'ప్రాణశక్తి'ని గురించీ, సృష్టి పరిణామాన్ని గురించి పూర్వ, ఆధునిక సిద్ధాంతాలు వివరించాము ఏది నిజమయినా, ఎవరి వాదం సరి అయిందయినా, ఉభయులూ ప్రాణ స్వరూప, స్వభావాలు తెలుసుకుంటానికి అమోఘమయిన కృషిచేసినమాట సత్యం

అనంతమైన ఆయువునూ, ఆరోగ్యాన్ని ప్రతి మానవుడూ ఆశిస్తాడు జీవితం దుర్భరమైనప్పుడు తప్ప ఎవ్వరూ చచ్చిపోవాలని కోరరు శరీరంలో ధాతుదహనం, ధాతునిర్మాణం ఏకకాలంలోనే జరుగుతున్నట్లే, మానవ నాశనానికీ, మానవ శ్రేయస్సుకూ ప్రయత్నాలు ఏకకాలంలోనే జరుగుతున్నవి కాని ప్రస్తుతం అవి సమానంగా లేవు

ఆధునిక విజ్ఞానవేత్తలలాగే, యాజ్ఞవల్క్యుడు, అగస్త్యుడు, పతంజలి మొదలయిన ఋషులూ, అనంతమైన ఆయుర్దాయాన్ని ఆశించి, ఆ సిద్ధికి ఆయుర్వేదాన్నీ, యోగశాస్త్రాన్నీ నిర్మించారు అందుకు కృషి ఎప్పుడూ జరుగుతూనే వున్నది

జీవితానికి హృదయస్పందనం అత్యవసరమని శరీర ధర్మశాస్త్రం చెబుతున్నది కాని అది అంత అవసరంకాదని అమెరికాలో ఒక యోగి నిరూపించాడు అని వార్తాపత్రికలు తెలియజేసినవి

ఇటువంటి సంఘటనలు స్వయంగా చూచిన విజ్ఞానవేత్తలు, వాటివెనకవున్న సత్యాన్ని తప్పకుండా విచారిస్తారు విజ్ఞానికి మూఢవిశ్వాసాలవీ, జ్ఞానవిశ్వాసాలనీ భేదాభిప్రాయాలు వుండవు విజ్ఞానానికి ఆదర్శం సత్యాన్వేషణ ప్రాచీన అర్వాచీన సంస్కృతుల ఫలితంగా విజ్ఞానం ఏమి సాధిస్తుందో కాలమే నిర్ణయించాలి

వచ్చేవారం ప్రోటీనులలో విభేదములు, శరీర కార్యక్రమంలో అవి నిర్వహించే పాత్ర, వివరాలతో అవి పొందే మార్పులూ చర్చిస్తాను ☆

గళ్లనుడికట్టు - 96

■	1		2	■	3	■	4		5	■
6		■	7	8	■	9		■	10	11
	■	12	■		■		■	13	■	
14	15	■	16		17		18	■	19	
■	20	21		■		■	22	23		■
24	■		■	25	■	26	■		■	27
■	28		29	■	30	■	31		32	■
33		■	34	35		36		■	37	38
	■	39	■		■		■	40	■	
41	42	■	43		■	44	45	■	46	
■	47			■	48	■	49			■

అడ్డం

1 రేణువు, మలువున కనిపెట్టండి
4 మడిగిన్నెలో పాములవాడి వాద్య విశేషము దాచాడు
6 మర్కటము
7 కథ అడ్డం తిరిగింది
9 ఇది కాదు మరి ఏది?
10 5 నిలువు కూడా ఇదే.
14 ఋషి
16 తీవల మధ్యతీసి కీటకం చేరిస్తే చిమ్మట వస్తుంది.
19 హారము
20 సున్నం ఇందులోకి రావాలి
22 వారి వటవృక్షంలో ఉపశాఖ ఏది?
28 వ్యథ
31 కూర్చొనటమా?
33 రథము.
34 అసిత సితవ తక్కెడావితో మెత్తదనము.
37 ఒక అంకె తిరగబడింది.
41 దగ్గర; సముద్రంతో
43 కలువంటి ఒక అంగము.
44 సన్యాసి పద్యంలో కూడా తయారు!
46 ప్రీతి!
47 అగస్త్యుడు తిన్న రాక్షసుడు.
49 సింహాసనము

నిలువు


1 వత్తు తగ్గితే నమస్కారం!
2 తుద సగం మార్చినా ఫరవాలేదు.
4 మనస్సు
5 దిగుడు బావిలో అగ్ని!
6 చిరతోబాటు ప్రథమావిభక్తి చేరి తోడేలు!
8 తామర
9 సువాసన ద్రవ్యము.
11 అవతల తగ్గించినా మారదు!
15 నిదానముగా చూస్తే దృష్టి!
16 మక్షికము!
17 చీమలు కట్టేది.
18 లక్ష్యము
19 పలుకు
21 మతికన్నా మొత్తం మెక్కడ?
23 పంక్తి
28 ఒక అంకె
29 ప్రాతకి కావాలి
30 పుణ్యం మాత్రం చెయ్యదు!
31 అక్షి.
32 వృషభము రోజు తిరిగితే కనిపిస్తుంది.
33 తెప్ప
35 ఇదలు ప్రవేశము ఎలా?
36 కొండపక్కనేల పందడి యముడికే తెలి యాలి శబ్దం ఇవతల కూడా పెలకంది!
38 ఆకురసము
42 పిధి తలకిందులయింది!
43 ఒక పానీయంవంటి నకలు.
45 మూడు గతి అంతే
46 ఇంద్రజాలము.

ఏకాక్షరాలు

3 'తిరు' సమానం
12 రమ్మా! బదులు ఇలా అనవచ్చు.
13 మీద
25 దేహము.
26 వాలి
39 చెయ్యి, నాలుగవ విభక్తి ప్రత్యయం!
40 వెళ్ళు!
48 దీవన, నమస్కారము.

★

95-వ గళ్ళనుడికట్టుకు జవాబు



తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక
సర్క్యులేషన్ అత్యధికమైనది!

పాత కథ

8—వ పేజీ తరువాయి

వినుక్కుంటున్నాడు శైలేంద్ర!

అదికూడా ఒక అమ్మాయి రికార్డులోకి చూసి వినుక్కుంటున్నట్లుంది!

అమ్మాయి రొమ్ముకు అబ్జర్వేషను నోట్ పుస్తకం అదుముకుని నించున్నది. పెదాలు ముడి వేసుకుంది గాని, కొంత ధీమా ఉంది మొహాన.

శైలేంద్ర నుదురు చిట్లించి.

"ఏమిటండీ? .... ఈ ఎక్స్‌పెరిమెంటూ? ఈ రిజల్టులో మీకు మూడు .... మైగుడ్నెస్! ఒకే సారి .... మూడు డెసిమల్ స్థానా లొస్తాయా? అసలూ యిదెంత క్రూడ్ ఎక్స్‌పెరిమెంటో మీకు తెలుసా?" అంటున్నాడు.

ఆ అమ్మాయి నోరు తెరిచి అందంగా "తెలియదు!" అంది. అంతా నవ్వేరు. శైలేంద్రకి ఒళ్ళు మండిపోయింది.

"కాను తెలిస్తే నాట్ నాట్ నాట్! మూడు ఉన్నాయి అవక 4 ఎందుకు వస్తుందీ? అది సరేగాని .... రేపు మీలాటివాళ్ళు "స్పుట్నిక్" లనూ రాకెట్లుమీద ఆర్బిట్‌లోకి ఎలా పంపుతా రండీ .... ? .... అన్నీ యిలా నిర్లక్ష్యంగా చేస్తే నేను ఎలా సంతకం పెట్టనూ! ఈ రికార్డు పుస్తకంమీద నేను "సైను" చేయను, సారీ!" అపిల్లపుస్తకం నెట్టేశాడు శైలేంద్ర.

"అది కాదండీ" ఎర్రని ఆ విద్యుల్లత మొహం కందిపోయినా జవాబు మాత్రం మొండిగానే చెప్పింది. "దీనికి .... అపరేటస్ .... మన లాబొరేటరీలో లేదుటండీ!" అని. మంజుల విస్తుపోయింది. శైలేంద్ర తల ఎగరేసి "ఉహూ! మరి రిజల్టు ఎలా వచ్చిందీ? పాత రికార్డులోదా?" అన్నాడు.

తలూపింది, ఆపిల్ల.

మంజుల ఆ పిల్ల వీపు గోకుదామనుకుంది. అంత నిజాయితీ కూడదని హెచ్చరిద్దా మను కుంది.

"ఓహో! మీకు ఎన్నిసార్లు చెప్పేనండీ? పాత రికార్డులోనించి రిజల్ట్సు ఎత్తి రాయొద్దు... రికార్డు చెయ్యొద్దూ అని .... యింకా గర్వంగా చెబుతున్నారే .... అసలు మీకు యీ వ్యవహారం చెప్పిం దెవరు?" డిమాన్‌స్ట్రేటర్ హోదాలోనే కట్టిగా అడిగాడు శైలేంద్ర.

"మీరే ...."

ఈమాట అన్నది ఆ పిల్లకాదు. అంత ధైర్యం ఆపిల్లకి రాలేదు. రావడం మంచిదికాదు కూడాను. ఆమాటలన్నది మంజుల.

ఉలిక్కిపడ్డాడు శైలేంద్ర.

"అరె! మంజుల? మీరా?" అంటూ సంభ్రమంగా కుర్చీ వెనక్కి తోసి లేచి నుంచున్నాడు.

"ఎక్స్‌క్యూజ్ మీ! .... మీ రికార్డులు తరవాత చూస్తాను" అన్నాడు విద్యార్థులతో ఇందాకా సంతకం చేయను అన్న చిన్నదాని పుస్తకంలో చటుక్కున సంతకం పెట్టేశాడు. వెంటనే విద్యార్థిబృందం నవ్వుతో అది తమవైపుల ఐక కండా తప్పించుకుందామనే వేగంతో బయటికి నడిచేడు.

కాని మంజులకి నవ్వాగలేదు. ఎలాగో హాలు బయటికి వచ్చేవరకూ ఆపుకుంది బ్రహ్మాండం మీద. "ఫక్కు" మని ఆనక కిలకిలా నవ్వేసింది.

"చాల్లే! దాచుకో ...." మన్నాడు శైలేంద్ర నలుదిక్కులూ భయంగా చూస్తూ.

"ఏమో .... ఎందుకనో ...." అడిగింది మంజుల.

"పెళ్ళినాటికితే" మెల్లిగా అన్నాడు శైలేంద్ర.

వెంటనే సిగ్గుపడిపోయింది మంజుల.

క్యాంటీనులోకి వెళ్ళేదాకా మరి మాటాడ లేదు మంజుల. శైలేంద్రకూడా అంతే.

"ఇంతకీ! ఆ ఎక్స్‌పెరిమెంటు మనం చేసిందే కదూ? ...." అడిగింది మంజుల.

"కామరే .... పోనిద్దూ!" తప్పించుకో బోయాడు శైలేంద్ర.

"ఐతే! ఆ పిల్లది ఏం తప్పు .... అది మనవాళ్ళల్లోదే ఎవరో సీనియర్ల రికార్డు అయి ఉంటుంది." మంజుల శైలేంద్రని ఒకసారి సూటిగా చూసి అడిగింది.

"తప్పు అని ఎవరు అన్నారు? అస్సలా రిజల్టు కూడా రెండేళ్ళక్రితం యూనివర్సిటీ ఫస్టు వచ్చిన జ న మే జ య రా వు దే లాగుంది ...." తప్పు తనదే నన్నట్లు మొహం చిన్నబుచ్చుకుని ఒప్పుకున్నాడు.

మంజుల నవ్వేసింది.

"అంటే? మనం ఇక్ష్వాకులనుంచి తప్పులు చేస్తున్నాం .... దాస్తున్నాం అంటారు? అవునా?" అడిగింది.

'మరే" నన్నాడు శైలేంద్రం, కాఫీ చప్పరించి. పాతరికార్డులు చూసి కొత్త విద్యార్థులు కాపీచేయడం .... కొత్త డిమాన్‌స్ట్రేటర్లు ఇందుకు పాత"కేకలే" వేయడం కూడా ఆనవాయితే నని ఆ రెండక్షరాలకీ అర్థం. అది మంజుల తెలుసుకుందికూడా.

"ఇంకా చెప్పండి ...." కాఫీకప్పుమ చేతో మూసి అడిగింది మంజుల.

"ఇంకానా .... కోర్సు అంటారు. సిలబస్సు అంటారు. అందులో ఓ పదోవంతో, పాతిక వంతో కంఠోపాఠం చేయిస్తారు .... దాంట్లో నించి, ఏవో ప్రశ్నలు అల్లి అడుగుతారు. మళ్ళీ అందులోనుంచి 35 శాతం రాస్తే చాలు ముద్ర వేసేస్తారు .... సరా .... ?" కసిగా అన్నాడు శైలేంద్ర. అని మాట మార్చి "నీవు ఇవాళ వస్తావనుకోలేదు సుమా!" అన్నాడు.

అయితే మంజుల మాట మార్చలేదు.

"మీ వాక్యం పూర్తిచేయనీండి .... అలా ముష్ఫై ఐదు మార్కులు రాపోతే వాళ్ళందరికీ ఫ్యాక్టరీల్లోను, కార్యాలయాల్లోను "చేవికి మన్నాలూ", లా కేర్యం, లా క్కమ్యూలూ అతి ష్టాయి—అంతేగా?"

శైలేంద్ర ఏమనగలడు?

"అంతగాక మరెంత? అసలు పరీక్షలు, కాలేజీలు యివన్నీ ఎందుకూ? ప్యాసవడానికేగా?"

"కాదు!" మంజుల గట్టిగా ఆవేశంగా అన్నది.

పాతకథ

"పూర్వం బానిసదేశంలో ఏవో పనులు చేస్తూ పొట్టపోసుకునే యంత్రాలను, "గుమాస్తా" లనూ పోతపోసే యంత్రాలయాలు యీ కాలేజీలు.... ఉద్యోగాల "కీనాడు" ఎగబడకుండా సాధ్యమైనంత మందిని నొక్కేయడానికి పనికొచ్చే కర్మాగారాలు యీ పరీక్షాగారాలు! పాత ప్రాతిపదికమీదే మన విద్యావిధానం ఏడుస్తున్నది ...." కాఫీ త్రాగుతున్నందున గట్టిగా పొలమారిపోయింది. మరి మాటాడలేకపోయింది.

"మొత్తానికి మాస్టారుగారూ? పిల్లలికి యివేనన్నమాట? తమరు చేసే హితబోధనలు?" శైలేంద్ర మంజులను అభినందిస్తున్నట్లు చూసేడు. పెదవి విరిచింది మంజుల.

"ఆఁ! మనం చెప్పేదెంత? అందులోనూ మనం నేర్చుకొన్న దెంతగనుక? మీకేం? హాయిగా యూనివర్శిటీలో ఉన్నారు. ఇక్కడ 'స్టాఫ్' అంటే విద్యార్థులకు అసలు భయం ఉండనే ఉంటుంది. కాని అక్కడ కాలేజీలో వాళ్ళు వేసే కొంటెప్రశ్నలకు గాని, నిజమైన సందేహాలకుగాని సమాధానాలు చెప్పలేక మా ప్రాణాలు పోతాయి. ఉద్యోగం వదిలి పారిపోదామా అనిపిస్తుంది. "ఆమె సిన్సియర్‌గా చెప్పినదంతా విని, సిన్సియర్‌గానే శైలేంద్ర "వాక్! రిసెర్చి మమ కారం లేకపోయినా బాగున్ను" అన్నాడు.

"అది సరేగాని .... మరి మీరు అసలుసంగతి మాటాడరేం?" ఆవేశం వేడితో ఆ ప్రశ్న గట్టిగా అడిగేసిందిగాని మంజుల వెంటనే సిగ్గుపడిపోయింది.

శైలేంద్రకు బాగా తెలుసు. అసలు సంగతి ఏమిటో? .... కాని ఏమనగలుగుతాడు. సమస్యను ఎదుర్కొనే శక్తిసామర్థ్యాలు, ధైర్యసాహసాలు లేనివాడు ఏమంటాడు.

నిట్టూర్చాడు.

2

శైలేంద్ర ఓ ప్రాంతంనుంచి, మంజుల మరో ప్రాంతంనుంచీ యిద్దరూ చెరో కుటుంబం నుంచి యూనివర్శిటీకి చదువుకుందామని వచ్చారు. చాలారోజులు ఎడంగా పరిచయంలేకుండానే ఉన్నారు గాని, తర్వాత యిద్దరికీ పరిచయం ఏర్పడి అది స్నేహమై, అనుబంధమే అయింది.

శైలేంద్రకి ఒక్క తెలివైనవాడనేకాదు, మంచి 'ప్రాక్టికల్ స్కిల్' కూడా ఉందనే పేరు ఉండేది. పెద్దమాష్టర్లు సైతం అప్పుడప్పుడు ఒప్పుకునేవారు. మంజుల కాసంగతి తెలియదుగాని నలకూబరుడులాటి ఆ చిన్నవాడితో మాటాడితే ఎలా ఉంటుందోనని అనిపించేది ఒకోసారి. అందుకనే అతను ప్రాక్టికల్ చేసుకుంటూ ఉంటే గమనిస్తూ .... అందులోకి దొంగతనంగా గమనిస్తూ ఉండేది. ఒకనాడా పిల్ల పరధ్యానంగా ప్రయోగం చేస్తూ విద్యుచ్ఛక్తిని కొలిచే సున్నితమైన పరికరం బాలిస్టిక్ గాల్వనో మీటర్ను తప్పించేసింది.

ఆ పనిముట్లు, సున్నితమైంది, ఖరీదైందీను: దాన్ని యథాస్థానంలోకి ఎలా తేవడమో తెలిసింది కాదు మంజులకి. మాస్టర్లు ఎవరేనా చూస్తే "నైజు" సంగతి అలా ఉంచి, తలతీసినంత అవమానంకూడాను. చిత్తరపోయింది, దిక్కులు చూసింది.

అంతలో శైలేంద్ర వచ్చి క్షణంలో ఆ గాల్వనోమీటర్‌ను యథాస్థానంలోకి తెచ్చి మెరుపులా వెళ్ళిపోయాడు. వెళ్ళిపోతూ "మీరు సర్క్యూట్ డయాగ్రం తప్పు వేసుకున్నారు" అన్నాడు కూడాను.

"థాంక్స్!" ఎలాగో అంది మంజుల.

అటుతర్వాత మళ్ళీ చవితి చంద్రుడు వచ్చే వరకీ యీ యిద్దరు యింతక్కా స్నేహితులైపోయి, ఆపిల్లకి ప్రయోగాలపట్ల శ్రద్ధ పెరగడం, అతనికి ప్రాక్టికల్‌స్కిల్ తగ్గడం కూడా జరిగింది.

శైలేంద్ర నాన్నగారు రెండు చేతులా ఆర్జించిన లాయరు. స్థితిపరుడు. మంజుల తండ్రి అలా కాదు. జీతంరాళ్ళు తప్ప మరో రాబడి లేనివాడు. అది అలా ఉండగా అప్పట్లో పరీక్షలు కూడా దగ్గరదగ్గరగా వచ్చి వీళ్ళ ప్రేమనూ పెళ్ళినీ కాస్త ఎడంగా ఉంచి వాయిదా వేసుకున్నారు.

అంతేగాక ఆ యిద్దరూ బోలెడు కలలుగని ఊహాగానాలతో పొద్దు వెళ్ళబుచ్చారు తప్ప అసలు సమస్యను తలపోసేరుగాదు. అది యిద్దర్నీ ముఖ్యంగా మంజులను పీడిస్తున్నది యిటీవలనే.

మంజులా వాళ్ళ యింట్లో తన పెళ్ళి గురించి ఎలాంటి ప్రణాళికలు, ఉద్దేశాలు ఉంచుకున్నారో శైలేంద్రకి ఆపిల్ల చెప్పలేకపోయింది.అలాగే శైలేంద్ర కూడా ఒక్కనాడు తన తండ్రి తనమీద ఎలాంటి ఆశలు, ఆశయాలు పెట్టుకున్నాడో మంజుల దగ్గర అనలేదు. తప్పించుకు తిరుగుదామనుకున్నారు పరిస్థితుల్ని.

పరీక్షలై మంజుల గుంటూరు కాలేజీలో ఉద్యోగంలోనే చేరింది. శైలేంద్రకి స్కాలర్‌షిప్ వస్తుందనే ఆశతో, డిమాన్‌స్ట్రేటర్‌గిరీ పుచ్చుకు విశ్వవిద్యాలయంలోనే పరిశోధనకు చేరాడు.

మంజుల ఉత్తరాలు తానురాను ప్రేమలేఖలు గానేగాక మరికొంచెం బరువుగా లోతుగా ఉంటూ వచ్చేయి. శైలేంద్ర కూడా ఈమధ్య బరువుగానే ఆలోచిస్తున్నాడు.

మంజుల వాల్తేరు రాకక్రితం రెండు ఉత్తరాలు రాసింది శైలేంద్రకి.

"నేను పెళ్ళిగురించి యింట్లో చెబుదామనుకుంటున్నాను. మీరు ఉపేక్షిస్తున్నారని అనను గాని .... ఎందుకో భయంగా ఉంది. ఈ పెళ్ళి అనేది మగపిల్లలకంటే ఆడపిల్లలకి ఎక్కువ అవసరం అని తోస్తున్నది. దీంతో మరీ యిదిగా ఉంటోంది. అదీగాక మా యింట్లో నా చెవిని బడేట్టు అమ్మా నాన్నగారూ నాకు ఏవేవో పెళ్ళి సమ్మంధాల గురించి మాట్లాడుకోడం .... నాకు దంపపు కోతగా ఉంటున్నది" అన్నదే ఆ 'ప్రేమలేఖల' సారాంశం.

రెండు ఉత్తరాలకీ శైలేంద్ర జవాబు

ఇచ్చాడు. అందులో సమాధానాలకంటే ప్రశ్నలే అధికంగా ఉన్నాయి. మంజుల అందుకనే శలవు పెట్టేసి కాలేజీకి — వచ్చేసిందికూడాను.

అందులో శైలేంద్ర "నువ్వు .... నా యీ రిసెర్చియ్యి పి. ఎచ్ డి. తీసుకునేదాకా ఉండ రాదూ ? .... ఈలోగా పెళ్లి చేసుకుంటే నువ్వు ఉద్యోగం మానేయాలేమో ? నేను కూడా యీ రిసెర్చి మానేయాలి ! .... అదిగాక నీ చదువూ నిష్ప్రయోజనమవుతుంది ? .... మరోమాట మా యింట్లో ఇంతవరకూ నా పెళ్లిసంగతి యెత్తడంలేదు. ఏం చేయాలో చెప్పు !" యిలాగే ప్రశ్నలే రాస్తూ వచ్చాడు.

మంజుల అడావుడిగా వచ్చేసిందిగాని శైలేంద్రతో ఎలా చెప్పాలో, ఏమని చెప్పాలో బయటకు ఏమీ అనలేకపోయింది. ఈ దేశంలో మగాడికి ఉద్యోగం లేపోతే ఎంత అనాడీగా చూస్తారో .... ఆడపిల్లకి యీడు వచ్చేసిం తర్వాత పెళ్లి అవక పోతే .... ఎవరిచేతో ఒకరిచేత ఆ మూడుముళ్లూ వేయించుకునేవరకూ బహు చులకన చేస్తారని మంజులకి సహజంగానే భయం కలిగింది.

ఇద్దరూ మౌనంగా సంద్రపుటొడ్డున కూర్చున్నారు. ఐతే ఈ కూర్చోడం వేరు. ఇది వరకు ఆ యిద్దరు, హాయిగా, కులాసాగా కబుర్లు చెప్పుకోడం వేరు. తనా ? గుంటూరులో! శైలేంద్ర? యిక్కడ .... అందుకనే దగ్గరికి వచ్చిన మంజుల తీరా వచ్చి ఏం మాటాడాలో ? ఎలా మాటాడాలో ? అన్నట్లు ఊరుకుంది.

కెరటాలు ఉవ్వెత్తున లేస్తున్నాయి. విరిగి పడుతున్నాయి. ఆ యువజంట ఎదను అందోళన ఉన్నది. ఇద్దరూ కెరటాల అంచులనే తదేకంగా చూస్తున్నారు.

ఆ ఇద్దరి మధ్య సాయంకాలం ఉంది. సామీప్యముంది. స ం ద్ర ము ం ది. అనురాగ మున్నది. ఇన్ని ఉండిన్నీ మనసుల్లో వెలితి .... భీతి .... ఆ యిద్దర్నీ చూసి నవ్వుతున్నట్లు సంద్రం కెరటాలు "గొల్లున" విరిగి పడుతున్నాయి.

ఎట్టకేలకు శైలేంద్ర మౌనాన్ని భగ్నపరి చాడు. "అది కాదు మంజులా !" అని ఊరు కున్నాడు మళ్లీ.

"మా యింట్లో మా నాన్నగారు నాకు కనీసం పాతికవేలో పదివేలో కట్నంతో, మాంచి ఆర్థిక స్థోయి గల కుటుంబంనుంచి ఓ సంపదగల చిన్నదాన్ని తెచ్చి కట్టబెడదా మనుకుంటున్నారు. నిజానికి నిన్ను దూరంగా ఉంచి నేను లాగ్రతింపగల్ను యిది ఎలా తప్పించుకోడమా అని ఆలోచిస్తున్నాను. ఈ రిసెర్చి చదువూ, యివి వంకలు .... నెపాలు" అని చెప్పాలనే ఆకాంక్ష .... తహతహ శైలేంద్రలో ఉన్నాయి గాని .... ఎలాగ ?

సముద్రం కెరటాలు చెలియలికట్టలు దాటుతాయేమో. అప్పుడు తనకి అంత సాహసం వస్తుందేమో నన్నట్లు అతగాడు కెరటాలనే చూస్తున్నాడు తదేకంగా.

మంజుల ఏం చెబుతుంది. చెప్పాల్సింది అది వరకే చెప్పింది. తనతండ్రికి జీతం తప్ప మరో

రాబడి లేదు .... తనకో చెల్లెలున్నది. దానికి పెళ్లి చెయ్యాలి. తమ్ముడున్నాడు. వాడికి చదువు చెప్పించాలి. ఆడపిల్ల తనకే ఆనర్సు చెప్పించినవాడు ఆయన. మగపిల్లవాడు, కొడుకును కనీసం బియ్యే అయినా చదివించాలి. వాడింకా స్కూలుఫైనలు చదువుతూ ఫస్టు మార్కులు తెచ్చుకుంటున్నాడు. అదీ మంజుల వ్యథ.

మంజుల ఏదో అడుగుదామనుకున్నట్లు అతని కేసి తిరిగి అంతలో మనసు మార్చుకుని కెరటాల మీద చిక్కగా వాలే చీకట్లను చూడసాగింది.

"ఏమిటి ? మంజులా ? ఆలోచనా ?" బలవంతంగా కదిపినట్టుం దావళ్ళ.

"మన పెళ్లయితే మీ రిసెర్చి ఎందుకు మానేయాలి ? .... కావాలంటే నేను ఉద్యోగం మానేస్తాను అంతే కదా ? మీ పి. ఎచ్‌డి వచ్చేవరకూ నేను గుంటూరులోనే ఉంటా సరేనా ?" అన్నది మంజుల. ఆ పిల్ల బుగ్గలు ఆ మసకవెన్నెలలో కూడా కందిపోడం గమనించాడు శైలేంద్ర.

ఆమాట అతని గుండెల్లో నాటుకున్నాయి.

"అదిగాదు .... అసలు నువ్వెందుకు నాకు పోయింటూదాను. నువ్వు ఉద్యోగం మానేయాలేమోనని చూస్తున్నాను" పొడిగా నవ్వి అన్నాడు.

"అది సరే దేవరా !" చిలిపితనం సహజంగానే ఉంది మంజులకి "అసలు మొదట మీరు బ్రహ్మచర్యం వదలాలి కదా ?" నవ్వాలనే విఫల ప్రయత్నం చేస్తూ అన్నది మంజుల.

శైలేంద్రకూడా అంతే. ఇదేం కథ ? ఏమీ మానా ? తమ ఇద్దరి జీవితాలకూ సంబంధించిన సమస్య. అందుకనే నవ్వడానికి సముద్రం తప్ప మరో సాక్షి లేదు అక్కడ. కెరటం వచ్చేసింది "గల్లు" న విరిగిపడి !

"పోనీ నాన్నగారితో చెప్పేస్తాను. మరో ఉద్యోగం చూసుకుంటాను ...." తెగించినట్లు: స్వగతం మాట్లాడుకుంటున్నట్లు అన్నాడు శైలేంద్ర.

మంజుల ఉలిక్కిపడింది.

"ఏమిటీ ? రిసెర్చి మానుకుంటారా ?"

మరి మనకో ఇల్లూ .... కాపురం .... అన్నీ కు నచ్చు మున్నీ. మాటపాటిక రూపాయల్లోనే వస్తాయా ?" శైలేంద్ర అడిగేడు.

మంజుల కవగాహన అయింది. అంటే శైలేంద్రకు తను ఉద్యోగం చేయడం ఇష్టంలేదు. అందులో దోషం ఏమిటీ ?

పరాయి ఇంటికి వెతుక్కుంటూ వెళ్లిపోయే తను .... తల్లి నాదుకుందికీ తండ్రికి ఆర్థికంగా ఉద్యోగంచేసి తోడ్పడిందికీ యెలా కుదురుతుంది .... శైలేంద్ర తనవాడే గావచ్చునుగాని అతడు తనకు భర్త కాబోతున్నాడు కదా ? అతని ఇల్లు తనకు అత్తవారిఇల్లు కాబోతున్నది. మంజుల అందుకనే ఏదో నిర్ణయానికి వచ్చినట్టు అన్నది.

"శభాష్ ! వేరే కాపురం, ఇల్లూ అన్నీ వద్దు లెండి .... మా ఆయన రిసెర్చి అయ్యేదాకా నేను మా అత్తవారియింట ఉండగలను."

శైలేంద్రకి తన నెవరో కత్తులతో పొడిచినట్లయింది. మంజుల ఎంత నిర్మల మయింది ? ఎంత మంచిది ? ఎంత అమాయకురాలు ? అన్నీ ఒదులుకుందికి సిద్ధమే పిల్ల తనకోసరం !

తనో ? తండ్రి కెదురాడలేని రామచంద్రుడు!

"నాన్నగారూ ! నేను మంజులను పెళ్ళాడాలి. ఐదు కాదు ఒక్క పెన్నీకూడా ఆపిల్ల తనతో ధనం తేలేదు .... కావాలంటే మేం ఇద్దరం ఉద్యోగం చేస్తాం. రెండేళ్లల్లో మీకు ఆ సొమ్మును యిస్తాం .... మా చదువులకు మీరు ఎంతెంత ఖర్చుచేశారో అది తీరిపోతుంది" అని శైలేంద్ర చెప్పలేడు.

"ఇది అప్పురా వెధవా ! ఋణంరా ! అనుబంధంరా!" అని తండ్రి గద్దిస్తాడని తెలుసు శైలేంద్రకి. అందుకనే "నాన్నగారూ ! నాకు పి. హెచ్. డి. అయ్యేవరకూ పెళ్లి వద్దండి" అంటాడు బుద్ధిగా చేతులు కట్టుకుని.

అలా అన్నాడు కూడాను. అప్పుడు వాళ్ళ అమ్మ నవ్వి "బాగుందిరా ! పెళ్ళయితే పెళ్ళాన్ని ఎత్తుకుని ఊరేగుతావా ? ఏమిటే ? అది అత్తింటో, అయినవారింట్లోనో అందాకా ఉంటుంది" అన్నది.

సరిగ్గా మంజులలాగే అన్నది.

శైలేంద్రకు ఏమీ చేయడానికి ధైర్యంలేదు. జాప్యం చేస్తూ కాలాన్ని నెట్టుకుపోడం తప్ప.

ఎట్టకేలకు అన్నాడు.

"ఆహా .... మీ యింట్లో నీకు పెళ్లి చేస్తున్నాం చేసేస్తాం అంటున్నారన్నమాట ?" అని.

"లేదు..." వెటకారంగా అన్నది మంజుల. 'ఇంకా యీడు రాలేదు .... నాలుగురోజు లుండూ అంటున్నారు .... "మళ్లీ సీరియస్‌గా చెప్పింది. "మా చెల్లాయికి మంచి సంబంధం కుదిరిందట .... కాని నా కోసరం .... అదీ .... మీ కోసరం నే ...." ఆపిల్ల కనుకొలకుల నిండిన నీరు చీకట్లు వాలినందున శైలేంద్ర కంటబడలేదు.

"పోనీ, మీ చెల్లాయి పెళ్లి చేసేస్తే ...."

"ఛీ ! ఏంమాటలండీ అవి .... మా అమ్మ మాతులో పడుతుంది అటువంటి అప్రాచ్యపు మాటలు అంటేను ...."

శైలేంద్రకు దుఃఖమే వచ్చింది. జుట్టులోనికి వేళ్లు పోనిచ్చి రెండు క్షణా లూరుకుని. "సర్లే ... నేను నేను .... నీకు లెటర్ రాస్తాగా ఒక్క వారం రోజుల్లో" నన్నాడు.

మంజుల బెలపడిపోయింది. కన్నీరు తుడుచుకోను కూడా లేకపోయింది.

గభిక్కున తన కుడిచెయ్యి అతగాడి పాదం మీద ఉంచి "నన్ను క్షమించండి. మరి మిమ్మల్ని వేధించను" అన్నది.

పాతకథ

శైలేంద్రకి తన ఉనికి వెలిగిపోయినట్లయింది. అంతలో సముద్రమంతా తన ఎదుట దూరినట్లయింది.

"ఛీ! అవేం మాటలు? నన్ను క్షమించు. నాన్నగారి దగ్గర కెళ్ళాను" అన్నమ గుండెల్లో పొడుచుకున్నాడు. తానే ఒక నిశ్చయానికి వచ్చినట్లు శైలేంద్ర వెంటనే లేచాడు.

'గభుక్కున నవ్వేసింది మంజుల. తెల్లవారే! నన్ను ముందు గుంటూరు రైలెక్కించి అనక తలుపుపెట్టి పొండి" అన్నది.

చెయ్యి అందిచ్చాడు శైలేంద్ర. అందుకుని లేచింది మంజుల.

3

మర్నాడు కాంచనను రైలుకు దిగబెట్టాడు శైలేంద్ర. వేరే రైల్లో వచ్చారు ఒకప్పుడు. ఒకే రైల్లో ఎక్కాలని యిద్దరికీ ఆకాంక్ష యిప్పుడు.

"మీరూ రాండి" మంజుల వంటపిల్ల కాదు. అలా అడిగింది అంతే.

"వస్తే... మా నాన్నగారి దగ్గరికి వెళ్ళి .... అనలు ఆయనే రమ్మని రాశారులే" శైలేంద్ర బరువుగా అన్నాడు.

"ఏమో! మీ దయ .... నీట ముంచినా, పాల ముంచినా ...." వ్యంగ్యం సిగ్గూ మిళాయించింది మంజుల.

ఆమెకి పూర్తిగా అతగాడిమీద విశ్వాసం ఉంది. అందుకనే గార్డు విజిల్ విని "ఇక వెళ్ళనా? రైలు వెళ్ళిపోతానంటోంది?" అన్నది నిర్మలంగా చెయ్యి కొంచెం కొంచెం వూపుతూ. లేనిదల్లా శైలేంద్రకే విశ్వాసం. అదిన్నూ తన మీద తనకే లేదు విశ్వాసం అతనికి.

తల్లిమీద భరోసాగాని తండ్రిదగ్గర నిజం చెప్పగల ధైర్యంగాని రాలేదు శైలేంద్రకి! అనలా పోతాలు, బల్లో రాలేదు.

ఇక జీవితంలో మాటా? .... ఏదీ యిప్పుడేగా అడుగుపెడుతున్నాడు జీవితంలో ....

వదల్లేక వదల్లేక ఆపిల్ల చెయ్యి వదిలేశాడు. "నువ్వక్కడా .... నే నిక్కడా? ఇంకెన్నాళ్ళో వద్దు" అన్నాడు అప్రయత్నంగా.

"ఎవరేనా వినగలరు" అని మంజుల నవ్విన మాటలు రైలు మోసుకుపోయింది. శైలేంద్ర కూడా వినలేదు.

బోలెడు సాహసంగా, ధైర్యంగా వెళ్ళిపోతున్న రైలుకేసి చూస్తూ నిలబడ్డాడు శైలేంద్ర. రైలు దూరంగా దూరంగా వెళ్ళి మలుపుతిరిగి పోయింది.



హరివంశం

13-వ పేజీ తరువాయి

తెలిపించెను మహానందుడు ఆ సూర్యుని చూచుచు మణికర్ణికను చూచుచు కూర్చుండెను జనము వచ్చుచున్నారు పోవుచున్నారు అతనికి అది ఏమియు పట్టుటలేదు తనకు వలెనే, మరి యొక్కడు, మణికర్ణిక యొద్దనె దూరముగా, ఒక దినవదమద్ద కూర్చుండగా, మహానందు డాతని గూడ చూచుచుండెను అతనిని తాను అచ్చట కొన్నిదినములుగా చూచుచుండెను అతడు అచ్చట అట్లు కూర్చుండునే కానిఎవ్వరి తోడను మాటలాడుటలేదు అతడేల అట్లు కూర్చుండును ? మహానందు డాతనిని సమీపించెను అతడు దూరముగ జరిగెను మహానందుడు నవ్వెను ఇట్లనెను

"ఏమిరా ! అట్లు దూరము దూరము పోయెదవు ?"

"స్వామి ! నేను అంటరని వాడను కాశికకు వచ్చితిని నాకు పుణ్యమును సంపాదించుకొనవలె నని యున్నది ఎట్లు సాధించుకొనుటయో తెలి యుటలేదు"

"త్యాగమువలన, దానము వలన, పుణ్యము లభించునురా !"

"నేను దానము లిత్తును త్యాగము చేతును మరి నే నిచ్చు దానము బ్రాహ్మణులు పట్టుదురా ! అదియే ఆలోచించుచున్నాను"

మహానందుడు మరల నవ్వెను "ఓరి ! బ్రాహ్మణు లనగా దానములను గ్రహించుటకే పుట్టిరి నీవిచ్చు దానమేమో చెప్పుము నేను నీకు కావలసిన బ్రాహ్మణులను వెదకికొనివత్తును' అనెను మరియు ఇట్లనెను "నీ పేరేమో చెప్పినా వావు కాదు ?"

"స్వామి ! పరమశివుడు నామీద ఈ దినమున కనికరము చూపెను నాకు ఈ గ్రామము క్రొత్త ఏమి చేయువలయునో తెలియలేదు నేడు భగవంతుడు మిమ్ములను చూపెను మరి నా పేరేమని మీ రడుగుచున్నారు నాకు పేరు లేదు నేను పంచజనుడను నాకు తల్లియు, తండ్రియు లేరు గాలికి పుట్టి, గాలికి పెరిగితిని చర్మకార వృత్తిని అవలంభించి ధర్మప్రతోవలలో వలయు ధనమును గడించితిని ఆ ధనము నంతయు దానముచేతును నన్ను లనుగ్రహించు బ్రాహ్మణోత్తముని తమరు చూపనచో సంతోషింతును"

మహానందుడు మరల మందముగా హసించెను "పంచజనుడా ! నీ కథ తెలిసినది నీవు వింధ్య పర్వత సానుస్థలీవక్కాణమ్ముడవుకద ! పరమ శివుడు నిన్ను కరుణించినాడు నేను నీకా బ్రాహ్మణుని చూచిపెట్టెదను" అనినాడు. ★

తెలుగు పత్రికలన్నిటిలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అధికమైనది

రు. 1000 : నవలల పోటీ

పై పోటీలో నెగ్గిన నవల ప్రచురణ హక్కులను గురించి కొందరు సందేహాలు వెల్లడిస్తూ వ్రాశారు. ప్రచురణ హక్కులు ప్రథమ ముద్రణ వరకే మాకు చెంది ఉంటాయి.

రచయితకు ఈ ముద్రణ కాపీల అమ్మకం మీద 'రాయల్టీ' కూడా ఇస్తాము. పూర్తి వివరాలు వేరే తెలియజేస్తాము.

న్యూఢిల్లీ లేఖ

7-వ పేజీ తరువాయి

కేంద్రమంత్రివర్గంలో అన్ని ప్రాంతాలవారికీ స్థానం ఉన్నమాట నిజమే. పెద్ద రాష్ట్రాలన్నిటికీ అందులో ప్రాతినిధ్యం ఉన్నది. కాని అసలు సమస్య ఇంతటితో తీరిపోవటంలేదు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో అధికభాగం ఢిల్లీవాసులకే లభిస్తున్నాయి. ఈ కారణంగానే ప్రతినెలా వేలాదిజనం ఢిల్లీకి తరలి వస్తున్నారు.

ఢిల్లీ రాష్ట్రంలో మరికొన్ని ప్రాంతాలను ఎందుకు చేర్చాలనుకుంటున్నారు? ఈ ప్రశ్నకు వివరణ అవసరం. ఢిల్లీనగరం జనాభా విపరీతంగా పెరిగిపోతోందని అంటున్నారు. మరి ఇలాఎందుకు పెరుగుతున్నది? ప్రభుత్వం పనిచెయ్యటంలేదు కనుక, నగరంలోకి నెల నెలావచ్చే వారి దురాక్రమణలను అనుమతిస్తోంది కనుక జనాభా ఇలా పెరిగిపోతోంది. పార్లమెంటులోని ఒక కాంగ్రెసు సభ్యుడు ఢిల్లీలో కాంగ్రెసు పార్టీ సాధించిన ఘనవిజయాన్ని ప్రస్తావించి పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరిగినందువల్లనే అది సాధ్యమైనదని సగర్వంగా చెప్పుకున్నాడు. భారత రాజధాని నగరంలో పబ్లిక్ రోడ్లమీద పక్కా భవనాలు వెలిశాయి. చట్టాన్ని ధిక్కరించి వీటిని నిర్మించిన వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా స్థలాలు చూపటమేకాక, నష్టపరిహారం కూడా చెల్లిస్తున్నది. దేశీయ వ్యవహారాల మంత్రి ఢిల్లీలో మళ్ళీ చట్టసమ్మతమైన పరిస్థితులు నెలకొల్పడానికి బదులుగా, చట్టాలను త్రోసి రాజనేవారి కోసం మరికొంత భూమిని సేకరిస్తారట.

ఢిల్లీ నగరానికి బృహత్ ప్రణాళిక ఒకటి తయారైందనీ, దాని ననుసరించి ఈ ప్రాంతాలను నగరంలో కలిపివేస్తారనీ మరొక మాట కూడా వింటున్నాం. ఆ బృహత్ ప్రణాళికా రచయితలకు తమ బాగోగులపై ఉన్న శ్రద్ధ, ప్రణాళికలోని అంకాలమీద లేదని తెల్పడానికి చింతిస్తున్నాను. తన బాధ్యతలను విస్మరించిన ఈ ప్రభుత్వం పురాణ ఖిల్లాలో తిష్ఠవేసుకు కూర్చున్న వారిని వెళ్ళగొట్టలేకపోయింది. అసఫ్ అలీరోడ్ వెనుకఉన్న ప్రాంతం, జామ్మామసీద్ పరిసరాలు పెద్ద మురికివాడలుగా మారిపోయాయి. వీటిని తొలగించే ధైర్యం ఎవరికీ లేకపోయింది. న్యూఢిల్లీలో, చైనా రాయబారి కార్యాలయం ఎదురుగా లిట్టన్ రోడ్డుమీద పుష్కరంనుంచీ గుడిసెలు లేస్తున్నాయి. జమునాబజార్ మురికివాడలలో నివసిస్తున్నవారికి ఇళ్ళు కట్టిఇచ్చారు. వారు ఆ ఇళ్ళను అద్దెకుయిచ్చి, ఉన్నచోటనుంచి కదలటంలేదు. ఒకవేళ బృహత్ప్రణాళికను ఆమోదించటం జరిగినా, శాసనాలను అమలుచేసే యంత్రాంగాన్ని రద్దుచేసిన శ్రీ లాల్‌బహదూర్ ఈ మురికివాడలను ఎల తొలగించగలుగుతారు? 

యువ ప్రపంచం

పరీక్షల తరువాతనే కాలం

ఈ మధ్య జరిగిన శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ విద్యార్థుల సమ్మె సందర్భంగా పత్రికలలో - ముఖ్యంగా ఆంధ్ర పత్రిక సచిత్రవారపత్రిక యువప్రపంచంలో - చాల విషయములపై విమర్శలు, ప్రతి విమర్శలు జరిగినవి. మిగతా విషయము లెట్లున్నను రోజుకో పరీక్షా పద్ధతి, ముఖ్యంగా పైతరగతులవారికి చాల అవసరము.

మనదేశపు శీతోష్ణస్థితులదృష్ట్యా విద్యార్థుల పరీక్షా సమయమును గూర్చి ఎవ్వరు చర్చ లేవదీయకుండుట చాలశోచనీయము. ప్రస్తుతం మనదేశములో దాదాపు అన్ని పరీక్షలు మార్చినుండి జూన్ నెలవరకు జరుపబడుచున్నవి. అదే సమయములో దేశమునందలి అన్ని ప్రాంతములందును ఎండలు మండిపోవుచుండును. చాల ప్రదేశములలో వడగాడ్పులవల్లను, విపరీతమైన ఉక్కవల్లను, ఈ చీమ, దోమ లేనివారికిగూడ ఉదయం 9 గం॥లు మొదలు రాత్రి 12 గం॥ల వరకు మనశ్శాంతి లేక, అనవసరమైన అలసట కలుగుచుండును. ఈ పరిస్థితులలో విద్యార్థులు చక్కగా చదువుకొనుటకుగాని, చదువుకొన్న విషయములను సక్రమముగా వ్రాయుటకుగాని ఏ మాత్రము అవకాశము లేదు. వేసవికాలములో పెద్ద పరీక్షలకు వెళ్ళినవారందరు, (ఏ కొద్దిమంది అదృష్టవంతులో తప్ప) పరీక్షా కాలములో నరకబాధ ననుభవించియుందురు.

ఇట్టి సంకట పరిస్థితులలో పరీక్షలు జరుగుచున్నందువల్ల చాలమంది విద్యార్థులు పరీక్షలో తప్పుట, లేదా దాపు తప్పి కన్నట్టు పోయినట్లు జవాబు కాగితాలలో వ్రాసుట జరుగుచున్నది. కాబట్టి విద్యార్థుల పరిస్థితి మెరుగుపడవలయునన్నచో, మనదేశపు శీతోష్ణస్థితుల కనుకూలముగా అక్టోబరు, నవంబరు నెలలలోనో లేదా ఫిబ్రవరి నెలలోనో పరీక్షలు జరుపవలసియున్నది. తగు విధంగా విద్యా సంవత్సరమును మార్పుచేయవలసిన అవసరము ఎంతేని ఉన్నది.

జి. లక్ష్మీనారాయణరెడ్డి (అనంతపురం)

* * *

విద్యార్థుల హక్కులు

ప్రస్తుత విద్యావిధానం మీద జరుగుతున్న వాద ప్రతివాదనలను మీ పత్రికాముఖంగా చదువుతునే ఉన్నాను. ఇవి కొంచెము ఓర్పుతోను, పరస్పర నిందారహితంగాను జరుగుతే బాగుంటుంది. పోతే పాంచజన్యగారు ఈ కాలపు విద్యార్థుల అవస్థను గమనించక, వారినిగురించి అసహనంగా వ్రాస్తున్నారు. విద్యాప్రమాణం తగ్గిపోవుటకు కారణం ఒక్క విద్యార్థులే కాదు. వారిపై విద్యావిధానం మోపిన గాడిద బరువు కూడా ముఖ్య కారణమే. విద్యార్థికి అభిరుచి కల ఒక ప్రత్యేక బ్రాంచిలో తర్ఫీదు ఇచ్చినట్లైతే శాస్త్రపరిశోధనలకు దోహదమిచ్చి దేశాభివృద్ధికి తోడ్పడినవార మవుతాము. విద్యార్థుల మనస్తత్వమున కనుకూలంగా విద్యావిధానం రూపొందాలి. పాంచజన్యగారు వ్రాసినట్లు కాకుండా, తన వ్యాధి వివరాలు వైద్యునికి పూర్తిగా తెలియచెప్పి, వ్యాధి నిర్ణయంలో ఆయనకు తోడ్పడి, తన వ్యాధిని నిర్మూలింప చేయించుకొనుటకు రోగికి హక్కు లేదంటారా? అదే మానసిక వ్యాధులైతే అటువంటి వివరణ చాలముఖ్యం. కనుక విద్యార్థి సాధక బాధకములు తెలుసుకొనటం, వారికి తగినసహాయం చేయటం, తోడ్పడటం అందరి కర్తవ్యమూను. పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్యాసయిన వైద్యులవంటి విద్యావేత్తలను రూపొందించ సహాకరిస్తున్న ఈ విద్యావిధానంలో మార్పు జరుగుటకు విద్యార్థిలోకం, సంఘం తోడ్పడుతారని వాంఛించటంలో అసహజం ఏమాత్రము లేదు.

దుర్గి వెంకట కృష్ణఆంజనేయులు
(హైదరాబాదు)

చిలుక పలుకులు

అమెరికాలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాన గౌరవము కలిగి ఉంటారని వినికిడి. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంత దగ్గరగాఉంటే అంత బాగా విద్యాభివృద్ధి జరుగుతుందని ముఖ్యంగా తెలుసుకోవాలి. కొన్ని సంకుచిత వచనములకు యువప్రపంచములో స్థానము ఇచ్చినందుకు మేము చాలా ఆశ్చర్యపడుచున్నాము. వీరికి విద్యార్థులను గురించి, ఉన్నత విద్యను గురించి ఏమి తెలుసు?

(పాంచజన్య ఎమ్ ఎస్‌సి, పి. హెచ్‌డి పట్టభద్రులు నం)

విద్యార్థి దశలోవున్న, మానవుని లక్ష్యం విద్యను గడించడమే. ఉన్నత విద్యలో స్వతంత్ర భావాలకు ఎప్పుడూ చోటు వుంటుంది. పూర్వకాలంలో మాటలు చిలుక పలుకుల్లా అప్పగించడం ముఖ్య లక్ష్యం కాదు. మనము చరిత్ర చదువుచున్నామంటే తేదీలను, రాజులను గుర్తు పెట్టుకొనడమే ముఖ్యంకాదు. విద్యార్థియొక్క ఉద్దేశం జాతియొక్క సంస్కృతిని తెలుసుకొనడమే. అట్లే ఉన్నతవిద్య అంటే పూర్వకాలంలో వున్నది బండ రుబ్బుడు రుబ్బడం కాదు. విద్యార్థికి తన ఉపాధ్యాయులు చెప్పినదివిమర్శించే హక్కువుండాలి. విద్యార్థులకు సమానస్థాయిలో విమర్శించడానికి ఎవరికైన అనుమతినివ్వాలి - చిలుక పలుకులా హితవాక్కులు ఉన్నతవిద్య అంటే ఏమిటో తెలిసినవారు ఎప్పుడూ బోధించరు.

కొందరికి పికాసో, ఐయిన్‌స్టీన్, పిల్గ్రిమ్ ఫోర్ ఎవరో తెలిసినంత మాత్రాన విద్యార్థుల కెవ్వరికీ లేనంత ప్రపంచజ్ఞానం వున్న దనుకోరాదు. ఏరోజు పాఠము ఆరోజు వల్లించటమే విద్యకాదు.


అమెరికాలో విద్యార్థులు ప్రశ్నలకు జవాబు చెప్పేటప్పుడు నుంచోనవసరము లేదని తెలుసు కనుకోంటాను. విద్యార్థి అంటే కాలేజికి పోయి సరాసరి ఇంటికి వచ్చి పాఠాలుబట్టీ పట్టే యంత్రం కాదు. విద్యార్థులకూ సరదాలు వుంటాయి.

పాంచజన్య "ఈ అసహ్యకరమైన రచనలు చదివిన తరువాత విద్యార్థులపై హేయభావము కలుగుతుందని" వ్రాశారు. పేరు పూర్తిగా, బయటపెట్టండి, ఎవరిమీద హేయభావము కలుగుతుందో చూద్దాం.

సత్యనారాయణ బి. ఏ. (ఆనర్స్)
ఎస్. శేషగిరిరావు బి. ఎస్ సి.
జి. గంగాధరబాబు బి. ఎస్ సి. (టెక్) ★

* రాగమాలిక : కథ - శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి.
* కర్మ : వ్యాసం - శ్రీ క్రొవ్విడి లక్ష్మన్న.
* 'నేటి మన సినిమాలు' వ్యాసరచనపోటీ ఫలితాలు.
* ఫిలిం టాలెంట్.
* యువ రచయితలకు ఒక ప్రత్యేక ప్రకటన.
* జీవితం నేర్పిన పాఠాలు : వ్యాసం - డాక్టర్ ఆర్. సి. మజుందార్.
* మరొక కొత్త శీర్షిక ప్రారంభం.

Edited, Printed and Published by S Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Street Madras-1. Chief Editor : S. Sambhu Prasad.



బేలూర్‌లో రామకృష్ణమఠం
ఫొటో ఎస్ వి ఆర్ స్వామి (మద్రాసు)

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

మీ పిల్లలకు దగ్గుగాని రొంపగాని వచ్చినప్పుడు నిజమైన స్వస్థత చేకూర్చుటకు







సిరోలిన్ 'రోష్' ఇవ్వండి

మీ పిల్లలయొక్క దగ్గును రొంపను ఉపేక్షించకండి. శీఘ్రముగా నిరపాయముగా నిజమైన స్వస్థత చేకూర్చె సిరోలిన్ ఇవ్వండి. అది చాలా సౌమ్యముగా పనిచేయును. మీ బిడ్డలు దాని రుచికి యిష్టపడుదురు. సిరోలిన్ మీకు కూడ ఎంతో మంచిది. అది దగ్గును ఆపడమే కాకుండా దగ్గుకు మూలకారణమగు హానికరమైన సూక్ష్మ క్రిములను నశింపచేయును. సిరోలిన్ గొంతు నొప్పిని ఉపశమింపచేయును. కఫమును నునను పోగొట్టును, ఎంత బాధాకరమైన దగ్గునైనను శీఘ్రముగా పోగొట్టి స్వస్థత కలుగజేయును.



'మీ గృహమందు సిరోలిన్ తప్పక ఉంచుకొనండి

JWT-VT 2399 'రోష్' తయారు సోల్ డిస్ట్రిబ్యూటర్సు: వాల్టాస్ లిమిటెడ్